RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :199 ఆదివారం , నవంబర్ 09, 2025, పేజీలు -20 వెల :5/-

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై పోలీసుల ప్రత్యేక ఆంక్షలు

●నియోజకవర్గం పరిధిలో 144 సెక్షన్ విధింపు

●మద్యం దుకాణాలు, హోటళ్లు మూసివేత



తెలంగాణ పత్రిక ప్రతినిధి

జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉపఎన్నికను పురస్కరించుకుని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కీలక ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు వీలుగా నియోజకవర్గ వ్యాప్తంగా కఠిన ఆంక్షలు విధిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఉపఎన్నిక పోలింగ్ సందర్భంగా ఈ నెల 9వ తేదీ (ఆదివారం) సాయంత్రం 6 గంటల నుంచి 11వ తేదీ (మంగళవారం)సాయంత్రం 6 గంటల వరకు నియోజకవర్గం పరిధిలోని అన్ని మద్యం దుకాణాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, క్లబ్బులను పూర్తిగా మూసివేయాలని ఆదేశించారు.ఓట్ల లెక్కింపు జరగనున్న 14వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 15వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఈ ఆంక్షలు మళ్లీ - మిగతా2లో

## కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి



### జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్‌ను గెలిపించాలి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** అన్ని వర్గాల అభివృద్ధి కోసం, పేదరికంలో ఉన్న వ్యక్తి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు, వారిని ముందుకు నడిపేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ క్రైస్తవ ప్రతినిధులు శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ లౌకికవాద పునాదుల మీద ఏర్పడిందని చెప్పారు. సమాజంలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం పని చేస్తోందన్నారు. ప్రజాప్రభుత్వాన్ని ఆశీర్వదించడం కోసం వచ్చిన క్రైస్తవ సోదరులకు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నవీన్ గెలుపునకు ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సమాజ హితం కోసం రాష్ట్ర ప్రభుత్వం శక్తి వంచన లేకుండా పని చేస్తున్నదన్నారు. ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.

## రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువ

శుభాకాంక్షలు తెలిపిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

రాజకీయా నేతలు, సినీ, క్రీడా ప్రముఖులు విష్ వివరాలు2లో

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ యజమానులు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ యజమానులు, కార్మికులు కర్షకులు సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ యాదవ్ విజయం ఖాయం అంటూ జోరుగా ఇంటింటి గడపగడప ప్రచారం జూబ్లీహిల్స్‌లో నివసించే ప్రతి పద్మశాలీ కుటుంబాలతో కలసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేయాలంటూ సిరిసిల్ల నుంచి వస్త్ర పరిశ్రమ యజమానులు కార్మికులు కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పట్ల విశ్వాసం వ్యక్తం చేస్తూ పద్మశాలీ సమాజం కాంగ్రెస్ తోనే" అని గట్టిగా నినదిస్తున్నారు. జూబ్లీహిల్స్‌లో ఈసారి నేతన్నల ఐక్యతే ఫలితాన్ని నిర్ణయించబోతోందని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.



## బోరబండలో మంత్రి లక్ష్మణ్ ఇంటింటి ప్రచారం

సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మంత్రి శుభాకాంక్షలు..

నవీన్ యాదవ్ గెలిచాక ఇళ్ళు మంజూరు చేస్తామని హామీ.. 2

నవీన్ యాదవ్ ను గెలిపించుకుంటామని మంత్రికి తెలిపిన కాలనీవాసులు..

## ప్రజల ఆశలు, ఆకాంక్షలే మా ఎజెండా

### గత పాలకుల తప్పుల్ని సరిదిద్దుతున్నాం: మంత్రి శ్రీధర్‌బాబు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలే కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండా అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దిద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో లబ్ధి పొందేందుకు బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా శనివారం శ్రీనగర్ కాలనీ, ఎల్లారెడ్డిగూడలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వంచేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకా 2లో



## రేవంత్‌లో జూబ్లీహిల్స్ హాయం



-ఓడితే పది ఊడడం ఖాయం

-ఇక్కడ గెలిపించేది హైదరాబాద్ అభివృద్దే

-మీడియా సమావేశంలో మాజీమంత్రి జగదీశ్ రెడ్డి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలో భయం మొదలైందని.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల తర్వాత పదవీగండం పొంచి ఉందని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి అజెండాపైనే జూబ్లీహిల్స్ ప్రజలు ఓటు వేయబోతున్నారని జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన బీఆర్ఎస్ నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాగంటి గోపీనాథ్ తల్లితో ఎవరు మాట్లాడిస్తున్నారో అందరికీ తెలుసునన్నారు. రేవంత్ రెడ్డి ఓటమి భయంతో చేసే -మిగతా2లో

## రేవంత్ భాష వీధి రౌడీలా ఉంది

●ఫీజు బకాయిలు చెల్లించకుండా బెదిరింపులా? ● యాజమాన్యాలను బెదిరించే ధోరణిలో ప్రభుత్వం ●ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విమర్శ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలను "తాట తీస్తా, తొక్కుతా" అంటూ సీఎం హెచ్చరించడాన్ని ఆమె తప్పుబట్టారు.సీఎం వాడిన భాష వీధి రౌడీలు కూడా సిగ్గుపడేలా ఉందని ఘాటుగా విమర్శించారు. 'జనం బాట' కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన కవిత, హన్మకొండలో -మిగతా2లో



## ఈసీ ఏకపక్షంగా వ్యవహరిస్తోంది

●బీజేపీ కుట్రలు మేం బయటపెట్టాం ●అయి చర్యలు ఈసీ తీసుకోవట్లేదు ●బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది ●ఓట్ చోరీపై రాహుల్ ఎనలేని పోరాటం ●5 కోట్ల మందికిపైగా మద్దతు ఇచ్చారు ●టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే విధంగా భారతీయ జనతా పార్టీ అవకతవకలకు పాల్పడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. గాంధీ భవన్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటు చోరీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పోరాటంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకామిగతా2లో

## వియత్నాంలో బీభత్సం సృష్టించిన తుపాన్

### వేలాదిగా నేలమట్టం అయిన ఇళ్లు

**తెలంగాణపత్రికప్రతినిధి:** ఫిలిప్పీన్స్ దేశాన్ని అతలా కుతలం చేసిన కాల్మెగీ తుపాను వియత్నాంలో కూడా బీభత్సం సృష్టించింది. గియా లాయ్, డాక్ లక్ ప్రావిన్సుల్లో వేల కొద్దీ ఇళ్లు దెబ్బతిన్నాయి. వాటి పైప్పులు తుపాను గాలులకు కొట్టుకుపోయాయి. మరికొన్ని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి. గంటకు దాదాపు 149 కిలోమీటర్ల వేగంతో భయానక గాలులు వీచడంతో ప్రజలు బెంబేలు పడ్డారు.వియత్నాం ఎదుర్కొన్న భారీ తుపాన్లలో ఇదీ ఒకటని అక్కడి వాతావరణ శాఖ పేర్కొంది. తుపానుతో ఎంత నష్టం జరిగిందో అంచనా వేస్తున్నామని అధికారులు తెలిపారు. సుమారు 2600 ఇళ్లకు నష్టం వాటిల్లిందని -2లో

## ఆఫ్రికా పర్యటనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి ఆఫ్రికాలో జరిపే అధికారిక పర్యటనలో మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ పాల్గొననున్నారు. భారత ప్రతినిధి బృందంలో సభ్యురాలిగా ఆమె ఈ పర్యటనకు ఎంపికయ్యారు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై తెలంగాణకు ప్రాతినిధ్యం వహించే ఈ కీలక పర్యటన ద్వారా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## రాష్ట్రంలో పెరుగుతున్న చలితీవ్రత

### ఆదిలాబాద్ జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు




**తెలంగాణపత్రికప్రతినిధి:**

రాష్ట్రంలో చలి తీవ్రత మొదలైంది. గత రెండు రోజులుగా అన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నాయి. రాత్రిపూట చలిగాలుల తీవ్రత ఎక్కువైంది. దీంతో చాలాచోట్ల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా బేలలో అతితక్కువగా 14.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా,

## నల్గొండ జిల్లాలో ఘోర ప్రమాదం..

### పూర్తిగా దగ్ధమైన ఇన్నోవా కారు!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలోని నల్గొండ జిల్లాలో ఈ ఉదయం పెను ప్రమాదం తప్పింది. వేగంగా వెళ్తున్న ఓ ఇన్నోవా కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. క్షణాల్లోనే కారులో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. అయితే, అదృష్టవశాత్తు కారులో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే.. చిట్యాల మండలం గుండ్రాంపల్లి వద్ద హైదరాబాద్-విజయవాడ 65వ జాతీయ రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. ఓ ఇన్నోవా కారు యూటర్న్ తీసుకునే క్రమంలో అదుపుతప్పి డివైడర్‌ను మిగతా2లో

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై పోలీసుల ప్రత్యేక ఆంక్షలు

-మొదటిపేజీ తరువాయి: ఈ ఆంక్షలు మళ్లీ అమల్లో ఉంటాయని వివరించారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటంపై నిషేధం విధించారు. అదేవిధంగా, ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు బహిరంగ ప్రదేశాల్లో, రహదారులపై టపాసులు పేల్చడం, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం వంటి వాటిపై నిషేధం ఉంటుందని తెలిపారు. పోలీసు ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు.

## ప్రజల ఆశలు, ఆకాంక్షలే మా ఎజెండా

-మొదటిపేజీ తరువాయి: సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన తప్పులను సరిదిద్దేందుకు తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైందని, బస్తీలు, కాలనీల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు లేవన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారో నిలదీయాలని పిలుపునిచ్చారు. ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఓటు వేయాలని కోరారు. ఎర్రగడ్డ డివిజన్‌లోని కల్యాణ్ నగర్ వెంచర్-3లోనూ మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ నగర్ వెంచర్ 3 ఫెస్టివల్ పార్కులో మంత్రులు అల్పాహారం తీసుకున్నారు. ప్రచారంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వియత్నాంలో బీభత్సం సృష్టించిన తుపాన్

-మొదటిపేజీ తరువాయి:2600 ఇళ్లకు నష్టం వాటిల్లిందని ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఒక్క గియా లాయ్ ప్రావిన్స్‌లోనే సుమారు 2400 ఇళ్లు దెబ్బతిన్నాయని చెప్పారు. 57 ఇళ్లు పూర్తిగా నేలమట్టం అయ్యాయని అన్నారు. డాక్ లాక్ ప్రావిన్స్‌లో ముగ్గురు, గియా లాయ్ ప్రావిన్స్‌లో ఇద్దరు మరణించారు. పొరుగున ఉన్న కాంగ్ ఎన్‌గాయ్ ప్రావిన్స్‌లో గల్లంతైన ముగ్గురి ఆచూకీ ఇంకా తెలియరాలేదు. తుపాను బీభత్సానికి సంబంధించిన పలు వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. చెట్లు నేలకూలడం, విద్యుత్ తీగలు తెగడంతో అనేక ప్రాంతాల్లో ప్రజలు ఇక్కట్ల పాలయ్యారు. భీకర గాలుల ధాటికి అనేక ఇళ్ల అద్దాలు పగిలిపోయాయి. ఇక కాల్మెగీ కారణంగా ఫిలిప్పీన్స్‌లో దాదాపు 200 మంది మరణించారు. 135 మంది గల్లంతయ్యారు. వారి ఆచూకీ ఇంకా తెలియరాలేదు. ఈ వారం మొదట్లో ఫిలిప్పీన్స్ తీరాన్ని తాకిన కాల్మెగీ తుపాను ఆ తరువాత వియత్నాంలో బీభత్సం సృష్టించింది. ప్రస్తుతం కాస్త బలహీనపడి పొరుగున ఉన్న కాంబోడియాలో ప్రవేశించింది. అయితే, ఫిలిప్పీన్స్‌కు సమీపంలోని సముద్ర జలాల్లో మరో తుపాను రూపుదిద్దుకుంటుండటంతో దేశ ప్రధాని ఫెర్డినాండ్ మార్కోస్ గురువారం జాతీయ ఎమ్జ్గ÷న్సీ ప్రకటించారు. వాతావరణ మార్పుల కారణంగా ఆగ్నేయ ఆసియాలో తుపాన్లు, వరదల తీవ్రత పెరుగుతోందని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. తెలంగాణ మహిళా నాయకత్వాన్ని ప్రపంచ వేదికపై నిలబెట్టేందుకు ఇదొక గొప్ప అవకాశంగా డీకే అరుణ భావిస్తున్నారు. గ్రామీణాభివృద్ధి, మహిళల పురోగతి, రైతుల సంక్షేమం కోసం ఆమె చేసిన సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిన నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ, "ప్రపంచ ప్రగతిలో తెలంగాణ పాత్రను మరింత బలంగా నిలబెట్టడమే నా లక్ష్యం. ఈ పర్యటన ద్వారా మహిళలు, రైతులు, యువతకు ఉపయోగపడే అవకాశాలను మన రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తాను" అని తెలిపారు. ఈ పర్యటనతో భారత్-ఆఫ్రికా సంబంధాలు కొత్త దిశగా పయనిస్తాయని, అదే సమయంలో తెలంగాణ ప్రతిష్ఠ అంతర్జాతీయంగా ఇనుమడిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## రాష్ట్రంలో పెరుగుతున్న చలితీవ్రత

-మొదటిపేజీ తరువాయి:: ఆదిలాబాద్ జిల్లా బేలలో అతితక్కువగా 14.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా, రంగారెడ్డి జిల్లాలోని షాబాద్‌లో 14.7 డిగ్రీలు నమోదయింది. సంగారెడ్డిలోని జహీరాబాద్‌లో 14.8, శంకర్‌పల్లి 14.9, మొయినాబాద్ 15 డిగ్రీలు, ఆదిలాబాద్‌లోని భీమ్‌పూర్ 15, సంగారెడ్డిలోని జిన్నారంలో 15.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. ఇక, కొమురంభీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్?, మహబూబ్?నగర్?, నారాయణపేట, నాగర్ ?కర్నూల్?, యాదాద్రి భువనగిరి, జనగామ, పెద్దపల్లి జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువైంది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రాజేంద్రనగర్‌లో 15.3, హెచ్‌సీయూలో 15.3, బీహెచ్‌ఈఎల్ 15.5, మల్కాజిగిరి 15.7, కుత్బుల్లాపూర్ 15.7, గచ్చిబౌలి 15.9, మారేడ్‌పల్లి 16, ఆర్సీపురం 16.1, బేగంపేట 16.4, నేరేడ్‌మెట్ 17.1, అల్వాల్ 17.1, కార్వాన్ 17.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. కాగా, ఈ నెల 9న మరింత తకువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నది.

## నల్గొండ జిల్లాలో ఘోర ప్రమాదం..

-మొదటిపేజీ తరువాయి::ఆ వేగానికి కారు రోడ్డుపైనే పల్టీలు కొట్టింది. వెంటనే ఇంజిన్‌లో మంటలు చెలరేగి కారు మొత్తానికి వ్యాపించాయి. ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే ప్రయాణికులు అప్రమత్తమై కారులో నుంచి బయటకు దూకేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. కానీ, అప్పటికే కారు పూర్తిగా కాలి బూడిదైంది. ఈ ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. కారును రోడ్డుపై నుంచి తొలగించే వరకు భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువ

-మొదటిపేజీ తరువాయి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు 56వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు చెబుతున్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ .. తెలంగాణ సీఎం కు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ ఆయు ఆరోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుతూ ట్వీట్ చేశారు. అటు రేవంత్ రెడ్డి రాజకీయ గురువు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు రేవంత్ రెడ్డికి ఎక్స్ వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అటు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఏపీ మంత్రి నారా లోకేష్ బర్త్ డే విషెస్ తెలియజేసారు. అటు సినీ రంగం నుంచి మాజీ కేంద్ర మంత్రి మెగాస్టార్ చిరంజీవి రేవంత్ రెడ్డికి బర్త్ డే విషెస్ తెలిపారు. అటు సినీ రంగం నుంచి గతంలో లాగా ఎవరు బర్త్ డే విషెస్ ఇప్పటి వరకు చెప్పలేదు. తర్వాత చెబుతారా అనేది చూడాలి. అటు రేవంత్ మంత్రివర్గ సహచరులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ .. రేవంత్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతారా లేదా అనేది చూడాలి. రేవంత్ రెడ్డి 1969 నవంబర్ 8 ఉమ్మడి పాలమూరు జిల్లాలో జన్మించారు. మహబూబ్ నగర్ వంగూరు మండలం కొండారెడ్డిపల్లి రేవంత్ రెడ్డి స్వగ్రామం.ఎనుముల రేవంత్ రెడ్డి కుటుంబం చాలా పెద్దది. రేవంత్‌కు ఏడుగురు సోదరులు, ఒక సోదరి ఉన్నారు. రేవంత్ రెడ్డికి భార్య, కుమార్తె, అల్లుడు మనవడు రియాన్ష్ రెడ్డి ఉన్నారు. రేవంత్‌కు రాజకీయంగా, వ్యాపారపరంగా సోదరులు అండగా నిలుస్తుండడం విశేషం. తొలి దశలో రేవంత్ రెడ్డి పెయింటింగ్ పని చేశారని అక్కడి గ్రామస్తులు, అతడి సన్నిహితులు చెబుతున్నారు. అనంతరం వ్యాపారం చేస్తూ రాజకీయాల్లోకి వచ్చి విజయవంతమయ్యారు. ఏబీవీపీ కార్యకర్తగా పనిచేసిన రేవంత్ రెడ్డి.. ఆర్ఎస్ఎస్‌కు చెందిన 'జాగృతి' అనే వార పత్రికలో పని చేశారు. ఆ క్రమంలో సంఘ్ పరివార్ తో రేవంత్‌కు మంచి అనుబంధం ఉంది. తదనంతరం అప్పటి టీఆర్ఎస్ పార్టీ (బీఆర్ఎస్)లో చేరి కార్యకర్తగా పని చేశారు. బీఆర్ఎస్ పార్టీలో రేవంత్ గులాబీ కార్యకర్తగా చురుగ్గా పాల్గొన్నారు. ఆ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రస్తుత మాజీమంత్రి హరీశ్ రావు వెంట రేవంత్ రెడ్డి తిరిగాడు. స్వతంత్ర అభ్యర్థిగా జెడ్పీటీసీగా పోటీచేసిన రేవంత్ రెడ్డి అప్పటి టీఆర్ఎస్ పార్టీ మద్దతుగా గెలిచారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరారు.తెలుగుదేశం పార్టీ నుంచి కొడంగల్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఎమ్మెల్సీ ఓటు విషయంలో ఓటుకు నోటుకు పాల్పడుతూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. ఈ కేసులో అరెస్ట్ కావడం రేవంత్ జీవితాన్ని కీలక మలుపు తిప్పింది. ఇప్పటికీ ఈ కేసులో కోర్టులో పెండింగ్ లో ఉంది. అదృష్టం వెన్నంటి ఉండి చిన్న వయసులో పీసీసీ అధ్యక్షుడిగా ఉంటూ తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురాగలిగారు. దీంతో ఆయన తెలంగాణ రెండో ముఖ్యమంత్రి అయ్యారు. రేవంత్ రెడ్డి దూకుడుగా వ్యవహరించడం.. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం.. దురుసు ప్రవర్తన, భాష అనేది రేవంత్ రెడ్డికి చెడ్డపేరు తీసుకొస్తున్నాయి.

# బోరబండలో మంత్రి లక్ష్మణ్ ఇంటింటి ప్రచారం

-మొదటిపేజీ తరువాయి:
ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా బోరబండలోని చౌరస్తాలోని బస్టాండ్ సమీపంలో.. శనివారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాలనీ, బస్తీ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం బోరబండలోని వినాయకరావు నగర్ లో మంత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ ను గెలిపించాలని కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొంతమంది కాలనీవాసులకు తమకు ఇల్లు లేవని మంత్రి దృష్టికి తీసుకురాగ నవీన్ యాదవ్ గెలిచినా వెంటనే డబల్ బెడ్ రూమ్ లా మంజూరు చేయించి కట్టిస్తామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. అలాగే కాలనీలోని చాలామంది నిరుపేద, మధ్య తరగతి లో చెందిన కుటుంబాలు మంత్రితో మాట్లాడుతూ తమకు కాంగ్రెస్ ప్రభుత్వం లోనే రేషన్ కార్డులు వచ్చాయని, యువ నాయకుడు నవీన్ కుమార్ యాదవ్ కు మేము గెలిపించుకుంటామని స్వయంగా వారు మంత్రికి తెలిపారు.

# రేవంత్‌లో జూబ్లీహిల్స్ హయం

రేవంత్ రెడ్డి డ్రగ్స్ మత్తులో మాట్లాడుతున్నట్లుగా ఉందన్నారు.÷శివంత్ రెడ్డి సీఎంగా వచ్చాక డ్రగ్స్ సంబంధ నేరాలు ఎక్కువయ్యాయని.. పోలీస్ కమిషనర్లే నేరాల రేటు పెరిగిందని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపారన్నారు.సీఎం మానసిక స్థితి దెబ్బతిన్నట్లుందని.. సందర్భం లేకుండా మాట్లాడుతున్నారని.. ఆయనను చూసి సిగ్గు సిగ్గుపడేలా ఉందని విమర్శించారు. నిఘా పెట్టేందుకు కేసీఆర్ కమాండ్ కంట్రోల్ కడితే.. రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్‌లో కూర్చొని తమపై నిఘా పెడుతున్నాడని ఆయన ప్రశ్నించారు. ప్రగతిభవన్‌లో బుల్లెట్ ప్రూఫ్ కిటికీలు ఉంటే చూపించాలని సవాల్ విసిరారు. బు÷-లలెట్ ప్రూఫ్ కిటికీలు, కమాండ్ కంట్రోల్, సెక్రటేరియట్‌పై కమిషన్ వేయవచ్చు కదా.. బుల్లెట్ ప్రూఫ్ కిటికీలు చూపిస్తావా ప్రగతి భవన్‌ల ఎన్ని రూములున్నాయో చూపిస్తావా అంటూ ప్రశ్నించారు. దేశంలో ఎవరూ తిట్టని విధంగా వైఎస్సార్‌ను, సోనియా గాంధీని తిట్టింది రేవంత్‌రెడ్డియేనన్నారు. ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలను ఎన్ని రోజులు భయపెడుతావంటూ నిలదీశారు. ఏం చేసినా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవదని, రేవంత్ రెడ్డి చేసే తప్పులకు చరిత్ర క్షమించదన్నారు. రేవంత్ రెడ్డి నోటి దూలతో బీహార్ నుంచి వెల్లగొట్టే పరిస్థితి వచ్చిందని.. బిహార్ ఎన్నికల ప్రచారానికి రేవంత్ రెడ్డిని వద్దని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని పిలిపించుకున్నారన్నారు. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి పదవుల్లో ఉన్నారు కాబట్టి.. ఇద్దరు బ్యాడ్ బ్రదర్స్ అన్నారు. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి ఇద్దరూ మోదీ శిష్యులేనని.. తెలంగాణ అభివృద్ధి,హైదరాబాద్ అభివృద్ధి బాధ్యత రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి, బండి సంజయ్ తీసుకోవాలని సూచించారు. హరీశ్‌రావుపై రేవంత్ చల్లర వ్యాఖ్యలు చేశారంటూ విమర్శించారు. పార్టీలో హోంగార్డ్, ఐపీఎస్, ఎవరు పెద్ద.. ఎవరు చిన్నా అని రేవంత్ హరీశ్ ఎప్పుడూ మాట్లాడలేదన్నారు. సీఎం బాధతో తెలంగాణ పరువుపోతుందని.. ఇప్పటికైనా ఆయన తన భాష మార్చుకుంటే మంచిదంటూ హితవు పలికారు. సమావేశంలో మాజీ ఎంపీ లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, గాదరి కిషోర్ కుమార్, బూడిద భిక్షమయ్య గౌడ్, బీఆర్ఎస్ నేతలు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# రేవంత్ భాష వీధి రౌడీలా ఉంది

-మొదటిపేజీ తరువాయి::కవిత, హన్మకొండలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతోనే కాలేజీ యాజమాన్యాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. మాట తప్పింది మీరు. అలాంటప్పుడు వారి తాట, తోలు తీస్తామని అనడం ఎంతవరకు సమంజసం? తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తు కోసం నిలబడిన వారిపై మీ వీరంగమా?" అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి, యాజమాన్యాలను బెదిరించే ధోరణి అవలంబిస్తోందని కవిత ఆరోపించారు. విద్యార్థుల కోసం పోరాడుతున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు తాము అండగా ఉంటామని, వారి తరఫున పోరాడతామని ఆమె భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలి కానీ, బెదిరింపులతో కాదని హితవు పలికారు.

# ఈసీ ఏకపక్షంగా వ్యవహరిస్తోంది

-మొదటిపేజీ తరువాయి::దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే విధంగా భారతీయ జనతా పార్టీ అవకతవకలకు పాల్పడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. గాంధీ భవన్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటు చోరీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పోరాటంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి ఇప్పటివరకు 5 కోట్ల మందికిపైగా ప్రజలు మద్దతు తెలిపారని వెల్లడించారు. లోక్‌సభతో పాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేసిన అవకతవకలను కాంగ్రెస్ పార్టీ ఆధారాలతో సహా నిరూపిస్తోందని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. కర్ణాటకలోని మహదేవ్‌పుర నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో జరిగిన భారీ తప్పిదాలు, బీజేపీ చేసిన మోసాలను రాహుల్ గాంధీ ఆధారాలతో సహా బయటపెట్టినా ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీ చేసిన కుట్రలను రాహుల్ గాంధీ స్పష్టమైన రుజువులతో నిరూపించారని ప్రస్తావించారు. హర్యానాలో 25 లక్షలకుపైగా నకిలీ ఓటర్లు, 5 లక్షల డూప్లికేట్ ఓటర్లు, వందలాది తప్పుడు చిరునామాలు, వేలాది తప్పు ఫోటో వివరాలు ఉన్నాయని మహేష్ గౌడ్ వెల్లడించారు. ఒకే మహిళ ఫోటోతో 22 ఎంట్రీలు, 100 ఓటరు కార్డులు ఉన్నట్టుగా రాహుల్ గాంధీ నిర్ధారించారని ఆయన వివరించారు. ఇదే తరహాలో బీహార్‌లో కూడా బీజేపీ సహకారంతో "సర్" పేరుతో సంబంధం లేని ఓట్లను తొలగించిందని ఆయన విమర్శించారు. ఓటు చోరీ ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రస్తుత ఎన్నికల సంఘం బీజేపీ చెప్పుచేతుల్లో ఉందని, ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు.ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాహుల్ గాంధీ బిహార్‌లో ప్రారంభించిన 'ఓటు అధికార్ ర్యాలీ' బీజేపీలో వణుకు పుట్టించిందని మహేష్ గౌడ్ అన్నారు. హర్యానాలో అనుసరించిన ఫార్ములాను ఉపయోగించి బీజేపీ ఇప్పుడు బీహార్‌లో గెలవాలని ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. గతంలో జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో పక్క జిల్లాల ఓటర్లను నమోదు చేసి, బీజేపీ సహకారంతో బీఆర్ఎస్ గెలిచిన ఉదాహరణను ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన ఓటు చోరీలను ప్రజలు అర్థం చేసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. "ఇందిరా గాంధీ ఏనాడు అవకతవకలకు పాల్పడలేదు. ఓటు హక్కును కాలరాసే హక్కు ఎవరికీ లేదు" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, అల్లం భాస్కర్, హనుమంతు రావు, లింగం యాదవ్, గజ్జి భాస్కర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను పెద్ద మెజారిటీతో గెలిపించవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం మీ ప్రార్థనా మందిరాలలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ క్యాబినెట్ మొత్తం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ సమాజ హితం కోసం ప్రజా ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని, ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. మొత్తం సమాజం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత, అరచేతుల్లో పెట్టి రక్షించుకోవాల్సిన కర్తవ్యం ప్రజలపై ఉందన్నారు. నవీన్ యాదవును గెలిపించి ఈ ప్రభుత్వాన్ని దీవించి ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఓటర్లపైనే ఉందన్నారు.

# విషాదంలో 'సెల్ఫీ' ఛాయలు: గోదావరిలో కొట్టుకుపోయిన శ్రావణ్ కుమార్

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ నవంబర్ 8 :

మంచిర్యాల జిల్లా, జన్నారం (పొనకల్): గోదావరి నది మళ్లీ ఒక నిండు ప్రాణాన్ని కబళించింది. మంచిర్యాల జిల్లా, జన్నారం మండలంలోని బాదంపల్లిరేవు వద్ద శనివారం ఉదయం జరిగిన విషాద సంఘటన ఇది. పండుగ వాతావరణం ముగిసి, నానమ్మ సంవత్సరిక కార్యక్రమం అనంతరం ఉల్లాసంగా గడపడానికి గోదావరి రేవుకు వెళ్లిన గుండ శ్రావణ్ కుమార్ (33) ప్రమాదవశాత్తు నదిలో గల్లంతయ్యారు.

**?సెల్ఫీ సరదా.. తీవ్ర విషాదం**

జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన శ్రావణ్ కుమార్, తన స్నేహితులతో కలిసి బాదంపల్లి గోదావరి రేవు వద్ద స్నానం చేయడానికి వెళ్లారు. అంతా సంతోషంగా ఉన్న సమయంలో, స్నానం చేస్తూనే తన మిత్రుడిని ఫోటో తీయాలని కోరి, తన ఫోన్‌ను అతనికి ఇచ్చారు. మిత్రుడు ఫోన్‌లో ఫొటోలు తీస్తుండగా, ప్రమాదవశాత్తు శ్రావణ్ కుమార్ కాలు జారి నది ప్రవాహంలోకి జారిపోయారు. క్షణాల్లోనే గోదావరి నీటిలో కొట్టుకుపోయి కనిపించకుండా పోయారు.



**కుటుంబానికి తీరని లోటు**

పొనకల్ వాసి, సిమెంటు వ్యాపారి గుండ లచ్చన్నకు ముగ్గురు కుమారుల్లో రెండోవాడైన శ్రావణ్‌కు ఇంకా వివాహం కాలేదు. శుభకార్యంతో మొదలైన రోజు, ఊహించని ఈ విషాదంతో ముగియడంతో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. గల్లంతైన శ్రావణ్ మృతదేహం ఆచూకీ కోసం పోలీసులు, బంధువులు, గజ ఈతగాళ్ల సహాయంతో గోదావరి నీటి ప్రవాహంలో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.



**భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు**

నదిలో స్నానాలు, ముఖ్యంగా తీర్థయాత్రల సమయంలో వచ్చే వారికి భద్రతా పరమైన హెచ్చరిక బోర్డులు, రక్షణ ఏర్పాట్లు తగినంతగా లేకపోవడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన స్థానిక ఎస్సై గొల్లపెల్లి అనూష, దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా జిల్లా యువజన ఉత్సవాలు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 8

జిల్లా యువజన, క్రీడల శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజ గౌడ్ ,జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో 350 మంది యువతీ యువకులు పాల్గొన్నారు. విజేతలైన వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. జానపద నృత్యంలో మొదటి స్థానం హారిక అండ్ గ్రూప్ తాటిపల్లి గురుకుల పాఠశాల, ద్వితీయ స్థానంలో సాత్విక అండ్ గ్రూప్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ జగిత్యాల, స్టోరీ రైటింగ్ లో మొదటి స్థానం గాయత్రి ఎస్ కె ఎన్ ఆర్



డిగ్రీ కళాశాల, ద్వితీయ స్థానం జుఫిష నాజ్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, జగిత్యాల, ప్రకటనలో మొదటి స్థానంలో జుఫిషన్నాఫ్,ద్వితీయ స్థానంలో హుదా ఫాతిమా, కవిత్వం పోటీలలో మొదటి స్థానం గాయత్రి, ద్వితీయ స్థానంలో మేఘన తాటిపెల్లి,సైన్స్ మేళలో మొదటి స్థానం ఆర్యన్ కుమార్ సింగ్, ద్వితీయ స్థానంలో అవినాష్ గెలుపొందడం జరిగింది. వీరినీ రాష్ట్ర స్థాయిలో నిర్వహించే యువజన ఉత్సవాలకు పంపిస్తామని జిల్లా యువజన,క్రీడల శాఖ అధికారి కోరు కంటి రవికుమార్ ఒక ప్రకటన లో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కే రాము,మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్, జిల్లా పేట అధ్యక్షులు పడాల విశ్వప్రసాద్ , చిట్టిపల్లి సుధాకర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి యువజన సంఘాల నాయకులు బొడ్డు రాజేష్, విజయ్, విక్రమ్ రెడ్డి,కోట మధుసూదన్, సీనియర్ కళాకారులు,తదితరులు పాల్గొన్నారు.మొదటి,ద్వితీయ స్థానంలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు బహుకరించారు.

# అడవి సంపదను కాపాడిన ఆఫీసర్ల బృందం

**-కవ్వాల్ టైగర్ రిజర్వ్: లోతొర్రె గ్రామంలో లక్ష విలువైన టేకు దుంగలు స్వాధీనం**

**-ఇందన్పల్లి, జన్నారం రేంజ్ సిబ్బంది సంయుక్త మెరుపు దాడి: అక్రమ కలప స్మగ్లింగ్ ముఠాలపై ఉక్కుపాదం!**

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ నవంబర్ 8:

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్: అడవి సంపదను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకోవాలని చూస్తున్న స్మగ్లింగ్ ముఠాల పాలిట అటవీ శాఖ సింహస్వప్నంగా మారింది. తెలంగాణ రాష్ట్రంలోని అతిపెద్ద టైగర్ రిజర్వ్‌లలో ఒకటైన కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిరక్షణలో భాగంగా, ఇందన్పల్లి రేంజ్ అధికారులు శుక్రవారం రాత్రి నిర్వహించిన మెరుపు దాడిలో అపారమైన విజయం సాధించారు. దాడుల తీరు... లక్ష రూపాయల అంచనా: ఇందన్పల్లి రేంజ్ పరిధిలోని లోతొర్రె గ్రామంలో అక్రమంగా టేకు కలపను నిల్వ ఉంచారనే పక్కా సమాచారంతో, అటవీ శాఖ అధికారులు వ్యూహాత్మకంగా రంగంలోకి దిగారు. ఇందన్పల్లి మరియు పక్కనే ఉన్న జన్నారం రేంజ్ సిబ్బంది సమన్వయంతో శు క్రవారం రాత్రి లోతొర్రె గ్రామంలోని అనుమానిత ప్రదేశాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అడవి నుండి నరికి తరలించబడిన 24 టేకు



దుంగలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇందన్పల్లి ఎస్ఆర్వో లక్ష్మీనారాయణ వెల్లడించిన వివరాల ప్రకారం, పట్టుబడిన ఈ విలువైన కలప మొత్తం సుమారుగా ఒక లక్ష రూపాయల విలువ ఉంటుందని అంచనా. ఈ సంఘటన కవ్వాల్ అడవుల నుండి కలప అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడంలో ఒక కీలక ముందడుగుగా నిలిచింది. సమిష్టి కృషికి నిదర్శనం: ఈ ప్రత్యేక ఆపరేషన్ విజయవంతం కావడానికి రెండు రేంజ్ల సిబ్బంది సమన్వయం, మరియు బేస్ క్యాంప్ సిబ్బంది సహకారం ముఖ్య కారణం. ఈ దాడుల్లో పాల్గొన్న అధికారుల బృందం ఉత్సాహాన్ని అటవీశాఖ ఉన్నతాధికారులు అభినందించారు. దాడుల్లో పాల్గొన్న ముఖ్య సిబ్బంది ఇందన్పల్లి ఎస్ఆర్వో: లక్ష్మీనారాయణ జన్నారం ఎస్ఆర్వో: మమత డీఆర్ఏ : విజయ్ ఎఫ్ఎస్ఓలు : హన్మంతరావు, శివకుమార్, పురుషోత్తం, భోజ నాయక్ ఎఫ్బిఓలు – బేస్ క్యాంప్ సిబ్బంది: పోచయ్య, తన్వీర్, మక్బూల్, అమృత్ రావు, లవన్, విజయ్ కలప వాడకంపై కఠిన హెచ్చరికలు: స్వాధీనం చేసుకున్న కలపను నిబంధనలకు విరుద్ధంగా ఇందిరమ్మ ఇళ్లు లేదా ఇతర వ్యక్తిగత నిర్మాణాలకు ఉపయోగించేందుకు ప్రయత్నించినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎస్ఆర్ది ప్రజలకు ముఖ్యమైన సందేశాన్ని అందించారు: "అటవీ సంపద జాతీయ సంపద. దీనిని నరికివేయడం లేదా అక్రమంగా తరలించడం చట్టరీత్యా తీవ్రమైన నేరం. ప్రభుత్వ పథకాల ద్వారా నిర్మించే ఇళ్లకు లేదా ఇతర నిర్మాణాలకు, అడవుల నుండి నరికిన టేకు కలపను వాడకూడదు. పర్యావరణ పరిరక్షణ దృష్టిలో ఉంచుకుని, ప్రజలు పర్యావరణహితమైన మరియు అధునాతనమైన యుపివిసి, డబ్ల్యూపిసి వంటి రెడీమేడ్ తలుపులు, కిటికీల ఫ్రేమ్‌లను వినియోగించుకోవాలి." కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో అక్రమ కలప స్మగ్లింగ్‌ను సమూలంగా నిర్మూలించడానికి నిరంతర నిఘా, కఠినమైన పెట్రోలింగ్ కొనసాగుతాయని, నిబంధనలు అతిక్రమించిన వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక: కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ప్రచారంలో జోరుబీ మద్దతుగా కత్తెరపాక రాజేష్

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ నవంబర్ 8:

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ దూకుడు పెంచారు. విజయమే లక్ష్యంగా ఆయన ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా యూసుఫ్గూడ చెక్ పోస్ట్ ప్రాంతంలో నిర్వహించిన విస్తృత ప్రచార కార్యక్రమం కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ ప్రచారంలో టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ జాయింట్ కన్వీనర్ కత్తెరపాక రాజేష్ ప్రత్యేకంగా పాల్గొని అభ్యర్థికి బలాన్ని చేకూర్చారు. జిల్లా దాటిన మద్దతు: మంచిర్యాల జిల్లా, జన్నారం మండలం నుండి వచ్చిన కత్తెరపాక రాజేష్, అభ్యర్థి నవీన్ యాదవ్తో కలిసి స్థానిక నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలోని



ప్రజల సమస్యలను తెలుసుకుంటూనే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వారు వివరించారు. ముఖ్యంగా, తమ సొంత జిల్లా నుంచి వచ్చి స్థానిక నాయకత్వానికి, అభ్యర్థికి బలాన్ని చేకూర్చడం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. రాజేష్ వంటి ముఖ్య నాయకులు ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ప్రచారంలో పాల్గొనడం పట్ల అభ్యర్థి నవీన్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంఘీభావం ద్వారా కాంగ్రెస్ శ్రేణుల్లో ఐక్యత, ఎన్నికపై వారికి ఉన్న విశ్వాసం స్పష్టంగా కనిపిస్తోంది. ఆదర్శ నియోజకవర్గంగా జూబ్లీహిల్స్: ప్రచారంలో పాల్గొన్న అభ్యర్థి నవీన్ యాదవ్, స్థానిక ఓటర్లను కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాల్సిందిగా అభ్యర్థించారు. "ఈ ఉపఎన్నికలో విజయం సాధించి, జూబ్లీహిల్స్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని" ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ ఉపఎన్నికలో విజయం సాధించి, ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తామని నవీన్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## సొంత నిధులతో రోడ్డుకు ఇరువైపులా పిచ్చి గడ్డి తొలగింపు

**-హెడ్ కానిస్టేబుల్ వెంకోజి**



ఉరుకొండ నవంబర్ 8 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల కేంద్రంలో తమ సొంత నిధులతో రోడ్డు ఇరువైపులా పిచ్చి గడ్డిని తొలగిస్తున్న హెడ్ కానిస్టేబుల్ వెంకోజి. ఉరుకొండ నుండి ఉరుకొండపేట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి వెళ్లే దారిలో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగకూడదని ఉరుకొండ నుండి ఆంజనేయ స్వామి దేవాలయనికి వెళ్లే దారిలో మలుపు దగ్గర చెట్లను తొలగించడం జరిగింది. కార్తీక మాసం సందర్భంగా శనివారం రోజు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని వారికి ఎలాంటి ప్రమాదం జరగకూడదని ఈ కార్యక్రమం నిర్వహించారు.

## సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలులో కేక్ కట్ చేసిన: జంపన ప్రతాప్



సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 08:

న్యూ బోయినపల్లి లో కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరై కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ మన రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి పేదల సంక్షేమం కోసం ఆరు గ్యారంటీలు పథకం అమలు చేస్తున్నారని అన్నారు...

## స్థానికులకే గదులు అద్దెకు ఇవ్వాలని విజ్ఞప్తి



పెద్దపల్లి, ఆర్సి నవంబర్ 08 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి పట్టణంలో వ్యాపార సముదాయాలు, వ్యక్తిగత గదులను స్థానికులకే అద్దెకు ఇవ్వాలని భవన ఓనర్లను మార్వాడీ గో బ్యాక్ జెఎసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్(సన్నీ),జిల్లా కన్వీనర్ పోలం సతీష్ యాదవ్,కో కన్వీనర్ కళ్ళేపల్లి రవి కోరారు.ఈ మేరకు పెద్దపల్లి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు మాదూరి వినోద్ కు శనివారం విజ్ఞాపన పత్రం అందజేశారు. పెద్దపల్లిలో మార్వాడీలకు ఇచ్చిన గదులను వాపస్ తీసుకుని స్థానికులకు ఇవ్వాలని కోరారు. తమ పోరాటానికి మద్దతు ఇచ్చి సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గద్దల వినయ్ కుమార్, బొడ్డుపల్లి రాంమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఊరుకొండపేట ఆంజనేయస్వామి ఆలయం భక్తులతో కిటకిట



ఊరుకొండ నవంబర్ 08 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయం భక్తులతో కిటకిట లాడింది. శనివారం రోజు కార్తీక మాసం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక మాస దీపారాధనలు చేశారు. ఆలయ ప్రాంగణం మొత్తం జాతర వాతావరణం నెలకొంది. భక్తులు దీపారాధనలు, వ్రతాలు, నూతన వాహనాల పూజలతో ఆలయం కిక్కిరిసిపోయింది.శనివారం పాఠశాలలకు కార్యాలయాలకు సెలవు ఉండడంతో ఆంజనేయ స్వామిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్


## అభివృద్ధి ప్రదాత సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





ముధోల్:08నవంబర్(తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన ముధోల్ లోని కొత్త బస్టాండ్ సమీపంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి ఆధ్వ ర్యంలో కార్యకర్తలు, అభిమానులతో కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డి 56వ జన్మదిన వేడుకలను జరుపుకొని స్వీట్లు, మిఠాయిలను పంచుకున్నారు.సీఎం రేవంత్ రెడ్డికి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు నిరంతరం కృషి చేస్తున్న ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు.రైతాంగానికి,విద్య,బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అభ్యున్నతికి నిరంతరంగా కృషి చేస్తున్నారన్నారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిషన్ పటేల్, నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, పతంగి కిషన్, రావుల శ్రీనివాస్, లోలం మురళి,యాదవ్,గడ్డం సుభాష్, అనిల్,దిగంబర్ ,కాలే వార్ దిగంబర్ తో కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..



తల్లాడ, (తెలంగాణ పత్రిక) నవంబర్ 8

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం తల్లాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకల కేకును బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం తెలంగాణ ప్రజలందరికీ అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నారని, ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతేపల్లి భాస్కర్ రావు, కర్నాటి లక్ష్మారెడ్డి, వేమిశెట్టి వెంకటేశ్వరరావు, రేగళ్ల శ్రీను, వేమి శెట్టి శంకర్, పార్థసారథి, రామకృష్ణ, జగదీష్, తోట మురళి, టైలర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నూకులంపాడులో తప్పుడు కాటాలతో పత్తి కొనుగోలు



ఏన్కూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 08:

ఏనుకూరు మండల పరిధిలోని నూకలంపాడు గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తప్పుడు కాటాలు ఉపయోగించి వివిధ ప్రాంతాలకు వెళ్లి తప్పుడు కాటాలు ఉపయోగించి పత్తి కొనుగోలు చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై నారాబోయిన సంధ్య తనిఖీలు నిర్వహించగా, కొందరు వ్యక్తులు తప్పుడు వేయింగ్ మిషన్లు ఉపయోగించి వివిధ ప్రాంతాలలోని రైతులను మోసం చేస్తున్నట్లుగా తేలడంతో ఏనుకూరు మండలంలోని నూకలంపాడు గ్రామానికి సంబంధించిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి మీద రెండు చీటింగ్ కేసులు నమోదు చేయడం జరిగింది. ఇలాంటి అక్రమ చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరిస్తున్నాం. రైతులు కూడా ఈ విషయంపై అప్రమత్తంగా ఉండి, ఏదైనా అనుమానం కలిగినపుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై నారాబోయిన సంధ్య తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో ఊటుకూరి రంజిత్

కొనిజర్ల నవంబర్ 8 (తెలంగాణ పత్రిక)



హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల లో రైమతి నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మరియు వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బుర్ర రాజశేఖర్ ఆధ్వర్యంలో రైమతి నగర్ 158వ డివిజన్లో డోర్ టు డోర్ క్యాంపెయిన్ లో పాల్గొన్న కొనిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరి రంజిత్ డోర్ టు డోర్ క్యాంపింగ్ నవీన్ యాదవ్ అమూల్యమైన ఓటు హస్తం గుర్తు మీద వేసి గెలిపించాల్సిందిగా కోరుచూ రైమతి నగర్ ప్రజలకు ఊటుకూరి రంజిత్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## హైటెక్స్‌లో సీఎం సోదరుడి కుమార్తె వివాహం: కత్తెరపాక రాజేష్ -ఆకునూరి మురళి, ముఖాముఖి చర్చ

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ నవంబర్ 8:

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి కుమార్తె వివాహ మహోత్సవం హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో కన్నుల పండుగగా జరిగింది. రాష్ట్రంలోని అగ్ర నాయకత్వం, ప్రభుత్వ ప్రముఖులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకకు తరలివచ్చారు. ఈ వేడుకలో పాల్గొన్న కీలక వ్యక్తులలో ఎస్సీ డిపార్ట్‌మెంట్ స్టేట్ జాయింట్ కన్వీనర్ కత్తెరపాక రాజేష్, విద్యా శాఖ కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి ఉన్నారు. ఇద్దరు ముఖ్యులు వివాహ వేదికపై ప్రత్యేకంగా సమావేశమై, రాష్ట్ర విధానాలపై కీలక చర్చ జరిపారు. మారుమూల నుండి మాజీ అధికారి వరకు: విద్య, సంక్షేమంపై ఫోకస్ మంచిర్యాల జిల్లా, జన్నారం మండలం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన యువ నాయకుడు కత్తెరపాక రాజేష్, సీనియర్ ఐఏఎస్ అధికారిగా పనిచేసిన అనుభవం ఉన్న ఆకునూరి మురళితో జరిపిన భేటీ చర్చనీయాంశమైంది. రాజేష్



(జన్నారం): క్షేత్ర స్థాయిలో ఎస్సీ వర్గాలకు ఎదురవుతున్న సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఉన్న సవాళ్లను మురళి దృష్టికి తీసుకెళ్లాడు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ ప్రాంతంలో విద్య, ఉపాధి అవకాశాల కల్పనపై అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరినట్లు తెలుస్తోంది. మురళి (విద్యా కమిషన్): విద్యా రంగంలో తీసుకొస్తున్న నూతన సంస్కరణలు, ముఖ్యంగా ఎస్సీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి తీసుకురావడానికి కమిషన్ రూపొందిస్తున్న కార్యాచరణను రాజేష్‌కి వివరించారు. రాబోయే రోజుల్లో విద్యా విధానంలో రానున్న మార్పులపై



స్పష్టత ఇచ్చారు. సాధారణంగా ఇలాంటి శుభకార్యాల వేదికలపై కేవలం శుభాకాంక్షలకే పరిమితం అవుతుంటారు. అయితే, రాజేష్–మురళి భేటీ మాత్రం రాష్ట్రంలో ఎస్సీ వర్గాల అభ్యున్నతి, విద్యారంగం పటిష్టత అనే కీలక అంశాలపై దృష్టి సారించడం గమనార్హం. ఒక యువ నాయకుడు, ఒక అనుభవజ్ఞుడైన మాజీ అధికారి మధ్య జరిగిన ఈ ముఖాముఖి భేటీ రాష్ట్ర అభివృద్ధి పట్ల వారి నిబద్ధతను తెలియజేస్తోంది. వివాహ వేడుకకు వచ్చిన రాజేష్ మరియు మురళి, నూతన దంపతులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## 'నరక' విముక్తి వేళ... 'మిస్డ్ కాల్' ఆందోళన! జన్నారం-కవ్వాల్ రోడ్డుపై లక్షలాది రూపాయల ముప్పు

తెలంగాణ పత్రిక ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ నవంబర్ 8:

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం దశాబ్దాలుగా ఇక్కడి ప్రజలకు రోడ్డు అంటే కేవలం గుంతలు, వర్షాకాలంలో ప్రమాదకరమైన జలపాతాలు మాత్రమే. పది కిలోమీటర్ల దూరం ప్రయాణించడానికి అరగంట సమయం, నిత్య గాయాలతో సతమతమైన ఆ పీడకల ఎట్టకేలకు ముగిసింది. స్థానిక ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగుల నిరంతర పోరాటాల ఫలితంగా జన్నారం నుంచి కవ్వాల్ వరకు అత్యాధునిక రోడ్డు నిర్మాణం వేగంగా జరుగుతుండటంపై ఊపిరి పీల్చుకున్నారు. అయితే, ఈ ఉపశమనం ఎక్కువ కాలం నిలబడకుండా చేసే నిర్లక్ష్యం ఒకటి అధికారుల గుమ్మం ముందు నిలబడి ఉంది. అదే... 'మిషన్ భగీరథ' పైప్‌లైన్స్ సమస్య! కొత్త రోడ్డు కింద 'పైప్‌లైన్ బాంబ్'! పస్తుతం కొత్త రోడ్డు వేస్తున్న నేపథ్యంలో, అనేక చోట్ల మిషన్ భగీరథ పైప్‌లైన్స్ దెబ్బతిని ఉన్నాయి, లేదా సరైన అలైన్‌మెంట్‌లో లేకుండా రోడ్డులోకి చొచ్చుకు వచ్చే ప్రమాదం ఉంది. ఈ కీలక దశలో సంబంధిత శాఖలు కలుగజేసుకోకపోతే, లక్షలాది రూపాయలతో



నిర్మితమవుతున్న ఈ రోడ్డుపై భవిష్యత్తులో పెనుముప్పు పొంచి ఉందని స్థానిక ప్రజలు, మీడియా మిత్రులు గళమెత్తుతున్నారు. "ఇప్పుడు రోడ్డు వేసే సమయంలోనే తవ్వి పైప్‌లైన్స్ సరిచేయాలి. రోడ్డు పూర్తయిన తర్వాత లీకేజీ వస్తే, ఆ ఒక్క ప్యాచ్ రిపేర్ కోసం మళ్లీ మొత్తం రోడ్డును తవ్వాల్సి వస్తుంది. అంటే, దశాబ్దాల పోరాటం ఫలితం, ప్రజల ఆనందం కొద్ది రోజుల్లోనే నీరుగారిపోతుంది. ఇది ప్రభుత్వ ధనానికి, ప్రజల సౌకర్యానికి పెట్టిన 'లక్షల రూపాయల ముప్పు' అవుతుంది!" – స్థానిక ప్రజల ఆందోళన. ఏ శాఖ బాధ్యత? ఎవరి నిర్లక్ష్యం?కానీ పైప్‌లైన్ బాధ్యత



మిషన్ భగీరథ/గ్రామ పంచాయతీలది. ఈ శాఖల మధ్య సమన్వయం లోపించడం వల్లనే ఈ సమస్య తలెత్తుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. జన్నారం, పొనకల్, దేవునిగూడా నుంచి కవ్వాల్ వరకు ఉన్న అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు (సెక్రటరీ) మరియు మిషన్ భగీరథ అధికారులు తక్షణమే పనుల ప్రాంతాన్ని సందర్శించి, రోడ్డు కాంట్రాక్టర్‌తో సమన్వయం చేసుకోవాలని స్థానిక నాయకులు, యువత డిమాండ్ చేస్తున్నారు. ముగింపు: ఒకవైపు నరకయాతన నుంచి విముక్తి లభిస్తున్న ఆనందం, మరోవైపు అధికారులు ఈ 'మిస్డ్ కాల్' ఆందోళనపై తక్షణమే దృష్టి సారించకపోతే... కొత్తగా వేసిన రోడ్డు భవిష్యత్తులో దెబ్బతిని, మరోసారి ౹ి'నరకయాతన'౹ిను గుర్తుచేసే ప్రమాదం ఉంది. ప్రజల సౌకర్యాన్ని శాశ్వతంగా నిలబెట్టే బాధ్యత ఇప్పుడు అధికారుల చేతుల్లోనే ఉంది.

## జన్నారంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ నవంబర్ 8:

జన్నారం, మండలంలోని (ఖానాపూర్ నియోజకవర్గం): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షులు శ్రీ ఏ. రేవంత్ రెడ్డి, 56వ జన్మదిన వేడుకలను జన్నారం మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఖానాపూర్ నియోజకవర్గం, జన్నారం మండలంలోని పి.ఆర్.టి.యు. భవనంలో ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు జన్నారం మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, దుమల్ల రమేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో



హాజరయ్యారు. ముందుగా నాయకులంతా కలిసి కేక్ కట్ చేసి, ముఖ్యమంత్రి రేవంత్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యకర్తలకు కేక్ పంపిణీ చేసుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, ప్రజా సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. భవిష్యత్తులోనూ ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఇసాక్, నాయిని రాయమల్లు గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మామిడిపల్లి ఇందయ్య, దుమల్ల ప్రవీణ్, ఐలవేణి శ్రీనివాస్, అజార్, ముత్యం సతీష్, సుధీర్, శేషారావు తదితర నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఆర్.ఓ.బి.ఫ్లై ఓవర్ వెంటనే పూర్తి చేయాలి సర్వీస్ రోడ్ వెంటనే నిర్మించాలి

పెద్దపల్లి, ఆర్సి నవంబర్ 08 (తెలంగాణ పత్రిక)

బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు బిజెపి పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని మండల అధ్యక్షులు పెంజర్ల రాకేష్ వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి కూనరం రోడ్ లోని పెద్దపల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ వెళ్లే మార్గంలో ఉన్న రైల్వే గేట్ పై నిర్మిస్తున్న రైల్వే ఫ్లైఓవర్ పనులు సర్వీస్ రోడ్ల మరమ్మతుల విషయంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.బిజెపి నాయకులు మాట్లాడుతూ,కూనారం రోడ్ నుండి కాల్వ శ్రీరాంపూర్, వరంగల్ వెళ్లే దారి మార్గంలో రైల్వే లైన్ల కారణంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తొమ్మిది సంవత్సరాల క్రితం కేంద్ర బిజెపి ప్రభుత్వం మొదలు 70 కోట్లు తర్వాత 90 కోట్లు మంజూరు చేయడమైనది. తర్వాత పనులు చేపట్టే కాలానికి 130 కోట్లు బడ్జెట్ ప్రకటించడం జరిగినది.గత రాష్ట్రంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా పనులు వేగవంతం కాలేదు. ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా రైల్వే గేట్లు పడడం ద్వారా హాస్పిటల్ ఎమర్జెన్సీ కేసుల విషయంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని అన్నారు.అలాగే ప్రజలు కూడా అనేక ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని అన్నారు. ఎట్టకేలకు పనులు మొదలైన తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుత ఎమ్మెల్యే కూడా పనుల విషయంలో పట్టించుకోక పోవడం వల్ల పనులు నత్తనడకన సాగుతున్నాయి, రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ సర్వీస్ రోడ్ల విషయంలో పట్టించుకోని కారణంగా రోడ్లపై గుంతలు దుమ్ము ధూళితో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే స్పందించి రైల్వే ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేయించాలని అలాగే సర్వీస్ రోడ్ల మరమ్మత్తులు చేయించాలని శనివారం బిజెపి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శిలారపు పర్వతాలు తంగెడ రాజేశ్వరరావు పోల్సాని సంపత్ రావు కాల్వ శ్రీరాంపూర్ మండల



అధ్యక్షులు చిలివేరి సంపత్,కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్,వొళ్లే తిరుపతి,రాజాం మహంత కృష్ణ, ఎర్రోళ్ల శ్రీకాంత్,ఆడెపు రమేష్, శ్రీనివాస్ రెడ్డి పట్టణ మండల ప్రధాన కార్యదర్శిలు గుడ్ల సతీష్, బోలవేన సురేందర్,దాసరి కృష్ణ ఉపాధ్యక్షులు శివయ్య గౌడ్, సబ్బు మల్లయ్య కార్యదర్శులు పోగుల రాజు,మహేష్ కోశాధికారి గాదాసి సతీష్,ముంజ, రాజేంద్రప్రసాద్,కందుల సదయ్య, వీరేష్ గౌడ్, శ్రీనివాస్,పడాల శ్రీను,బర్రె సదానందం, సదయ్య,బండ శ్రీనివాస్, మధుకరణ్,అంజి,మహేష్, వెంకటేష్,హరీష్,రవి, ఉదయ్,చంటి,మహేష్, రాజేందర్,సురేష్,సంతోష్ బిజెపి నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గంజాయి వ్యతిరేక ఉద్యమానికి ప్రజల మద్దతు కావాలి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 8:**

జగద్గిరిగుట్టలో గంజాయి వ్యతిరేక ఉద్యమాన్ని బలపరచాలని, ఈ నెల 11న జరగనున్న సమావేశంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పిలుపునిచ్చారు. శనివారం జరిగిన గంజాయి వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉదయం వ్యాయామం కోసం వచ్చిన ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేస్తూ, సమావేశ వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఉమా మహేష్



మాట్లాడుతూ, "గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల సమాజం నాశనం అవుతోందన్నారు. దీనిని అరికట్టే ప్రయత్నంలో ప్రతి బస్తీ కమిటీ, బస్తీ పెద్దలు, యువత ముందుకు రావాలి. ఈ సమావేశాన్ని విజయవంతం చేసి, గంజాయి వ్యాపారులకు ఒక గట్టి హెచ్చరిక ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్ రావు, ప్రజానాట్యమండలి నాయకుడు బాబు, యువజన నాయకులు జంబు, కనకారావు తదితరులు పాల్గొన్నారు.

# తురకచెరువు కాపాడుదాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**-లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్లీనింగ్ కార్యక్రమం**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 8:**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బండారి లేఔట్ సమీపంలోని తురకచెరువు (నిజాం తలాబ్) పరిసర ప్రాంతాల్లో క్లీనింగ్ కార్యక్రమం లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ, "పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఒకప్పటి స్వచ్ఛమైన నీటి వనరైన తుర్కచెరువు ప్రస్తుతం చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలతో కాలుష్యానికి గురవుతోందన్నారు. చెరువును కాపాడే దిశగా అందరూ చురుకుగా ముందుకు రావాలి" అని తెలిపారు. ఓరాకిల్ వాలంటరీ బృందం సహకారంతో



నిర్వహించిన ఈ కార్యక్రమంలో చెరువు పరిసర ప్రాంతాలను శుభ్రపరిచే పనులు చేపట్టారు. బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ, "దాదాపు 52 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ చెరువు గతంలో కాలనీ ప్రజలకు వాకింగ్ జోన్‌గా ఉండేదని, కానీ నేడు పిచ్చి మొక్కలు, చెత్త పేరుకుపోవడంతో పాటు అసాంఘిక



కార్యకలాపాలకు నిలయంగా మారిందన్నారు. ఈ పరిస్థితిని మార్చడానికి అవగాహన కల్పించాలి" అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ తరపున పాల్గొన్న ఓరాకిల్ వాలంటరీ బృంద సభ్యులు, నిజాంపేట్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు పార్టిసిపేషన్ సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాసి నాగరాజు, సచిన్, ప్రసాద్, రామకృష్ణ, రాజశేఖర్ రెడ్డి, చందు, త్రినాథ్, ఎన్.ఆర్.కే. ముదిరాజ్, ఈశ్వరరావు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే దిక్సూచి

**-రేవంత్ రెడ్డి పాలన లో రాష్ట్రం అభివృద్ధి.**

**-జీవన్ రెడ్డి ఆధ్వర్యంలోఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.**

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 8**

అనంతరం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాక్షించారు.తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష నెరవేర్చాలని యూపీఏ ఛైర్పర్సన్ సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు.తెలంగాణ ఏర్పాటు తర్వాత ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ ముఖ్యమంత్రిగా రెండు పర్యాయాలు పని చేసినా, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చలేదు.రేవంత్ రెడ్డి పీ సి సీ అధ్యక్షుడుగా ప్రజల్లో విశ్వాసం నింపి ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు.అతి చిన్న వయసులో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ లు అమలు



చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. మహిళలకు ఏవిధమైన ఆంక్షలు లేకుండా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారు.నిరుపేద కుటుంబానికి అండగా నిలిచేందుకు సిలిండర్ 500 లకే అందిస్తున్నారు దివంగత వై ఎస్ ఆర్ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తే, రేవంత్ రెడ్డి గృహ అవసరాలకు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నారు రాష్ట్రంలో 75 శాతం ప్రజలు గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సద్వినియోగం చేసుకుంటున్నారు దశాబ్ద కాలంగా కనుమరుగైన గృహ నిర్మాణ సంస్థకు జీవం పోశారు.సీఎం రేవంత్ రెడ్డి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తున్నారు.దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచేలా సామాజిక వెనకబాటుతనానికి గురి అవుతున్న రిజర్వేషన్ కల్పించడమే లక్ష్యంగా బీసీలకు రిజర్వేషన్ల కోసం అసెంబ్లీ లో తీర్మానం చేసి, రిజర్వేషన్ అమలు కోసం కృషి చేశారు.రైతులకు రైతు భరోసా అందిస్తూ, పంటలకు మద్దతు ధర, బోనస్ కల్పిస్తూ అండగా నిలుస్తున్నారు. మొక్కజొన్న క్వింటాల్ కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయకపోయినా, రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది.అర్హులకు రేషన్ కార్డులు అందిస్తూ,సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చేయడమే లక్ష్యంగా అందరూ ముందుకు సాగాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో ఘనంగా ఎమ్మెల్యే విజ్జన్న 59వ జన్మదిన వేడుకలు

**పెద్దపల్లి, ఆర్సి నవంబర్ 08 (తెలంగాణ పత్రిక)**

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని, జండా చౌరస్తా వద్ద,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు,59వ జన్మదిన వేడుకలు,అత్యంత వైభవంగా,జరుపుకోవడం జరిగినది.మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్ ఆధ్వర్యంలో,కేక్ కట్ చేసి, అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, పెద్దపల్లి పట్టణంలోని,ప్రముఖ శ్రీ. వెంకటేశ్వర స్వామి ఆలయంలో, ప్రత్యేక పూజలు,అర్చనలు, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పేరు మీద జరిపించడం జరిగినది.జండా చౌరస్తా వద్ద సయ్యద్ మస్రత్ ఆధ్వర్యంలో,అల్పాహారం, ఏర్పాటు చేయడం



జరిగినది. అనంతరం నాయకులు మాట్లాడుతూ,భగవంతున్ని శుభాశీస్సులతో విజ్జన్న పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు,మరింత అభివృద్ధి కార్యక్రమంతో పాటు, ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని,వారికి శక్తి ప్రసాదించాలని భగవంతుని కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో,పట్టణ అధ్యక్షులు సురేష్ గౌడ్,జగదీష్, టి.సుభాష్ రావు,నేతట్ల కుమార్,ఎరుకల రమేష్,అమ్రేష్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మాజీ మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య,తిరుమల్ రావు,రంగు శీను,నాంసాని శ్రీనివాస్,బీమోజు సురేందర్, భూషణవేణి రమేష్ గౌడ్, కోట శ్రీనివాస్ గౌడ్,గంగుల వెంకటేశం,ముక్కెర రాజేశం, మండల సత్యనారాయణ రెడ్డి, పాగాలా శ్రీకాంత్,దేవనంది దేవరాజ్,మసూద్,అబ్బు,గుజ్జుల కుమార్,గులాం కాజా పాషా, సమ్మయ్య,కుమ్మరి రవి, మానుపాటి రవి,నల్లాల సురేష్, నూగిళ్ల వీరేశం,నరేష్, శ్రీనివాస్,తిరుపతిరావు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ముస్తాబాద్ నవంబర్ 08(తెలంగాణ పత్రిక)**

ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు మరియు యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల విజయ్ రెడ్డి మాట్లాడుతూ జడ్పిటిసి స్థాయి నుండి 17 సంవత్సరాల కాలంలో ప్రతిపక్షాల నుండి ఎదురైన ఎన్నో అనుభవాలను ఎన్నో దిక్కారాలను ఎదిరించి ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగిన జననేత రేవంత్ రెడ్డి అని అన్నారు.పేద బడుగు బలహీన వర్గాల యొక్క జీవితాలు చదువు ద్వారా మాత్రమే మారుతాయి అని నమ్మి పేదవారికి కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలి అని యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ మరియు ప్రభుత్వ బడుల దశ దిశను మార్చే



విధంగా చర్యలు తీసుకోవడంలో విజన్ ఏంటో స్పష్టంగా కనిపిస్తుందన్నారు.హైడ్రాతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాడు కబ్జా అంటేనే భయపడేలా చేశాడని,పేదల కోసం ఆరోగ్యశ్రీ సేవలను 5లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచి కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడం గర్వకారణం అన్నారు.మహిళా మణులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్న నాయకుడు రేవంత్ రెడ్డి అని అన్నారు.కేక్ కటింగ్ అనంతరం స్థానికంగా ఉన్న పీపుల్స్ హాస్పిటల్ లో డాక్టర్ శంకర్,రాజారాం ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ



కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ లు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ మరియు మహిళలకు అందిస్తున్న పథకాలు బీసీలకు న్యాయం జరగాలని ఉద్దేశంతో వారు పడుతున్న తపన అభినందనీయం అన్నారు. ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల నాయకులు,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యూ ఐ నాయకులు,కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూరు మండలంలో నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక..



**ఏన్కూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 08:**

ఏన్కూర్ మండలంలో ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఎన్నికున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా జెర్రిపోతుల నరేష్(టీ99) రిపోర్టర్ పఠాన్ మస్తాన్ ఖాన్ ఉపాధ్యక్షుడిగా(బతుకమ్మ న్యూస్), మోదేపల్లి గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా(తెలంగాణ పత్రిక ), కార్యదర్శిగా గాదె వెంకట నరసింహారావు, (విశాల తెలంగాణ)కోశాధికారిగా గోలి వెంకట్ (టీ99వైరాకాన్స్టెన్సీ) సహాయకులు గా టంగుటూరి రవికుమార్,(ప్రజా దర్బార్) సభ్యులు సిహెచ్ రాంబాబు, సంపత్ కుమార్, మంద లక్ష్మణ్, బొక్క నాగేశ్వరరావు, జెర్రిపోతుల విజయకుమార్,టి అశోక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ.. అన్ని విధాలుగా అందరినీ కలుపుకొని నడుస్తాను అన్నారు. తనను అధ్యక్షుడిగా ఎన్నిక చేసినందుకు అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలో ప్రజలు ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకుని రావాలని అలా వచ్చిన సమ స్య ను వార్తల ద్వారా ప్రభుత్వం లేదా అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్తాం అని సమస్య ఏమైనా క్షేత్రస్థాయిలో పరిశీలించి న్యాయం చేసేవరకు పోరాడడం జరుగుతుంది అని నరేష్ మాట్లాడారు మిత్రులు సహకరించి క్షేత్రస్థాయిలో సరైన సమాచారం సేకరించి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని మాట్లాడారు

## జూనియర్ కబడ్డీ ఏంపికలు 11న గాలిపెల్లి గ్రామంలో



**ఇల్లంతకుంట, నవంబర్ 8 తెలంగాణ పత్రిక:**

రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాల, బాలికల కబడ్డీ టోర్నమెంట్ మరియు సెలెక్షన్ పోటీలు ఈనెల 11న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గాలిపల్లిలో జరగనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ముస్కు మల్లారెడ్డి, కార్యదర్శి సింగరపు తిరుపతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు 2006 జనవరి 18 తర్వాత జన్మించినవారై ఉండాలని వారు పేర్కొన్నారు. బాలికల బరువు 65 కిలోల లోపు, బాలురది 75 కిలోల లోపుగా ఉండాలి. పాల్గొనేవారు ఒరిజినల్ ఆధార్ కార్డు లేదా స్టడీ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు డిసెంబర్‌లో మహబూబ్‌నగర్ జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయబడతారని తెలిపారు.వివరాలకు సంప్రదించవలసిన నంబర్లు: సాన బాబు – 94403 50422, మామిడి శ్రీను – 99663 74646, సాయి గణేష్ – 93816 72681

## ఇటుక బట్టి కార్మికులకు ఉచిత గుండె వ్యాధి నిర్ధారణ పరీక్షలు



**పెద్దపల్లి, ఆర్సి నవంబర్ 08 (తెలంగాణ పత్రిక)**

పెద్దపల్లి మండలం రాఘవపూర్ లోని ఇటుక బట్టి కార్మికులకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆర్కే గార్డెన్ ఎదురుగా రాఘవపూర్ లో గుండె వ్యాధి నిర్ధారణ పరీక్షల వైద్య శిబిరం ఏర్పాటు చేసారు.భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సేల్స్ ఆఫీసర్ నాగరాజు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు నేత్రవైద్య నిపుణులు పూదరి దత్తాగౌడ్ సహకారంతో ఫార్చ్యూన్ మెడ్ కేర్ ఆసుపత్రి కరీంనగర్ వారి సౌజన్యంతో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 217 మందికి బీపీ,షుగర్ అవసరమైన వారికి ఇసిజీ,2డి ఎకో పరీక్షలు నిర్వహించినట్లు ఆసుపత్రి క్యాంప్ ఇంచార్జ్ గజవెల్లి గణేష్ తెలిపారు.అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ డీలర్లు అశోక్ ఇటుక బట్టి కార్మికులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అల్లం వినోద్ రెడ్డి

-బొకే,స్వీట్ ఇచ్చి శాలువాతో ఎమ్మెల్యేను సన్మానించిన విజ్జన్న యువసేన అధ్యక్షులు అల్లం

పెద్దపల్లి, ఆర్సి నవంబర్ 08 (తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు పుట్టినరోజు సందర్భంగా విజ్జన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి శనివారం ఎమ్మెల్యేను హైదరాబాదులో కలిసి పుష్పగుచ్ఛం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే స్వీటు తినిపించి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా అల్లం వినోద్ రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే విజ్జన్న మరెన్నో పదవులు అలంకరించి,దేవుడి దయతో చల్లగా జీవించాలని ఆ దేవుణ్ణి ప్రార్థించారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

-ఆత్మకూరులో కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు



ఆత్మకూర్: నవంబర్ 08, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. తొలుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు కమలాపురం రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు, రాధిక రాజు, సుమలత రజనీకర్, రాయరాకుల శంకర్, ఎండి కాజా, అలవాల రవి, తోట కిరణ్, బూర రాజేందర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ని గెలిపించాలి టీజీఐఐసి చైర్పర్సన్ నిర్మలారెడ్డి



సంగారెడ్డి నవంబర్ 08 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి......

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తీసి ఐఐసీ చైర్పర్సన్ నిర్మల రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం షేక్పేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆమె, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తెల్ల రేషన్ బియ్యం వంటి పథకాలను మరియు ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం వంటి, పథకాలను అమలుపరుస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఆమె తెలిపారు. అనేక పథకాలు అమల్లోకి తెస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి అప్పుడు హైదరాబాదులో ప్రభుత్వ భూములను గాని ప్రభుత్వ చర్యలను గాని కబ్జా చేసిన వాటిని కూడా తీసుకొని పేద ప్రజలకు ఇచ్చే ఆలోచనలో ఉందని ఆమె తెలిపారు. ఎన్ని మంచి పనులు చేసినా కాంగ్రెస్ ను గెలిపించడంలో నిర్లక్ష్యం వహిస్తే వారు మోసపోతారని ఆమె ప్రచారంలో నిర్వహించారు. కాంగ్రెస్ ను గెలిపిస్తేనే మరో మార్పు వస్తుందని ఎన్ని కష్టాలు ఉన్నా కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే కష్టాలు తీరుతాయని ఆమె జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మహిళలకు పిలుపునిచ్చారు.

## వీధి కుక్కల సంరక్షణపై అధికారుల తర్జనభజన

సంగారెడ్డి నవంబర్ 08 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి:



వీధి కుక్కల కేసుల్లో ఎస్సీ ప్రభుత్వాలకు నిన్న ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసింది. కానీ పలు పట్టణాల్లో గాని వీధుల్లో కుక్కల శాతం పెరగడంతో వాటిని నివారించేది ఎలా అని అంశంపై తర్జనభజన పడుతున్నారు. పట్టణాలే కాకుండా పల్లెటూర్లలో కూడా వీధి కుక్కలు స్కూల్ పిల్లలపై, మరియు ముసలి వారిపై కుక్కల సైరవి వారం ఎక్కువైంది కాబట్టి ఎస్సీ ఆదేశాల మేరకు వీటి అమలకు తగిన ఇన్స్ట్రక్షన్స్ అధికారులు తర్జనభజన పడుతున్నారు. స్కూలు బస్సు రైల్వేస్టేషన్లోకి కుక్కలు రాకుండా ఫెన్సింగ్, ఎన్హెచ్ పైకి మూగజీవాలు రాకుండా ఏర్పాట్లు ఎలా చేయాలోని మదన పడుతున్నారు. ఒక్కల్ని సంరక్షణ కేంద్రంలో ఉంచాలని ఎస్సీ ఆదేశించింది అమలుపై అవిడైట్లు వేయాలని లేకుంటే చర్యలు ఉంటాయని హెచ్చరించింది. వీధుల్లో పట్టణాల్లో ఉన్నటువంటి వీధి కుక్కలకు ఏం చేయాలో అర్థం కాక ప్రభుత్వ అధికారులు నెత్తి పట్టుకుంటున్నారు. ఎలాగైనా చేసిందాక తప్పదని పరిస్థితుల్లో ముందుకు రావడం జరుగుతుంది కాబట్టి వారి విధి ఆదేశాల మేరకు వారు పని చేయగలుగుతారు కాబట్టి నిర్ణయం వారిదే.

## పంటల పరిశీలనలో ఊషన్నపల్లి పాఠశాల విద్యార్థులు







-పత్తి,పసుపు,వరి,పామాయిల్ పంటల పరిశీలన

పెద్దపల్లి, ఆర్సి నవంబర్ 08 (తెలంగాణ పత్రిక)

కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు శనివారం పరిసర ప్రాంతాల్లోని పంట పొలాలను పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య పాఠశాల పిల్లల్ని సమీపంలోని పంట పొలాల వద్దకు తీసుకెళ్ళారు. వాటిని పిల్లలకు చూపించారు. పత్తి, పసుపు, వరి, పామాయిల్ పంటలను పిల్లల చేత పరిశీలింప చేశారు. వివిధ రకాల పంటలను ఆయన పిల్లలకు చూపిస్తూ వాటి గురించి వివరించారు. ఈర్ల సమ్మయ్య పంటలకు సంబంధించిన పలు ప్రశ్నలు అడుగుతూ పిల్లల చేత సమాధానాలు రాబట్టారు. పంటలపై పిల్లలకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేసి, పంటల గురించి పిల్లల చేత మాట్లాడించారు. పంటల పరిశీలనలో పిల్లలు ఆనందంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ పాఠశాలలో పిల్లలకు వివిధ రకాల పంటల గురించి చెప్పడమే కాకుండా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి, వాటి గురించి అవగాహన పరుస్తున్నామన్నారు. దీనివల్ల పిల్లలు పంటలను గురించిన పూర్తి పరిజ్ఞానాన్ని పొందుతారని, ఈ విధంగా నేర్చుకున్న అంశాలు పిల్లల్లో ఎక్కువ కాలం నిలిచి ఉంటాయన్నారు. పాఠశాల పని వేళల్లో కాకుండా సెలవు రోజుల్లో ఇలాంటి క్షేత్రస్థాయి పరిశీలనలు చేపట్టడం వల్ల పిల్లల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం జరుగదన్నారు. ఇకనుంచి సెలవు రోజుల్లోనే క్షేత్ర పరిశ్రమలు చేపట్టినట్టు ఆయన తెలిపారు.

## వడ్డెరల సంక్షేమమే మా సంకల్పం - సీతక్క, పొంగులేటి

-జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వడ్డెరల ఆత్మీయ సమ్మేళనం

తెలంగాణ పత్రిక, హైదరాబాద్, నవంబర్ 8:





జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరబండ జయశంకర్ కమ్యూనిటీ హాల్లో జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డెరల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా-శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మైనారిటీ శాఖ మంత్రి అజారుద్దీన్, డిప్యూటీ స్పీకర్ రామచంద్రూ నాయక్, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జేరిపాటి జైపాల్, ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా ఎఫ్ఫెనెండి, జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ లు హాజరయ్యారు. జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వడ్డెర సమాజానికి సంబంధించిన పలు కీలక డిమాండ్లను వివరించారు. వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చడం, ప్రతి వడ్డెరకు ఉచిత లేబర్ కార్డులు, 50 ఏళ్ల పైబడిన వారికి పింఛన్లు, ప్రమాద బీమా, వడ్డెర గురుకులాల స్థాపన, ఉచిత వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, వడ్డెర కార్పొరేషన్కు 1000 కోట్ల బడ్జెట్, మైనింగ్ మరియు ప్రభుత్వ పనుల్లో 20% రిజర్వేషన్, క్రషర్లు, కంప్రెసర్లు, జెసిబీలకు 50% సబ్సిడీ, భూముల కేటాయింపు, మౌలిక వసతులు, రాజకీయ ప్రాధాన్యం వంటి 14 ప్రధాన డిమాండ్లను వారు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, "రక్తం చెమట చిందించి రాళ్లను కొట్టి నిర్మాణాలకు పునాది వేసిన వడ్డెర్లు హైదరాబాద్ అభివృద్ధికి వెన్నెముక లాంటి వారన్నారు. పీజేఆర్ కాలంలో వడ్డెర్లకు ఇళ్ల పట్టాలు ఇచ్చారని, కానీ టీఆర్ఎస్ పాలనలో అవి రద్దయ్యాయన్నారు. ఇప్పుడు పక్కా ఇళ్లు కట్టించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిది" అని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "హైదరాబాద్లో వడ్డెర్లకు 5 ఎకరాల స్థలం కేటాయిస్తామని, లేబర్ కార్డులు, ప్రమాద బీమా పథకాలు త్వరలో అమల్లోకి వస్తాయన్నారు. మంత్రి అజారుద్దీన్, "వడ్డెరల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు అందరూ ఏకస్వరం గా వడ్డెర సంఘం డిమాండ్లు న్యాయమైనవని వాటిని అంగీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ వడ్డెర సంఘం నాయకులు వల్లెపు శివకుమార్, గుంజ రేణుక, వేముల యాదయ్య, వల్లెపు నరసింహారావు, పల్లపు సమ్మయ్య, గుంజ నారాయణ, బత్తుల లక్ష్మీకాంతయ్య, వేముల భరత్, బోదాసు రవి, వేముల సత్యం, పల్లపు రమేష్, జెరిపాటి రాజు, వల్లెపు గిరీష్, గుంజ ఆంజనేయులు, దండగుల శేఖర్, బండారి కుమార్, బోదాసు కృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

-మాజీ పిఎసిఎస్ చైర్మన్ రవీందర్ గౌడ్ సాయం

ఆత్మకూర్: నవంబర్ 08, (తెలంగాణ పత్రిక):





ఆత్మకూర్ మండల కేంద్రానికి చెందిన నాగేల్లి ఆనందం, అదేవిధంగా తణుగుల ప్రభాకర్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఆత్మకూర్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఎరుకొండ రవీందర్ గౌడ్ శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ మీకు ఏ ఆపద వచ్చినా వచ్చినా మేమున్నాము అని భరోసా ఇచ్చి వారికి ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి, మాజీ సర్పంచ్ నాగలి సామేలు, జన్ను సాంబయ్య, సంగే రాజు, నాగేల్లి ఆంధ్రయ్య, జన్ను కోటి, బరపట్ల అన్వేష్ ,నాగేలి స్వామి,ఇందిరా కాలనీ పురుషుల పొదుపు సంఘ సభ్యులు తదితరులు పాల్గొంటున్నారు.

## 44వ జాతీయ రోడ్డెక్కిన రైతన్నలు...రహదారిపై బైఠాయింపు..

-తేమ శాతాన్ని పరిగణనలోకి తీసుకోకుండా పత్తి.. సోయా కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్.

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-నవంబర్ 08 :-





అదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం నేరడిగొండ మండల కేంద్రం లోని 44వ జాతీయ రహదారి పై శనివారం రోజునా తేమ శాతాన్ని పరిగణలోకి తీసుకోకుండా పత్తి సోయా కొనుగోలు చేయాలని రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ కిసాన్ కపాస్ యాప్ ను తొలగించి పత్తి తేమ శాతాన్ని 12 % నుండి 20% వరకు పెంచాలి. సోయాబీన్ తేమ శాతాన్ని 8% నుండి 18% వరకు పెంచాలని డిమాండ్ చేశారు. పత్తి ఎకరానికి 7 క్వింటాల నుండి 12 క్వింటాల వరకు కొనుగోలు చేయాలని, సోయలు ఎకరానికి 10 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని అన్నారు. అంతేగాకుండా ఇటీవల వర్షాల ప్రభావంతో తడిసిపోయిన పత్తి,సోయా, మొక్కజొన్న పంటలను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టడంతో రెండువైపులా కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. జిల్లా కలెక్టర్ వచ్చేంత వరకు నిరసన విరమించమని రైతులు పట్టుబట్టారు. దీంతో పోలీసులు జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరింపజేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

## ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుక..

గొల్లపల్లి నవంబర్ 08తెలంగాణ పత్రిక :



గొల్లపెల్లి మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి 56,వ జన్మదిన వేడుకలు నిర్వహించారు మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఆరోగ్యంగా, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని కోరుతు వారి సారధ్యంలో ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించే శక్తిని ఆ భగవంతుడు మీకు ప్రసాదించాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ ,వైస్ చైర్మన్ రాజిరెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న యువకులు

**-దొరికిన బంగారు పుస్తెలతాడును పోలీసులకు అప్పగింత**
**-యువకులను అభినందించిన సీఐ రామకృష్ణ గౌడ్**

హుజూరాబాద్ నవంబర్ 08 (తెలంగాణ పత్రిక)

శుక్రవారం రోజున మాచనపల్లి గ్రామానికి చెందిన కనవేనా తిరుపతి తండ్రి రాజమల్లు వయసు 32 మరియు కనవేనా ప్రశాంత్ తండ్రి కొమురయ్య వయసు 27 సంవత్సరాలు అను ఇద్దరూ వ్యక్తులు వారి యొక్క పనిమీద జమ్మికుంట వీణవంక రోడ్డులోని డిజి స్కూల్ వద్ద వెళ్తున్న సమయంలో రోడ్డుపై వారికి పుస్తెలతాడు కనిపించగా దానిని



తీసుకొని జమ్మికుంట పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది. దీనిపై జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్ రామకృష్ణ వివరాలు తెలుసుకుని ఆ పుస్తెలతాడు మల్యాల గ్రామానికి చెందిన నేరెళ్ల స్రవంతి భర్త మహేష్ వయసు 25 సంవత్సరాలు అను వారిది అని తెలుసుకొని వారిని పిలిపించి ఆ పుస్తెలతాడును వారికి అప్పగించడం జరిగింది.మాచినపల్లి గ్రామానికి చెందిన కనవేనా తిరుపతి, కనవేనా ప్రశాంత్ లను బాధ్యతగా వ్యవహరించి పోలీస్ స్టేషన్లో పుస్తెలతాడుని అప్పగించినందుకు జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్ రామకృష్ణ గౌడ్ అభినందించడం జరిగింది.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి హాజరు**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 8

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం రోజున గాంధీ చౌక్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు కొమరిశెట్టి తిరుపతి హాజరై ఈసందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించే విషయంలో అన్ని వర్గాల ప్రజలకు అభిమానిగా ప్రజల ఆదరణ పొందిన మహా నాయకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ఈ రాష్ట్ర ప్రజలకు ఎన్నికలలో భాగంగా ఇచ్చిన ఆరు



గ్యారెంటీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ రాష్ట్ర అభ్యుదయాన్ని మరింత ముందుకు తీసుకుపోవడానికి ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు .ఇలాంటి జననేత రేవంత్ రెడ్డి మంచి ఆరోగ్యంతో ఉండి ఈ రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేసే మనోధైర్యాన్ని శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారు అందించాలని మనసారా కోరుకుంటూ మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గంభీరావుపేట మండల పక్షాన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఉప అధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి తొ పాటు మాజీ సర్పంచ్ అక్కపెల్లి బాలయ్య మాజీ ఎంపీటీసీ ఇరిగి పరుశరాములు, ఏఎంసీ డైరెక్టర్లు బాలరెడ్డి ప్రభాకర్ రాజనర్సు లింగం పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ శనిగరపు శంకర్, పార్టీ సీనియర్ నాయకులు బంగ్లా రాజుగౌడ్ పంతం సురేష్ దేశెట్టి రాజశేఖర్ లక్ష్మీనారాయణ గౌడ్ మహారాష్ట్ర దేవన్న, ఎల్ల బాలకృష్ణ ఒరగంటి నరసింహులు ఎండి అభిబ్ కాశీ రాములు, టేకుమల్ల ప్రవీణ్ ప్రసాద్ రావు, గంద్యాడపు శంకర్, బంటు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-కాంగ్రెస్ మండల అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి..**

వీణవంక ప్రతినిధి, నవంబర్ 8 ( తెలంగాణ పత్రిక).

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 55వ జన్మదిన వేడుకలు వీణవంక మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పండ్లు పంపిణీ చేసి, బాణా సంచా కాల్చి ఘనంగా జరుపుకున్నారు.అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండి సాహెబ్ హుస్సేన్, కర్ర భగవాన్ రెడ్డి లు మాట్లాడుతూ..... ఒక జెడ్పిటిసి స్థాయి నుంచి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీ, టీపిసిసి అధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్రము లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేసిన రేవంత్ రెడ్డి వారి చేసిన సేవను గుర్తించి కేంద్ర పార్టీ పెద్దలు మల్లికార్జున కార్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మంచి నాయకుడని పేద బడుగు బలహీనవర్గాల సంక్షేమం



కోసం పథకాలు ప్రవేశపెట్టడంలో దిట్ట అని భావించి వారికి ముఖ్యమంత్రి బాధ్యతలు అప్పగించడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో 6 గ్యారంటీలు అమలు కోసం నిరంతరం శ్రమిస్తూ రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ ఒకే నెలలో చేసిన ఘనత ఆయనది వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ సీనియర్ నాయకులు కర్ర భగవాన్ రెడ్డి, గంగాడి రాజిరెడ్డి,వడ్డేపల్లి కొమురయ్య, నల్ల కొండల్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు మేకల ఎల్లారెడ్డి,కురుమిండ్ల తిరుపతయ్య, చిన్నాల అయిలయ్య, పానుగంటి మధుకర్,కర్ర తిరుపతి రెడ్డి,మ్యాక వీరయ్య,ధర్మ కర్త జున్నుతుల మధుకర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఎండీ రషీద్, నాయకులు చదువు జైపాల్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, అడిగోప్పల సంపత్, హరీష్ రెడ్డి, బొంగోని ప్రశాంత్, గ్రామ శాఖ అధ్యక్షులు మంతెన లక్ష్మీనారాయణ, అలేటి శ్రీపాల్ రెడ్డి, జున్నుతుల కోమల్ రెడ్డి, మ్యాడగొని కుమారస్వామి, ఉయ్యాల నాగరాజు,గోటే రాజయ్య, కిరణ్, కర్ర కుమార్ రెడ్డి కట్కూరి ఉపేందర్ రెడ్డి, గాజుల శ్రీనివాస్, సమ్మిరెడ్డి, గెల్లు కొమురయ్య, అందె కుమార్, పర్లపల్లి ప్రసాద్, ఎండి ఎజాజ్ పాషా, మేడగోని శ్రీనివాస్, ఒరేం అఖిల్,ఆవాల రామకృష్ణ,గట్టయ్య, సారయ్య, మోటం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**-పిసిసి అధ్యక్షుడిగా పార్టీ అనేకమైన సేవలు అందించిన గొప్ప నాయకుడు.**

హుజురాబాద్ నవంబర్ 08 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట గాంధీ చౌరస్తా నందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో, మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేస్తూ టపాసులు కాలుస్తూ పండగ వాతావరణం లో ముఖ్యమంత్రి జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పార్లమెంట్ సభ్యుడిగా పిసిసి అధ్యక్షుడిగా పార్టీ అనేకమైన సేవలు చేస్తూ తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి అనేకమైన కృషిచేసి 6 గ్యారంటీలను అమలు



చేయడానికి ఎంతో కృషి చేస్తూ పేద ప్రజల కలను సహకారం చేయడానికి ఇందిరమ్మ ఇళ్లను సహకారం చేయడానికి సోనియమ్మ రాహుల్ గాంధీ చెప్పిన మాటలను నిజం చేయడానికి పనిచేస్తూ ముందుకు సాగుతున్నటువంటి ముఖ్యమంత్రి కి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఇస్తూ రానున్న రోజుల్లో మరింత మహోన్నతమైన స్థాయికి పోవాలని కోరుకుంటూ ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరమనేని పరిసరామారావు, పీసీసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిని రవి,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తోట స్వప్న, సేవా అధ్యక్షులు పవన్, రాజు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాతకాల అనిల్, ఎండి సలీం, మండా అశోక్, పొన్నగంటి రవి, దేశిని శ్రీనివాసు, కుతాడు తిరుపతి, మిడిదొడ్డి శంకర్, తిరుపతి, శ్రీనివాస్, మురళి, ప్రవీణ్, దొడ్డే శ్రీకాంత్ ప్రణయ్, కమలాకర్, ఎన్ ఎస్ సి ఐ వాసాల సుధీర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాగర్, పాతకాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# 16న కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనాలు

**-కార్తీక మాస వనభోజనాలను విజయవంతం చేయాలి**
**-కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని వెంకటరత్నం బాబు**

కోదాడ : నవంబర్08 (తెలంగాణ పత్రిక)

కార్తీక మాస వనభోజనాలు ఆధ్యాత్మికతకు ఐక్యతకు స్నేహభావాలకు ప్రతీకలని కోదాడ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో ఈనెల 16 న ఆదివారం కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కార్తీక మాస వనభోజనాల కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కోదాడ



నియోజకవర్గ వ్యాప్తంగా కమ్మ సహోదరులంతా కార్తీక మాస ఉత్సవాల్లో పాల్గొనాలన్నారు. ఎటువంటి తారతమ్యం లేకుండా నిర్వహించే ఈ వేడుకల్లో కమ్మ సహోదరులంతా పాల్గొని విజయవంతం చేయాలన్నారు.దోరకుంట లోని ఎర్నేని బాబు మామిడి తోటలో ఈనెల 16 ఆదివారం కార్తీక మాస వనభోజనాల సందర్భంగా ఉసిరి చెట్టు పూజలు వనభోజనాలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాకతీయ కమ్మ సంఘం అధ్యక్షులు ఎర్నేని వెంకటరత్నం బాబు, నలజాల శ్రీనివాసరావు, సాదినేని అప్పారావు,ఎస్ హనుమంతరావు, కర్రీ సుబ్బారావు, మందలపు శేషు, ఉప్పుగళ్ల శ్రీను, భాగం కోటయ్య, ముత్తవరపు రామారావు, వేమూరి విద్యాసాగర్, రావెళ్ళ కృష్ణారావు, ముత్తవరపు హరిబాబు, పొందూరి రమేష్, వేమూరి విద్యాసాగర్, చిట్టిబాబు, రాంబాబు,ప్రసాద్, రామ్మోహన్ రావు, తుమ్మలపల్లి భాస్కర్, లింగా జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ డీఎస్పీ రామస్వామి కి నివాళులు అర్పించిన ఎస్సై ఆవుల తిరుపతి..



వీణవంక ప్రతినిధి,నవంబర్ 8(తెలంగాణ పత్రిక ):

వీణవంక మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ డీఎస్పీ గడ్డం రామస్వామి అనారోగ్య కారణాలతో తన తుది శ్వాస విడిశారు.ఇట్టి విషయము తెలిసిన వీణవంక పోలీస్ స్టేషన్ ఎస్సై ఆవుల తిరుపతి,గడ్డం రామస్వామి రిటైర్డ్ డీఎస్పీ స్వగృహం కు వెళ్లి శుక్రవారం ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి, అలాగే వారి కుటుంబ సభ్యులకి సంతాపం తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు



భిక్నూర్, నవంబర్ 08 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, స్థానిక చౌరస్తాలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరారు, ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి బడుగు బలహీన వర్గాలకు, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజమాబాద్ జిల్లా సహకార బ్యాంకు మాజీ చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, దేవాలయ పున: నిర్మాణ కమిటీ అధ్యక్షులు తాటిపాముల లింబాద్రి ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరామ్ వెంకటేష్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తుడుం జీవన్, భిక్నూర్ సొసైటీ అధ్యక్షులు, గంగల భూమయ్య, మహిపాల్ రెడ్డి, నీల అంజయ్య, సిద్ధ రాములు, మల్లికార్జున్, రామచంద్రం,పార్టీ కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



తెలంగాణ పత్రిక నవంబర్ 8 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఇతర నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ..... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన వేగం పెరిగిందన్నారు. ప్రజల అవసరాలకే ప్రాధాన్యత ఇచ్చే విధానంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు, ఖమ్మంతో పాటు జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దర్శించుకున్న యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతరావు

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 8 తెలంగాణ పత్రిక:



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ రుద్రారం గ్రామంలో ఉన్న శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో కార్తికమాస సంకష్టహర చతుర్దశి సందర్భంగా ఘనంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం భక్తులు మహా విశేష పంచామృతాభిషేకం నిర్వహించగా, సిద్ధి గణపతిని సింధూర వర్ణంతో, వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ప్రత్యేక దర్శనానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ శ్రీ హనుమంతరావు విచ్చేసి, సిద్ధి గణపతి స్వామి మరియు శివాలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కార్తీకమాస దీపారాధనలో పాల్గొన్నారు. నిత్య అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది, అర్చకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
GENERAL NEWS

## ఇచ్చోడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యం లో ఎన్ఎస్ఎస్ క్యాంప్ ముగింపు కార్యక్రమం

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-నవంబర్ 08 :-



ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని బోరిగామా మరియు గాంధీనగర్ లో జరుగుతున్న శీతాకాల శిబిరం ఏడు రోజు లు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇచ్చోడ ఎస్ఐ పురుషోత్తం పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వ్యతిరేకత మరియు సైబర్ నేరగాళ్ల గూర్చి జాగ్రత్త ల గూర్చి వివరించారు. విద్యార్థుల సేవా కార్యక్రమాలను ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి శంకర్, ఎన్ ఎస్ ఎస్ జిల్లా కోఆర్డినేటర్ హింగోలి సత్యనారాయణ , ప్రోగ్రాం ఆఫీసర్ ప్రభాకర్ , పాఠశాల హెడ్ మాస్టర్లు , గ్రామ సర్పంచులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 57వ జయంతి సందర్భంగా పఠాన్‌చెరువులో అన్నదాన కార్యక్రమం




పటాన్‌చెరు నియోజకవర్గం నవంబర్ 8 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి 57వ పుట్టినరోజు సందర్భంగా పటాన్‌చెరువు పట్టణంలో భవ్యంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా ఐఎన్‌టియుసీ అధ్యక్షుడు, పటాన్‌చెరువు పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు కోల్కురి నర్సింహారెడ్డి, జిల్లా డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్‌రావు, నాయకుడు నావరి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అతిథులుగా పటాన్‌చెరువు డీఎస్పీ ప్రభాకర్, 112వ డివిజన్ కార్పొరేటర్ పుష్ప నగేష్ హాజరై, కేక్ కటింగ్ చేసి సుమారు 15 వందలమంది పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ు "తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మరింత పురోగతి సాధిస్తుందని విశ్వసిస్తున్నాం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు గాండ్ల శ్రీనివాస్, సంజీవ్ రెడ్డి, మతిన్, అతిక్, విక్రమ్ గౌడ్, మహేందర్ రెడ్డి, ముత్తంగి అశోక్, శ్రీను, రమేష్, సతీష్ తదితర నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



వెల్గటూర్ నవంబర్ 08(తెలంగాణ పత్రిక)

వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల నాయకులతో కలిసి కేక్ కట్ చేసి, పండ్లు పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, కోటిలింగాల ఆలయ కమిటీ అధ్యక్షుడు పూదరి రమేష్, బీసీ సెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డీ, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి గంద్ర శ్రీకాంత్ రావు, ఆలయ కమిటీ ఛైర్మన్ మెరుగు నరేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పోలోజు శ్రీనివాస్, జూపాక ప్రవీణ్, గుమ్ముల వెంకటేష్, లకుమల్ల దేవయ్య, మన్నే జితేందర్, వెలగందుల సంతోష్, వేముల ప్రవీణ్, సంతోష్, హరీష్, ఎనగందుల నరేష్, మేడి మల్లేష్,రాపాక రాయకోటి, ధావుల శశి, కాష శ్రీధర్, కస్తూరి హరి పటేల్ పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

మల్లాపూర్ నవంబర్ 8 (తెలంగాణ పత్రిక)



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మల్లాపూర్ పరిధిలోని గుండంపల్లి, రేగుంట వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసి చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య గారు ప్రారభించారు ఇ కార్యక్రమం లో ఏఎంసి వైస్ చైర్మన్ ఇట్టేడి నారాయణ రెడ్డి, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ మోరపాక శ్రీనివాస్, సొసైటీ కార్యదర్శి పాదం భూమేష్, రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వశాంతి కోసం పాదయాత్ర చేయడం అభినందనీయం

-గూడెం మధుసూదన్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 8 తెలంగాణ పత్రిక

విశ్వశాంతి కోసం వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో పాదయాత్ర చేయడం అభినందనీయమని సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి అన్నారు. వీరశైవ లింగాయత్ సమాజం బీరంగూడ వారి ఆధ్వర్యంలో అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని శంభు లింగేశ్వర దేవాలయం నుండి రుద్రారం గణేష్ గడ్డ సిద్ధి వినాయక



దేవాలయం వరకు శనివారం ఉదయం చేపట్టిన మహా పాదయాత్రను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్చెరు, బీరంగూడ సమాజం ప్రతినిధులు ప్రతి సంవత్సరం విశ్వశాంతి కోసం పాదయాత్రలు చేపట్టడం పట్ల ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవడంతో పాటు మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమాజం ప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కొల్లూరు కేసీఆర్ నగర్ వాసుల ఆత్మీయ సమ్మేళనం

- అభివృద్ధి చిహ్నం కేసీఆర్ ఇళ్లు: హరీష్ రావు

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 8 తెలంగాణ పత్రిక

పటాన్‌చెరు నియోజకవర్గంలోని కొల్లూరు కేసీఆర్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీ వాసుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నిన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇక్కడికి వస్తే కుర్చీలు ఖాళీగా ఉండగా, మన మీటింగ్‌కు మూడు సార్లు కుర్చీలు తెప్పించినా సరిపోవడం లేదు. కొల్లూరు డబుల్ బెడ్‌రూం ఇళ్లకు కేసీఆర్ నగర్ అనే పేరు పెట్టుకోవడం సబబే. ఒక్క పైసా ఖర్చు లేకుండా రూ.40 లక్షల విలువైన ఇళ్లను కేసీఆర్ ఇచ్చి పేదల కలను నిజం చేశారు" అని అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో మాట్లాడుతూ, "మాగంటి గోపీనాథ్ భార్య కన్నీళ్లు పెట్టుకుంటే కాంగ్రెస్ నాయకులు దానినీ రాజకీయం చేస్తున్నారు. భార్య



ఏడిస్తే దానిపై కామెంట్లు చేయడం సిగ్గుచేటు. కాంగ్రెస్ నాయకులకు సిగ్గు లేకుండా డబుల్ బెడ్ రూం కాలనీల్లో ఓట్లు అడగడం దారుణం. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా ప్రలోభాలు చూపిస్తున్నారు" అని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పాలనను తప్పుబడుతూ, "మహాలక్ష్మి, తులం బంగారం, స్కూటీ, పెన్షన్ ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు. బంగారం ఇవ్వలేదు కానీ ధర మాత్రం లక్షన్నర పెంచాడు. రేవంత్ రెడ్డి అభివృద్ధిని చూడలేకపోతే ఆయన అంధుడు లేక పిచ్చోడు అయి ఉంటాడు. అలాంటి వాడిని జూబ్లీహిల్స్ ప్రజలు ఎర్రగడ్డలో చేర్చాలి" అని తీవ్రస్థాయిలో



విమర్శించారు. కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సమాన న్యాయం జరిగిందని, ముస్లింలు అయినా హిందువులు అయినా అందరూ తమవారేనని కేసీఆర్ నమ్మకం అని పేర్కొన్నారు. "ముస్లింలకు సహాయం చేసిన కేసీఆర్‌ను వారు జీవితంలో మరచిపోరు. జూబ్లీహిల్స్ ఓటర్లు కేసీఆర్‌కే ఓటేస్తారని నాకు నమ్మకం ఉంది" అన్నారు. "రాష్ట్రంలో అభివృద్ధి కావాలంటే కారు గుర్తుపై ఓటేయాలి. జూబ్లీహిల్స్‌లో సునీతమ్మను గెలిపిస్తే, కొల్లూరు డబుల్ బెడ్‌రూంల సమస్యలను అసెంబ్లీలో ప్రతిధ్వనింపజేసి పరిష్కరిస్తా" అని హరీష్ రావు హామీ ఇచ్చారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

-నవీన్ యాదవ్ గెలుపు తథ్యం

-రామచంద్రనాయక్ ప్రచారానికి విశేష స్పందన

డోర్నకల్ నవంబర్ 8 (తెలంగాణ పత్రిక)

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం ఖాయమని చిన్న గూడూరు మండలం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పట్ల రవికిరణ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ఓటర్ల విశ్వాసాన్ని గెలుచుకున్నాయని, ఈ ప్రభావం స్పష్టంగా ఓటు బ్యాంక్‌పై కనిపిస్తోందని ఆయన తెలిపారు. ప్రతి కుటుంబాన్ని చేరుతున్న కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని రవికిరణ్ పేర్కొన్నారు. విద్యార్థులు, రైతులు, మహిళలు, వృద్ధులు అందరికీ సహాయం



అందుతున్నందున ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నారని చెప్పారు. బోరబండ ప్రాంతంలో కాంగ్రెస్ ప్రచారానికి ఊపు తెచ్చిన డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ నేతృత్వంలోని బృందం ప్రజల్లో విశేష స్పందనను పొందుతోందని ఆయన అన్నారు. రామచంద్రనాయక్ నాయకత్వం వల్ల బోరబండలో భారీ మెజారిటీ సాధిస్తామనే నమ్మకం తమకుందని రవికిరణ్ తెలిపారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కోరుకుంటున్నారని, నవీన్ యాదవ్ విజయం దానికే ప్రతిబింబమని పట్ల రవికిరణ్ ధీమాగా పేర్కొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

నార్సింగి 08 తెలంగాణ పత్రిక :

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు.సీఎం ఆయురారోగ్యాలతో సుఖసంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు వెళ్తుందని అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడం జరుగుతుందని నినాదాలు చేశారు.రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. సంక్షేమ రంగానికి పెద్దపీట



వేస్తూ ఆరు గ్యారంటీల అమలు కోసం సీఎం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.పదేళ్లుగా దోపిడీకి గురైన తెలంగాణను గాడిలో పెట్టేందుకు రేవంత్ చేస్తున్న పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు నిండు మనసుతో మద్దతు పలుకుతున్నారని చెప్పారు.ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆయన నాయకత్వం యువతకు ప్రేరణగా నిలుస్తోంది అన్నారు.జనహృదయ నేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరుపేదల పక్షపాతి అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకుంటూ మరెన్నో సంక్షేమ ఫలాలు రాష్ట్ర ప్రజలకు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో టిపిసిసి సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు వినోద్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి,ఫిషర్మెన్ అధ్యక్షుడు సుధాకర్, మాజీ టెలికాం బోర్డు మెంబర్ రాజేష్,మాజీ యూత్ పట్టణ అధ్యక్షుడు బాచి స్వామి,నాయకులు ప్రభాకర్,జహీర్,చందు యాదవ్,లక్ష్మి నర్సింలు,కార్యకర్తలు తదితరాలు పాల్గొన్నారు.

# ఐక్యతాస్ఫూర్తిని రగిలించిన గీతం వందేమాతరం..

- విజ్ఞాన్ విజన్ పాఠశాల అకాడమిక్ డీన్ అజహరుద్దీన్

(తెలంగాణ పత్రిక)కూసుమంచి, నవంబర్ 8

భారత స్వాతంత్ర్య ఉద్యమంలో భారతీయులలో ఐక్యత, పోరాట స్ఫూర్తిని రగిలించిన గీతం వందేమాతరం అని విజ్ఞాన్ విజన్ పాఠశాల అకాడమిక్ డీన్ మహ్మద్ అజహరుద్దీన్ అన్నారు. శుక్రవారం వందేమాతరం గీతం రచించి నూటయాభై సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సామూహికంగా వందేమాతరం గీతం ఆలపించి దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా అజహరుద్దీన్ మాట్లాడుతూ..జాతీయగీతం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న ఈ అద్భుతమైన గీతం 150 సంవత్సరాల వేడుకలు 2025 నవంబర్7నుంచి 2026



నవంబర్ 7వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయన్నారు. ఈ సందర్భంగా వందేమాతరం గీతానికి సంబంధించిన ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయగీతం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. 1875 నవంబర్ 7న అక్షయ నవమి పర్వదినం సందర్భంగా ఈ గీతాన్ని రచించినట్లు చరిత్ర చెబుతుందన్నారు. ఆయన నవల 'ఆనందమఠ్'లో మొదటగా ఈ గీతం వెలుగు చూసిందని, ఈ నవల అప్పట్లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చింది. భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్.. వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా సమాన గౌరవం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు గౌరవ ప్రతిష్టలు పెంచే విధంగా విధుల నిర్వహణ చేపట్టాలి

-మండల పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు.
-విపిఓ విధానాన్ని అమలు చేసి సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలి.
-పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు సక్రమంగా జరగాలి.
-బాధితుల ఫిర్యాదులను పరిష్కరించే దిశగా కృషి చేయాలి
-విధులలో నిజాయితీ, క్రమశిక్షణ తప్పనిసరి.
-నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలి.
-మండలంలో సిసిటివి కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి.
-తాంసి పోలీస్ స్టేషన్ పరిశీలన.
-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్





బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-నవంబర్ 08 :-
వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరును పరిశీలించడానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఈరోజు తాంసి పోలీస్ స్టేషన్ను సందర్శించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారిని పూల మొక్కతో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, మరియు రూరల్ సీఐ కె ఫణిధర్, తాంసి ఎస్ఐ జీవన్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. మొదటగా సిబ్బంది ఏర్పాటుచేసిన గౌరవ వందనాన్ని స్వీకరించిన జిల్లా ఎస్పీ, పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి పరిశు భ్రతపై ప్రశంసించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా సిబ్బందిని కేటాయించి, పోలీసు గౌరవ ప్రతిష్టలు పెంచే విధంగా విధుల నిర్వహణ చేపట్టాలన్నారు. సమాజంలో నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ ఉండాలని, అమాయకులను, బాధితులను మోసం చేసే మోసగాళ్ల పై చట్టపరంగా చర్యలను తీసుకోవాలని సూచించారు. పోలీసు గౌరవానికి భంగం కలిగించే వారిని, విధులకు ఆటంకపరచిన వారిని ఉపేక్షించరాదని తెలియజేశారు. మండలంలో ప్రతి ఒక్క గ్రామానికి విపిఓ ని కేటాయించి వీలైనంత సార్లు సందర్శిస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని ఆ సాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాహన ప్రమాదాలు జరగకుండా రోడ్డుపై సాయంత్రం సమయాలలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా పర్యవేక్షించాలన్నారు. మండలంలో ఎలాంటి గంజాయి, గుడుంబా, మాదకద్రవ్యాలు సేవించడం, రవాణా, పండించడం, వ్యాపారం లాంటివి జరగకుండా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాల నిర్వహించే నేరస్తులపై కేసులు నమోదు చేస్తూ ఉండాలని తెలిపారు. మండలంలో నేరాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలని సైబర్ క్రైమ్, మహిళల పట్ల జరుగు నేరాలు, బాలికల పట్ల జరుగు నేరాలపై, బాల్య వివాహాలు జరగకుండా చైతన్య పరచాలని సూచించారు. యువతకు భవిష్యత్తుపై మరియు వారి బాధ్యతలను తెలిసే విధంగా చైతన్య పరచాలన్నారు. గ్రామంలో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తూ, గ్రామస్తులకు సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యత పై తెలియజేయాలన్నారు. రికార్డులను పరిశీలించి ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలన్నారు, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను దర్యాప్తు పూర్తి చేసి కోర్టు నందు చార్జి షీటు దాఖలు చేయాలని తెలియజేశారు. రిసెప్షన్, బ్లూ కోర్ట్ ,డయల్ హండ్రెడ్, సిడిఓ, వర్టికల్స్ నిర్వహించే సిబ్బంది విధులను ప్రతివారం క్రమం తప్పకుండా పర్యవేక్షించాలన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో సిబ్బంది సమక్షంలో అధికారులందరూ మొక్కలు నాటి పచ్చదనం పై దృష్టి సారించాలన్నారు. ప్రతి ఒక్క సిబ్బంది కి కేటాయించిన పోలీసు ఆర్టికల్స్ మరియు సామాగ్రిని పరిశీలించి సర్వీసును సక్రమంగా నిర్వహించాలని ఎలాంటి రిమార్కులు లేకుండా ఉండాలని తెలిపారు. ప్రతి శనివారం పోలీస్ పరేడ్ నిర్వహిస్తూ ఉండాలని, పరేడ్ వల్ల శారీరక మానసిక దృఢత్వం లభిస్తాయి అని, పోలీసు గౌరవం పరేడ్ వల్ల లభిస్తుందని తెలిపారు. లాఠీ పరేడ్ నిర్వహించి, అత్యవసర పరిస్థితులలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు సిబ్బంది తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణను పరిశీలించారు. విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు రివార్డులు, ప్రశంసాపత్రాలను అందజేసి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి రూరల్ సీఐ కె ఫణిందర్ తాంసి ఎస్ఐ ఎస్ జీవన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆర్థికంగా ఆదుకోవాలి

-సింగిల్ విండో చైర్మన్ జాబోరె పెంటయ్య

వాంకిడి, నవంబర్ 08 (తెలంగాణ పత్రిక):-
అకాల వర్షాల వల్ల రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జాబోరె పెంటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన శనివారం విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ... వాంకిడి మండలంలో ఈ ఏడాది వరుస వర్షాలతో పంటలు పూర్తిగా నష్టపోవడంతో రైతులు అప్పుల్లో కూరుకుపోయారని తెలిపారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎకరానికి ?10,000 ఆర్థిక సాయం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.



అధిక వర్షపాతం కారణంగా పత్తి దిగుబడి గణనీయంగా తగ్గి, సాధారణంగా ప్రతి ఏడాది 10%-%15 క్వింటాళ్లు వచ్చే చోట ఈసారి కేవలం 2%-%3 క్వింటాళ్లు కూడా దిగుబడి రావడం గగనం లా మారిందని వివరించారు. సీసీఐ అధికారులు తేమ పేరుతో పత్తి కొనుగోలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికే నష్టపోయిన రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని, ఇలాంటి సమయంలో సహాయం చేయడం ప్రభుత్వాల బాధ్యతగా పేర్కొన్నారు. సీసీఐ అధికారులు ఎకరానికి కేవలం 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు చేయడం అన్యాయమని రైతుల పత్తిని ఎలాంటి నియమ నిబంధనలు ప్రేమతో సంబంధం లేకుండా పూర్తిగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ, లేని పక్షంలో రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# ఘనంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-నవంబర్ 08 :-
కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని నిలబెట్టి, కార్యకర్తల్లో ధైర్యాన్ని కూడగట్టి, చైతన్యాన్ని నింపి, అధికారంలోకి తీసుకువచ్చి ముఖ్యమంత్రిగా జనరంజక పాలన అందిస్తున్న సంక్షేమ సారధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు బోథ్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు బోథ్ మండలం లోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం రోజునా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు జరిపి కాంగ్రెస్ నాయకులు రైతులతో కలిసి సామూహిక భోజనాలు చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ముఖ్యమంత్రిగా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని కులగణన,



ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42% రిజర్వేషన్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, రుణమాఫీ, సోలార్ విద్యుత్తు, పొలం బాట లాంటి మెజారిటీ ప్రజల అవసరాలు తీరుస్తూ కాంగ్రెస్ పార్టీని, ప్రజా పాలన ముందుకు తీసుకు వెళ్తున్న నాయకుడిగా రేవంత్ రెడ్డి తెలంగాణలో గుర్తింపు తెచ్చుకున్నారని, సంక్షేమ పథకాలను గుర్తించిన ప్రజలు మరో 10 సంవత్సరాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, వైస్ చైర్మన్ ఆడే వసంత్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ ఎంపిటిసి చట్ల ఉమేష్, కురుమే మహేందర్,గాజుల పోతన్న, పాల శంకర్, రాజు రెడ్డి, మెరుగు విశాల్ దాస్,అలపాటి అచ్యుతానంద రెడ్డి ,అనిల్ అప్ప, గడ్డల నారాయణ, సుద్దుల స్వామి, మందుల రమేష్, కౌసర్, రవినాయుడు, వోటర్ కార్ రాజశేఖర్, కురుమే గంగారాం, అత్రం సుశీల, రూపేష్ జాదవ్, అన్నమయ్య, కనక యాదవరావు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# తపస్ ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక వనభోజనాలు

మల్లాపూర్ నవంబర్ 8 (తెలంగాణ పత్రిక)
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మెట్పల్లి డివిజన్ స్థాయి ఉపాధ్యాయ సమ్మేళనం మరియు కార్తీక వనభోజన కార్యక్రమాలు శ్రీ స్వయంభు రామలింగేశ్వర స్వామి ఆలయం వాల్గొండాలో ఘనంగా నిర్వహించడం జరిగింది.. సనాతన సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ( TPUS ) ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర బాద్యులు వొడ్నాల రాజశేఖర్ తెలిపారు... భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను మరింతగా పెంపొందించేలా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా అధ్యక్షులు శ్రీ బోనగిరి దేవయ్య తెలియజేశారు... కార్యక్రమంలో జిల్లా భాద్యులు మహిపాల్ రెడ్డి మరియు రాగల మహేష్ మహిళా కార్యదర్శి భాగ్యలక్ష్మి మెట్పల్లి మల్లాపూర్



వీరపట్నం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరసింహ చారి మహేష్ కుమార్, జీవన్ రాజు భరత్ శ్రీధర్ వివిధ మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎల్బాక లో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన




వీణవంక ప్రతినిధి,నవంబర్ 8( తెలంగాణ పత్రిక):
వీణవంక మండలంలోని ఎలుబాక గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ ఊట్ల దేవయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. లయన్స్ క్లబ్ కరీంనగర్, గోల్డెన్ శాతవాహన, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ సిటీ స్కాన్ దయాగ్నస్టిక్ కరీంనగర్ వారి సహకారంతో శనివారం ఎలుబాక గ్రామంలో సుమారు 150 మందికి దయాబెటిస్, రక్తపోటు పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మితాహారం తినాలని, ఆకుకూరలు, కూరగాయల భోజనం చేయాలని, మద్యం సేవించరాదని, ప్రతీ రోజు యోగా, వ్యాయామం చేయాలని సూచించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తక్కువ ధరలో ఆరోగ్య పరీక్షలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎన్.గిరిధర్రావు, కార్యదర్శి నర్సింహరెడ్డి, కో ఆర్డినేటర్ ఎం.శంకర్, ఉపాధ్యక్షులు రాములు, డైరెక్టర్లు గంగాధర్, వెంకటస్వామి, వెంకటస్వామి, డయాగ్నటిక్ సెంటర్ ల్యాట్ నిర్వాహకులు వినయ్, రవి, జిల్లా మాజీ రైతుబంధు సభ్యులు ముత్యాల శంకర్యాదవ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు యం. భూమయ్య, మాజీ ఉపసర్పంచ్ రాజారాం, మాజీ సర్పంచ్ మాడ మధుసూదన్రెడ్డి, మాజీ వార్డు సభ్యులు కొయ్యడ జాన్, కాశి పాక లూక, తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండుగ లింగమయ్య దేవాలయం ప్రారంభోత్సవం



కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 8:
కోటగిరి మండలంలోని లింగాపూర్ గ్రామ శివారులోని అడికేష్ లింగమయ్య దేవాలయం పునర్నిర్మాణం ఘట్టం దిగ్విజంతగా పూర్తి కావడంతో శనివారం నాడు దేవాలయాన్ని ప్రారంభించారు. ఈ దేవాలయ నిర్మాణం 3.5 కోట్ల రూపాయల నిధులతో అడ్కస్ పల్లి గ్రామానికి చెందిన ముమ్ములనేని రాజశేఖర్ గుడిని కట్టించారు. శనివారం నాడు ఆలయంలో ముందుగా ఉదయం ఆలయ దాత ఆలయ చైర్మన్ మమ్మలనేని రాజశేఖర్ దంపతులు గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. శివానంద శివాచార్య తమ్లూర్ మహారాజ్ చేతుల మీదుగా యాగశాల ప్రవేశం అగ్ని ప్రతిష్టణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన భక్తులకు ఉద్దేశించి ప్రవచనాలు తెలియజేశారు. మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లింగామయ్య దేవాలయ కమిటీ సభ్యులు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ గంకటి శుక్లవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు




జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 8(తెలంగాణ పత్రిక):
జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ గంకటి శుక్లవర్ధన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో అల్ ఇండియా బంజారా సేవ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కాంగ్రెస్ నాయకులు పవార్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది ఆసుపత్రిలోని రోగులకు పల్లవి స్కూల్ డైరెక్టర్ గంకటి శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా పండ్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో ఇలాంటి రోజులు తన జీవితంలో మరిన్ని జరుపుకుంటూ జీవితంలో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో జగో తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ పగిడిమర్రి రాములు నేత సీనియర్ నాయకులు లకుమాల జనార్దన్ తెలంగాణ రాష్ట్ర మీసేవ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ మొయిన్ నియోజకవర్గ ఐఎన్టీయూసీ(ఎఫ్) అధ్యక్షుడు బ్యాగారి రాజ్ కుమార్ మాజి కౌన్సిలర్ మొహమ్మద్ ఇనాయత్ అలీ మాజి సర్పంచ్ తుంకుంట రాజు నాయకులు బాల్ రాజ్ జయరాజ్ వసంత్ హెూతి బి మొయిజ్ లష్కరి తయ్యబ్ అలీ అబ్దుల్లా సిద్దిఖీ సాయి ప్రసాద్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశిన

-సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్ గిరిధర్ రెడ్డి



జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 8(తెలంగాణ పత్రిక)

మీరు నిండునూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండి ప్రజా జీవితంలో మరెన్నో విజయాలు సాధించాలని హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## గాయత్రి దివ్యాంగుల కేంద్రంలో వీల్‌చైర్ల పంపిణీ



(తెలంగాణ పత్రిక నవంబర్ 8 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం, సహకార్ నగర్:గాయత్రి మానసిక దివ్యాంగుల ప్రత్యేక శిక్షణ పునరావాస కేంద్రంలో మానసిక దివ్యాంగులైన పిల్లలకు వీల్‌చైర్లను పంపిణీ చేశారు. హైదరాబాద్ వాసులైన సందీప్, ఐశ్వర్య, రాఘవ తరపున వారి టీం సభ్యుడు శశికాంత్ పిల్లలకు వీల్‌చైర్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా సంస్థకు తమ వంతు సహాయం అందిస్తామని తెలిపారు. వారికి, వారి టీంకు సంస్థ స్థాపకులు చట్టు నందిని కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సంస్థ యాజమాన్య సభ్యులు ఆర్.సైదులు, పి.మంజుల, నాగయ్య, డి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసిన పొన్నం



కరీంనగర్ తెలంగాణ పత్రిక నవంబర్ 8:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమం లో పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ డైరెక్టర్లు కరీంనగర్ మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

యాచారం నవంబర్ 08 (తెలంగాణ పత్రిక):-



ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన యాచారం మండలంలోని మాల్ గ్రామపంచాయతీ పరిధిలో జరిగింది.కుటుంబ సభ్యుల ఫిర్యాదు ప్రకారం మద్రిగూడెం మండలం అజిలాపురం గ్రామానికి మాదగాని వెంకటేష్ (40) నవంబర్ 07 వ తేదీన మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో మాల్ గ్రామంలో ఇంటి నిర్మాణం పనులలో భాగంగా ఇంటి మీదకి వెళ్లి నీళ్లు కొడుతుండగా ప్రమాదవశాత్తు ప్రక్కనే ఉన్న 11 కేవీ విద్యుత్తు తీగ తగిలి షాక్ కు గురై మృతి చెందాడు.మృతుడి భార్య మాదగాని లక్ష్మిదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నామని సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపారు.ఇంటికి పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యులంతా రోధిస్తున్నారు.

# అడిషనల్ కలెక్టర్ ఇంట్లో పనులు కేజీబీవీ లో జీతాలు

-ప్రభుత్వం కోట్లు వెచ్చిస్తే... కొందరు మాత్రం సొంత పనులకు మలుస్తారా?
-రెండు నెలలుగా సాగుతున్న వింత వ్యవహారం
-పట్టించుకోని ఉన్నతాధికారులు ౹ ప్రజల ఆవేదన పెరుగుతోంది

డోర్నకల్ నవంబర్ 8 (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బాలికల విద్యాభివృద్ధి కోసం కోట్ల రూపాయలు కేటాయిస్తుంటే, ఆ నిధులు వాస్తవ ప్రయోజనాలకు ఉపయోగపడుతున్నాయా అన్న సందేహం చిన్నగూడూరులో ముదురుతోంది. కేజీబీవీ పాఠశాలలో పని చేయాల్సిన సిబ్బంది పేరుతో జీతాలు కడుతున్నా, వారు మాత్రం అడిషనల్ కలెక్టర్ ఇంట్లో పనులు చేసుకుంటూ ఉన్నారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం విద్య కోసం కోట్లు వెచ్చిస్తే ఇక్కడ మాత్రం ఇంటి పనులే విద్యా ఉద్యోగాలుగా మారిపోయాయా..? అంటూ ప్రజలు మండిపడుతున్నారు. తోటీ వర్కర్లు అన్ని పనులు చూసుకుంటూ ఇబ్బందులు పడుతున్నారని తెలుస్తోంది. ప్రభుత్వం విద్య కోసం డబ్బులు ఇస్తుంది ఇంటి పనుల కోసం కాదు..! చిన్నగూడూరు ప్రజలు గళమెత్తుతున్నారు ఒక చిన్న ఉద్యోగి ఇలాంటి తప్పు చేసి ఉంటే ఇప్పటికి సస్పెన్షన్ వచ్చేది. కానీ పెద్ద అధికారులకైతే నిబంధనలు వేరేలా ఉంటాయా?" అని ప్రశ్నిస్తున్నారు. అనేక వార్తా కథనాల పై స్పందన లేదు ౹ డీఈఓ ఫోన్ లిఫ్ట్ చేయలేదు ఈ ఘటన పై అనేక వార్తాపత్రికలు ప్రచురించబడిన తర్వాత, జిల్లా విద్యాధికారి (డీఈఓ) నుండి వివరణ కోరగా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం మరింత అనుమానాలు రేకెత్తించింది.అధికారులే స్పందించకపోతే న్యాయం ఎక్కడ దొరుకుతుంది?" అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశీలన చేసే అధికారుల




కళ్లకు కనిపించలేదా? జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, అలాగే వివిధ శాఖల అధికారులు నిత్యం పాఠశాలను పరిశీలించడానికి వస్తున్నారు. అయితే ప్రజలు ఇప్పుడు పెద్ద ప్రశ్న వేస్తున్నారు వారికి ఈ వ్యవహారం కనిపించలేదా? పరిశీలించిన వారు ఆ అటెండెన్స్ రిజిస్టర్ చూడలేదా? ఈ ప్రశ్నే ఇప్పుడు మండలంలో చర్చనీయాంశంగా మారింది. ప్రజలు అంటున్నారు ఒక పాఠశాల ఆఫీస్ రిజిస్టర్‌నే ఎవరూ గమనించకపోతే, పరిశీలనలు ఎందుకు?" హెడ్ కుక్‌ని అడిషనల్ కలెక్టర్ ఇంటికి ఎవరు పంపించారు.? ఆమె పాఠశాల సిబ్బంది కింద పని చేయాల్సిన వారు. అయితే ఆ హెడ్ కుక్‌ని అధికారుల ఇంటికి ఎవరు పంపారు? దీనికి బాధ్యత ఎవరిది?" జిల్లా చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసు (జి సి డి ఓ) పరిధిలో ఉన్న ఈ వ్యవహారం ఏ విధంగా ఆమోదం పొందిందనే ప్రశ్న ఇప్పుడు మండలంలో హాట్ టాపిక్‌గా మారింది. పాఠశాల అకౌంటెంట్ పాత్రపై ప్రశ్నలు హెడ్ కుక్ రెండు నెలలుగా పాఠశాలకు రాకున్నా జీతాలు మాత్రం పక్కాగా జమవుతున్నాయి.! అయితే ఆ జీతం ఎవరు బిల్లులు సిద్ధం చేశారు? అకౌంటెంట్‌కి దీని గురించి తెలియదా? సిబ్బంది గైర్హాజరు అయినా వేతనం కట్టడం అంటే ఏ విధంగా ఆర్థిక నియమాలకు విరుద్ధం కాదా?" అని ప్రజలు అడుగుతున్నారు. జి సి డి ఓ ఇన్స్పెక్షన్ చేసినప్పుడూ ఎందుకు కనిపించలేదు? జి సి డి ఓ పాఠశాలను అనేక సార్లు ఇన్స్పెక్షన్ చేసినప్పటికీ ఈ వ్యవహారం బయటపడలేదు. "ఇన్స్పెక్షన్ అంటే కేవలం సంతకం






పెట్టడానికేనా? రిజిస్టర్‌లో పేర్లు, హాజరు ఎవరూ చెక్ చేయరా?" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల అభిప్రాయం ప్రకారం ౹ "ఇది కేవలం నిర్లక్ష్యం కాదు, నిధుల దుర్వినియోగానికి స్పష్టమైన ఉదాహరణ. ఐఏఎస్ అధికారులే తప్పు చేస్తే చెప్పేవారు ఎవరు? ఐఏఎస్ అధికారులే తప్పు చేస్తే చెప్పేవారు ఎవరు? ఈ దేశంలో న్యాయం పెద్దలకేనా?" అంటూ ప్రజలు వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తున్నారు. స్థానికులు సమగ్ర విచారణ జరిపి, కేజీబీవీ నిధుల దుర్వినియోగంపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. "ఇలా కొనసాగితే కేజీబీవీ పేరు మాత్రమే మిగులుతుంది, విద్యా వ్యవస్థ విలువ పోతుంది" అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్ఎఫ్ఐ మానుకోట జిల్లా కార్యదర్శి పట్ల మధు గళం. "విద్యా నిధుల దుర్వినియోగం అంటే ప్రజల విశ్వాసానికి ద్రోహం అని ఎస్ఎఫ్ఐ మానుకోట జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ "కేజీబీవీ పాఠశాలల్లో విద్యార్థుల భవిష్యత్తు దాగి ఉంది. ఆ పాఠశాల నిధులను ఇలాగ దుర్వినియోగం చేయడం మామూలు విషయం కాదు.ఇది ప్రజల నమ్మకానికి ద్రోహం. తక్షణంగా కలెక్టర్ దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఒక సాధారణ ఉద్యోగి తప్పు చేసినా సస్పెన్షన్ కానీ పెద్ద అధికారులు తప్పు చేసినా మౌనం ఇది విద్యా వ్యవస్థను దెబ్బతీస్తుంది" అని ఎస్ఎఫ్ఐ మానుకోట జిల్లా కార్యదర్శి పట్ల మధు హెచ్చరించారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

భీమదేవరపల్లి మండల ప్రతినిధి నవంబర్ 8 (తెలంగాణ పత్రిక)

ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద తెలంగాణ రాష్ట్ర గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకుని భీమదేవరపల్లి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్ గారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి జన్మదిన కార్యక్రమాన్ని ఘనంగా చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కొత్తకొండ దేవస్థాన చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా , భీమదేవరపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప , ఎలుకతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్



గణబోయిన కొమురయ్య , బీసీ సెల్ అధ్యక్షులు పొన్నాల మురళి గారు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జల రమేష్ గారు సీనియర్ కాంగ్రెస్ నాయకులు:- ఉరడి జయపాల్ రెడ్డి కొడకండ్ల సుదర్శన్ రెడ్డి , జైపాల్ రెడ్డి , చిట్యాల రామచంద్రం , గట్టు ప్రభాకర్ గారు, బొల్లంపల్లి షద్రక్ ,గోపాల్ రావు మండల మహేందర్ , భాస్కర్ భాష , బాబు , సతీష్ , యువజన కాంగ్రెస్ నాయకులు :- హుస్నాబాద్ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ బొల్లంపల్లి రాజు , మండల వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ , నితిన్, , సుశాంత్ ,చందు, దిలీప్ , తదితరులు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# శంభునికుంటను కబ్జాదారుల నుండి కాపాడాలి

- సిపిఎం నాయకులు నర్సింహారెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 8 తెలంగాణ పత్రిక

అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడలో ఉన్న శంభునికుంటను కబ్జాదారుల నుండి కాపాడి, ప్రజలందరికీ ఉపయోగపడేలా సుందరీకరించాల్సిన అవసరం ఉందని సిపిఎం సీనియర్ నాయకుడు నర్సింహారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన పార్టీ నాయకులతో కలిసి కుంటను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీరంగూడ, జయలక్ష్మినగర్, సాయి కాలనీ వంటి అనేక కాలనీలు ఈ కుంట పరిసరాల్లో ఉన్నాయని తెలిపారు. కుంట ఇరువైపులా రోడ్డు ఉన్నప్పటికీ, అక్కడ చెత్త, పిచ్చిమొక్కలు, డ్రైనేజీ నీరు నిల్వ ఉండటంతో దుర్వాసనతో ప్రజలు ముక్కు మూసుకుని వెళ్లే




పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కుంటలో కుళ్లిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, నిల్వ నీటి కారణంగా దోమల పెరుగుదల అధికమై, పరిసర ప్రజలు మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు. భారీ వర్షాలు కురిస్తే కాలనీలు మునిగిపోతున్నాయని, కుంటలోకి మరియు బయటికి నీరు వెళ్లే కాలువలు కబ్జా అయ్యాయని వెల్లడించారు. ఇప్పటికే చెరువు సగభాగం ఆక్రమించబడిందని, మిగిలిన చెరువును అయినా కాపాడి ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లేందుకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ జరుగుతుందని, అందులో ప్రజలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి, జిల్లా కమిటీ సభ్యురాలు నాయిని లలిత, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సునీత, పార్టీ సభ్యులు ఎం. శ్రీనివాస్రెడ్డి, బి. అర్జున్, బివిఆర్‌కే రాజు, వెంకటేశ్వరరావు, నరేంద్ర, హెచ్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ గిరి ప్రసాద్ ఆకస్మిక మరణం

-పటాన్‌చెరు జర్నలిస్టుల్లో తీవ్ర దిగ్భ్రాంతి - కన్నీరు మున్నీరు అయిన మీడియా వర్గాలు

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 8 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలో సీనియర్ జర్నలిస్ట్, హెచ్‌ఎంటీవీ రిపోర్టర్ గిరి ప్రసాద్ గుండెపోటుతో ఈరోజు తెల్లవారుజామున మృతి చెందారు. కర్నూలుకు చెందిన ఆయన గత 25 సంవత్సరాలుగా పటాన్‌చెరు నియోజకవర్గంలో జర్నలిస్టుగా సేవలందిస్తూ, స్థానిక ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి విశ్వసనీయతను సంపాదించారు. ఇటీవలే ఆయన తల్లి మరణించగా, ఆ మరణానికి 20 రోజులు కూడా పూర్తికాకముందే గిరి ప్రసాద్ కన్నుమూయడం జర్నలిస్టు వర్గాలను తీవ్రంగా కలచివేసింది. తల్లి మరణం తరువాత తీవ్ర మనోవేదనలో ఉన్న ఆయన



నిద్రలోనే గుండెపోటుతో మృతి చెందినట్లు సమాచారం. ఉదయం సహచరులు తలుపు తట్టినా స్పందన రాకపోవడంతో తలుపు తెరిచి చూడగా ఆయన విగతజీవిగా కనిపించారు. గిరి ప్రసాద్ ఆకస్మిక మరణం పటాన్‌చెరు మీడియా వర్గాలను శోకసంద్రంలో ముంచేసింది. పలువురు జర్నలిస్టులు కన్నీరు మున్నీరు అయ్యారు. ఆయన మరణం జర్నలిస్టులకు తీరని లోటని, ఆయన నిబద్ధత, సేవా భావం ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని సహచరులు పేర్కొన్నారు. తన స్వగ్రామమైన కర్నూలుకు గిరి ప్రసాద్ భౌతిక కాయాన్ని తరలిస్తున్నారు. రేపు ఉదయం తెల్లవారుజామున అక్కడే అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన మహిళలు, పిల్లలకు చేరేలా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో కృషి చేయాలి

-జిల్లా కలెక్టర్‌డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా నవంబర్ 8 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా కలెక్టరేట్లో శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి మహిళా శిశు సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ , డి ఆర్ డి ఓ, క్రీడల, సంక్షేమ శాఖలు, శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మహిళా శిశు దివ్యాంగుల వయవృద్ధుల సంక్షేమ , శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాలు, గర్భిణులకు బాలింతలకు అందుతున్న సేవలు, మిషన్ వాత్సల్య, శిశు సంరక్షణ కేంద్రాలు, బాల్యవివాహాల నిర్మూలన, పోషన్ అభియాన్, బేటి బచావో బేటి పడావో, చైల్డ్ హెల్ప్ లైన్, అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవసేవలు వంటి కార్యక్రమాలు అమలును కలెక్టర్ సమీక్షించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణాలపై దృష్టి సారించాలని, మొదటి ప్రాధాన్యత తీసుకున్న భవన నిర్మాణాలను వెంటనే పూర్తి



చేయాలన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమం కింద 2025 -26 కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలలో గీజర్లు ఏర్పాటు చేయాలన్నారు. మహిళ, శిశు సంక్షేమ, యువజన క్రీడల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మూడు నెలలపాటు కబడ్డీ ఖోఖో, వాలీబాల్ క్రీడలను 20 పాఠశాలల్లో నిర్వహించాలని, వాటి నిర్వహణకు అవసరమగు క్రీడా సామాగ్రి ఏర్పాటు చేయాలన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా వంద మంది కేజీబీవీ విద్యార్థులను నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ కు తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. బాల, బాలికల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న 100 గ్రామాల్లో నిష్పత్తి సూచించే బోర్డులను గ్రామపంచాయతీలలో ప్రదర్శించుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అడ్వెంచర్ ఆక్టివిటీస్ లో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థులను పాకాల, బటర్ఫ్లై పార్కు తీసుకెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో కనీస వసతులైన తాగునీరు, టాయిలెట్ డిసెంబర్ 15 నాటికి అందుబాటులోకి తీసుకోరావాలని సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు నశా ముక్త్ భారత అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, సంబంధిత శాఖల అధికారులతో కలిసి అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ, ఇంఛార్జి డిఆర్డీఓ రామిరెడ్డి, జిడబ్ల్యూ ఓ రాజమణి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా పంచాయితీ రాజ్ అధికారి ఇజ్జగిరి, జిల్లా బిసి, ఎస్సి, ఎస్టీ సంక్షేమ అధికారులు పుష్పలత, జిల్లా క్రీడల అధికారి అనిల్ భాగ్యలక్ష్మి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సౌజన్య సిడిపిఓ లు మధురిమ, విద్య, సఖి, చైల్డ్ హెల్ప్లైన్, పోషన్ అభియాన్, డిహెచ్ఈడబ్లు సమన్వయకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 46 మైసమ్మ ఆలయాలను కూల్చివేస్తారా?

-రోడ్డుకు అడ్డంగా ఉన్న మసీదులను ఎందుకు వదిలేశారు?
-హిందూ ఆలయాలంటే అంత చులకనా?....ఎంత ధైర్యం?
-48 గంటలు టైమిస్తున్నా.....
-కూల్చివేసిన మైసమ్మ ఆలయాలను ఆలోపు కట్టించాలి
-లేదా రోడ్డుకు అడ్డంగా ఉన్న మసీదులను కూడా కూల్చివేయాల్సిందే
-లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు తప్పవు
-జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలైపోగానే నేనే గోదావరిఖని వస్తా.... మీ సంగతి తేలుస్తా
-ఆలయాలను కట్టించకపోతే రోడ్డుకు అడ్డంగా ఉన్న మసీదులన్నింటినీ కూల్చివేయిస్తా....
-కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పెద్దపల్లి అధికారులకు హెచ్చరిక
-పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీహర్ష, రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ లకు ఫోన్
-అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం
-తదుపరి కార్యాచరణపై పార్టీ నాయకులతో చర్చలు జరుపుతున్న కేంద్ర మంత్రి

కరీంనగర్ తెలంగాణ పత్రిక నవంబర్ 8:



గోదావరిఖనిలో 46 దారి మైసమ్మ ఆలయాలను అధికారులు కూల్చివేయడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుకు అడ్డుగా ఉన్నాయనే కారణంతో ఆలయాలను కూల్చివేసిన అధికారులు మసీదులను ఎందుకు కూల్చలేదని ప్రశ్నించారు. హైదరాబాద్ నుండి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీలకు ఫోన్ చేసిన బండి సంజయ్ ఆలయాలను కూల్చివేయడంపై మండిపడ్డారు. రోడ్డుకు అడ్డంగా ఉన్నాయని విస్తరణలో భాగంగా కూల్చివేశామంటూ అధికారులు చెప్పడంతో "రోడ్డుకు అడ్డంగా మసీదులు కూడా ఉన్నాయి కదా? మరి వాటిని ఎందుకు కూల్చివేయలేదు"అని ప్రశ్నించారు. దీనిపై అధికారులు నీళ్లు నమలడంతో "ఏం తమాషా చేస్తున్నారా? ఎవరి మెప్పు కోసం మూకుమ్మడిగా మైసమ్మ ఆలయాలను కూల్చివేశారు? ఆటోడ్రైవర్ల అడ్డాల దగ్గర ప్రతిరోజు మైసమ్మ ఆలయం వద్ద మొక్కుకుంటారు. భక్తులు నిత్యం దర్శించుకుంటారు. రోడ్డుకు అడ్డంగా ఉన్నాయనే నెపంతో ఇష్టమొచ్చినట్లు కూల్చివేస్తారా? భక్తుల మనోభావాలు పట్టవా? పోనీ అదే రోడ్డుకు అడ్డంగా అక్కడ మసీదులు కూడా ఉన్నాయి కదా? మరి వాటినెందుకు కూల్చివేయలేదు? హిందువులంటే అంత చులకనా?" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. "మీకు 48 గంటలు టైమిస్తున్నా. కూల్చివేసిన దారి మైసమ్మ ఆలయాలన్నింటినీ ఆలోపు పునరుద్ధరించాలి. లేకపోతే దారికి అడ్డంగా ఉన్న మసీదులన్నింటినీ కూల్చివేయాలి. లేనిపక్షంలో నేను గోదావరికి వస్తా. దగ్గరుండి మసీదులన్నింటినీ కూల్చివేయిస్తా. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్ అయిన వెంటనే గోదావరిఖని వస్తా. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోసహా అధికారులందరినీ ప్రజల మందు నిలబెడతా. జరగబోయే పరిణామాలకు అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది."అని హెచ్చరించారు. అనంతరం తదుపరి కార్యాచరణపై పెద్దపల్లి జిల్లా నేతలతోపాటు పార్టీ రాష్ట్ర నాయకులతో చర్చలు జరుపుతున్నారు.

# సంగం భీమేలింగేశ్వర అభివృద్ధికి రెండు కోట్ల రూపాయలు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని నిరసన

-బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబర్ 8.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి మూసి అభివృద్ధి, బ్రిడ్జి నిర్మాణం, భీమలింగేశ్వర అభివృద్ధికి రెండు కోట్ల రూపాయలు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని . నిరసన కార్యక్రమం చేపట్టిన మండల అధ్యక్షులు శ్రీ బోళ్ల సుదర్శన్ సమక్షంలో భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ ఆధ్వర్యంలో గత ఏడాది సీఎం రేవంత్ రెడ్డి తన పుట్టినరోజు పురస్కరించుకొని మూసీ నది ఒడ్డున ఉన్న భీమలింగేశ్వర స్వామిని దర్శించుకుని భీమలింగేశ్వర స్వామి అభివృద్ధికి, మూసి ప్రక్షాళకు, మూసి వంతెన ఎత్తు పెంచుట గురించి హామీ ఇచ్చి ఇప్పటివరకు సంవత్సరం గడిచిన ఎలాంటి పనులు ప్రారంభించినందుకు గాను బిజెపి మండల శాఖ అధ్యక్షులు శ్రీ బోల్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మహా నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీ ఉట్కూరి అశోక్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీ పాశం భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ. గత ఏడాది తన పుట్టినరోజు సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం గ్రామానికి విచ్చేసి ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని, ఏడాది గడిచిన ఆ హామీలకు అతిగతి లేదని వారు తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి భీమలింగేశ్వర స్వామి ఇచ్చిన హామీలను కలలో కనిపించి నెరవేర్చే విధంగా తగిన బుద్ధి చెప్పాలని భీమ లింగేశ్వర స్వామికి పాలాభిషేకం, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. తక్షణమే హామీలను నెరవేర్చకుంటే రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్త ఉద్యమానికి కార్యరూపం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు కొప్పుల యాదిరెడ్డి, కాదూరి అచ్చయ్య, రాష్ట్ర నాయకులు ఏల చంద్రశేఖర్ , భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, కిసాన్ మోర్చా



జిల్లా అధ్యక్షులు పకీర్ రాజేందర్ రెడ్డి, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, కనతాల అశోక్ రెడ్డి, మంద నరసింహ ముదిరాజ్ , కందుల తానేష గౌడ్, రామ నర్సు, మాజీ ఉప సర్పంచ్ మత్స్యగిరి, వివిధ మండలాల అధ్యక్షులు సురేష్ రెడ్డి, సదానందం గౌడ్, రవీందర్ రెడ్డి, బిజెపి మండల నాయకులు లోడే లింగస్వామి గౌడ్, నాగరాజు, వెంకటేశం, రంజిత్ రెడ్డి, మహేష్, మత్స్యగిరి, నరేందర్ రెడ్డి, శశికాంత్, సైదుల్ రెడ్డి, మహేందర్, శ్రీనివాస్, నరసింహ, రమేష్, దానయ్య, సందీప్ వివిధ మండలాల, గ్రామాల నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి ...

మేడిపల్లి తెలంగాణ పత్రిక నవంబర్ 8





జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండాపూర్, రంగాపూర్ మధ్య లో తేది. 04.11.2025 రోజున సాయంత్రం 6.30 గంటలకు భీమారం నుండి కొండాపూర్ కు వస్తున్న ఆటోను ఎదురుగా వస్తున్న రంగు శ్రీనివాస్ అనే వ్యక్తి తన ట్రాక్టర్ ను అతివేగంగా, అజాగ్రత్తగా,నిర్లక్ష్యంగా నడిపి ఆటోకి ముందు భాగంలో టక్కర్ ఇవ్వగా ఆటో డ్రైవర్ అనుమల్ల గంగాధర్ (55) పద్మశాలి కొండాపూర్ అనే వ్యక్తి కరీంనగర్ ప్రతిమ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మరణించడం జరిగింది అని మృతుని భార్య మమతా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది అని మేడిపల్లి ఎస్సై ఎం శ్రీధర్ రెడ్డి తెలిపారు మృతునికి ఒక కొడుకు, ఒక కూతురు కలరు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



వాంకిడి, నవంబర్ 8 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్నులే నారాయణ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు కలిసి కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుర్నులే నారాయణ మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని, రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు, రైతు భరోసా, రుణమాఫీ వంటి పథకాలను అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యాలయం ఎదుట మొక్కలు నాటారు. వేడుకల్లో సీనియర్ నాయకులు, యువకులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆచార్యులకు నిరంతర ప్రశిక్షణ వర్గ



ముధోల్: 08నవంబర్(తెలంగాణ పత్రిక)

శ్రీ సరస్వతి విద్యాపీఠం నిర్మల్ జిల్లా స్థాయి ఆధ్వర్యంలో ఆచార్యుల నిరంతర ప్రశిక్షణ వర్గను శనివారం మండల కేంద్రమైన శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ నిరంతర ప్రశిక్షణ వర్గాకి జిల్లాలోని శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాలల నుండి 150 మంది ఆచార్యులు పాల్గొన్నారు. ఈ వర్గాలు పలు అంశాల పైన శిక్షణ పొందారు ఆచార్యులు కృత్యాలు, ప్రయోగాలు, ప్రదర్శనలు, క్షేత్ర పర్యటనలో ద్వారా విద్యా బోధన చేస్తూ మెలుకువలను నేర్చుకు న్నారు. ఈ సందర్భంగా శ్రీ సరస్వతి విద్యాపీఠం జిల్లా కార్యదర్శి గోపాల్ కిషన్ మాట్లాడుతూ... శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఆచార్య లకు నిరంతర ప్రశిక్షణ వర్గాను నిర్వహించడం ద్వారా విద్యార్థులకు విద్యాబుద్ధులు, క్రమశిక్షణ తదితర విషయాల పైన నేర్చుకోవడం జరుగుతుందన్నారు. విద్యాపరమైన అంశాలలో చార్యులకు గల సందేహాలను నివృతి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి అధ్యక్షులు రవీంద్రనాథ్ పాండే, పాఠశాల ఆచార్యులు సారథి రాజు, పాఠశాల సమితి, ప్రబంధకారిణి సభ్యులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డికి జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు శుభాకాంక్షలు

హైదరాబాద్,నవంబర్8: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రముఖ సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆ దేవుడు మీకు ఆయురారోగ్యాలు, సంతోషం ఇవ్వాలని కోరుకుంటున్నాను" అని సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, తెలంగాణ మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, కొండా సురేఖ, మహమ్మద్ అజారుద్దీన్, బీజేపీ ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, డాక్టర్ లక్ష్మణ్, ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా

## నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని బోధన్ టౌన్ పోలీసులు వాహనాల తనిఖీ కొత్త బస్టాండ్ దగ్గర



తెలంగాణ దినపత్రిక. బోధ న్. నవంబర్ 8

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ప్రతిరోజు బోధన్ టౌన్ పోలీసులు వాహనాల తనిఖీ డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు త్రిబుల్ రైడింగ్ చేసినవారికి జరిమానా విధించడం హెల్మెట్ లేకుండా ప్రయాణించకూడదని తప్పనిసరి వాహనాదారునికి లైసెన్సుఉండాలి మరియు మైనర్ బాలులకు వాహనాలు ఇవ్వకూడదు ఒకవేళ మైనర్ బాలురు వాహనాలు నడిపితే తప్పనిసరిగా జరిమానవీంచడం జరుగుతుంది. వానలు తనిఖీ లో బోధన్ టౌన్ ఎస్సై హబీబ్ ఏ ఎస్సై చిరంజీవి.గంగాధర్ హెడ్ కానిస్టేబుల్ మరియు పోలీసు సిబ్బంది వారి వెంట ఉండి వాహనాల తనిఖీ చేపట్టడం జరుగుతుంది,

## నర్సింగాపూర్ లో హమాలి రేట్ల పెంపుపై రాస్తారోకో

**-పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వివాదం..**




వీణవంక ప్రతినిధి, నవంబర్ 8 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో కరీంనగర్- జమ్మికుంట ప్రధాన రహదారిపై హమాలి రేట్ల పెంపుపై రైతులు సామూహికంగా ధర్నా రాస్తారోకో నిర్వహించారు. నర్సింగాపూర్ గ్రామంలో హమాలి కూలి రేట్లు క్వింటాలకు 50 రూపాయలు ఉండగా, వడ్లు ఎత్తడంతో అదనంగా కూలి రేట్లు పెంచాలని రైతులను కోరగా, క్వింటాలుకు 50 రూపాయలు పైగా ఇవ్వడం ఇష్టం లేక, బీహార్ కూలీలను వాడుకునే ప్రయత్నంలో, హమాలి కూలీలను అడ్డుకోవడంతో, రైతులు నిరసనగా రహదారికి అడ్డంగా, వడ్ల బస్తాలతో బైఠాయించి నిరసన చేస్తూ, రాస్తారోకో నిర్వహించారు. విషయం తెలుసుకున్న వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని, రైతులను సముదాయించి, హమాలి కూలీల రేట్లపై జిల్లా అధ్యక్షునితో చర్చిస్తామని హామీ ఇవ్వగా, రైతులు నిరసనను విరమించారు.

## మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నవంబర్ 17 న చలో ఢిల్లీ సభ ఏర్పాటు.



తెలంగాణ దినపత్రిక : నవంబర్ 8.

బాన్సువాడ నియోజకవర్గంలోని కోటగిరి మండల కేంద్రంలో శనివారం రోజున ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోచీరామ్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు "హలో మాదిగ చెలో ఢిల్లీ " నినాదంతో ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర సభను ఏర్పాటు చేయడం జరిగింది. సభా ఉద్దేశానికి తెలుపుతూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానం అయినటువంటి సుప్రీంకోర్టు సిబిఐ దళిత జడ్జిపై , కిషోర్ అనే వ్యక్తి లాయరు జడ్జిపై అవమాష దాడి చేయడం జరిగింది. సుప్రీంకోర్టు బార్ కౌన్సిల్ నుండి కిషోర్ లాయర్ ను తొలగించి, ప్రభుత్వం చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, ఎమ్మార్పీస్ మండల అధ్యక్షులు డిమాండ్ చేశారు. దళిత జడ్జిపై జరిగిన దాడికి నిరసనగా నవంబర్ 17న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఏర్పాటు చేసిన సభను పెద్ద ఎత్తున దళిత మాదిగ సోదరులు, దళిత సోదరులు, పెద్ద ఎత్తున తరలివచ్చి మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు నవంబర్ 17 న. చలో ఢిల్లీ సభను విజయవంతం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, దప్పులాలయ్య, పోచారం రాంపూర్ సాయిలు , తదితరులు పాల్గొన్నారు .

# ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని నిరసన

**-బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో.**

తెలంగాణ పత్రిక ఒలిగొండ మండలం నవంబర్ 8.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి మూసి అభివృద్ధి, బ్రిడ్జి నిర్మాణం, భీమలింగేశ్వర అభివృద్ధికి రెండు కోట్ల రూపాయలు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని . నిరసన కార్యక్రమం చేపట్టిన మండల అధ్యక్షులు శ్రీ బోళ్ల సుదర్శన్ సమక్షంలో భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ ఆధ్వర్యంలో గత ఏడాది సీఎం రేవంత్ రెడ్డి తన పుట్టినరోజు పురస్కరించుకొని మూసీ నది ఒడ్డున ఉన్న భీమలింగేశ్వర స్వామిని దర్శించుకుని భీమలింగేశ్వర స్వామి అభివృద్ధికి, మూసి ప్రక్షాళకు, మూసి వంతెన ఎత్తు పెంచుట గురించి హామీ ఇచ్చి ఇప్పటివరకు సంవత్సరం గడిచిన ఎలాంటి పనులు ప్రారంభించినందుకు గాను బిజెపి మండల శాఖ అధ్యక్షులు శ్రీ బోల్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మహా నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ



కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీ ఉట్కూరి అశోక్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీ పాశం భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ. గత ఏడాది తన పుట్టినరోజు సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం గ్రామానికి విచ్చేసి ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని, ఏడాది గడిచిన ఆ హామీలకు అతిగతి లేదని వారు తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి భీమలింగేశ్వర స్వామి ఇచ్చిన హామీలను కలలో కనిపించి నెరవేర్చే విధంగా తగిన బుద్ధి చెప్పాలని భీమ లింగేశ్వర స్వామికి పాలాభిషేకం, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. తక్షణమే హామీలను నెరవేర్చకుంటే రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్త ఉద్యమానికి కార్యరూపం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు కొప్పుల యాదిరెడ్డి, కాదూరి అచ్చయ్య, రాష్ట్ర నాయకులు ఏల చంద్రశేఖర్ , భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పకీర్ రాజేందర్ రెడ్డి, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, కనతాల అశోక్ రెడ్డి, మంద నరసింహ ముదిరాజ్ , కందుల తానేష గౌడ్, రామ నర్సు, మాజీ ఉప సర్పంచ్ మత్స్యగిరి, వివిధ మండలాల అధ్యక్షులు సురేష్ రెడ్డి, సదానందం గౌడ్, రవీందర్ రెడ్డి, బిజెపి మండల నాయకులు లోడే లింగస్వామి గౌడ్, నాగరాజు, వెంకటేశం, రంజిత్ రెడ్డి, మహేష్, మత్స్యగిరి, నరేందర్ రెడ్డి, శశికాంత్, సైదుల్ రెడ్డి, మహేందర్, శ్రీనివాస్, నరసింహ, రమేష్, దానయ్య, సందీప్ వివిధ మండలాల, గ్రామాల నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏ రేవంత్ రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు..

**-శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు..**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్, 08,(తెలంగాణ పత్రిక)

రాష్ట్ర ప్రజల ఆశలు,ఆకాంక్షలను నెరవేర్చుతూ,ప్రజా పాలనకు ప్రతీకగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఏ రేవంత్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు చందానగర్ డివిజన్ పరిధిలోని బస్ స్టాప్ నందు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఎంబీసీ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ శ్రీ జెరిపేటి జైపాల్ గారు,నియోజకవర్గం నాయకులతో కలిసి పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజాసేవలో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ప్రజల ఆశీర్వాదాలతో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ,ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్న రేవంతన్న ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రతి అడుగు ముందుకు సాగాలని కోరారు, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు,పెద్దలు,కంటెస్టెడ్ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ ఇన్చార్జులు,మైనారిటీ సోదరులు,లేబర్ సెల్ నాయకులు,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు,సోదరీమణులు,యువ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,సేవాదళ్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

దేవరుప్పుల, నవంబర్ 8 (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. పీసీసీ సభ్యురాలు, పాలకుర్తి కాంగ్రెస్ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజా సేవా తపన, ప్రజల కోసం ఆయన చేస్తున్న కృషిని గుర్తు చేశారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలపరుచుతున్నారన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో, మండలాల్లో, గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధి రేవంత్ రెడ్డి వల్లనే సాధ్యమైందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. కార్యక్రమంలో మండల ఎస్టిసెల్ అధ్యక్షులు భూక్య




సజ్జన్, సీనియర్ నాయకులు బోనగిరి యాకస్వామి, మాజీ ఎంపీటీసీ జాకీర్, ఒడపెల్లి రవి, మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న, బానోతు భాస్కర్, గ్రామ పార్టీ అధ్యక్షులు బోడ యాకన్న, భూక్యా యాదన్, సోమన్న, యువజన నాయకులు చింత నిఖిల్, పులిపంపుల సురేష్, దౌపాటి నరసయ్య, బుర్ర ప్రభాకర్, మొగుళ్ళ హరీష్, రెడ్డి రాజుల యాకన్న, నీలారపు మహేష్, నాతి పూర్ణ చందర్, లకావత్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి శిక్షణకు 11 మంది ఎంపిక - జిల్లా కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ నవంబర్ 08( తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్‌లో శనివారం ఉదయం 10 గంటలకు S-20 గదిలో ఒరియెంటేషన్ మరియు ఎంపిక పరీక్ష నిర్వహించారు. డ్రాయింగ్ టెస్ట్ మరియు ఆప్టిట్యూడ్ టెస్ట్ ఆధారంగా మూడు నెలల రెసిడెన్షియల్ మల్టీపర్పస్ అసిస్టెంట్ -ఫర్నిచర్ ప్రొడక్షన్ అండ్ ఇన్‌స్టాలేషన్ కోర్సుకు అభ్యర్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేశ్ వీ. పాటిల్ యువత ఈ శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని నైపుణ్యంతో ముందుకు సాగాలని సూచించారు. రాజమండ్రిలో సోమవారం ప్రారంభమయ్యే ఈ శిక్షణ కోసం మొత్తం 11



మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. శిక్షణ పొందనున్న వారికి కల్పించే సదుపాయాలు: ప్రతి అభ్యర్థికి ?5,000 రిజిస్ట్రేషన్ ఫీజు ను జిల్లా యంత్రాంగం భరిస్తుంది. వసతి మరియు భోజనం పూర్తిగా ఉచితంగా కల్పించబడుతుంది. శిక్షణ పూర్తయ్యిన తర్వాత ?15,000/- నెల వేతనంతో 6 నెలల అప్రెంటిస్‌షిప్ అవకాశం ఉంటుంది, అనంతరం 100% ప్లేస్‌మెంట్ అవకాశాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. మొదటి విడతలో 8 మంది శిక్షణ పూర్తి చేసి ప్రస్తుతం అప్రెంటిస్‌షిప్‌లో ఉన్నారు. రెండవ విడతలో 19 మంది అభ్యర్థులు ఇప్పటికే ఎంపికయ్యారు. జిల్లా యువత ఈ శిక్షణ అవకాశాన్ని ఉత్సాహంగా వినియోగించుకుంటున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకయ్య ఏపీఎం, సైదేశ్, ఈడియం, దిలీప్, నందు, ర్యాంపు కోఆర్డినేటర్స్, జేఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## కన్నాయిగూడెం మండల కేంద్రంలో స్పోర్ట్స్ వాలీబాల్ క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటుకు కృషి చేసిన

**-రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి మంత్రి సీతక్క తనయుడు కుంజ సూర్యకృతజ్ఞతలు తెలిపిన,మండలకాంగ్రెస్ నాయకులు**

కన్నాయిగూడెం,తెలంగాణ పత్రిక, నవంబర్ 8,జిల్లా బ్యూరో, ములుగు జిల్లా,

కన్నాయిగూడెం, మండల కేంద్రం లో,స్పోర్ర్స్ వాలీబాల్, క్రికెట్ గ్రౌండ్ ను డోజర్ బండితో రెండు రోజులుగా చదును చేయడం జరుగుతుంది, అలాగే యువతకు క్రీడల్లో యువత గొప్ప నైపుణ్యం పొందేలా ఎల్లప్పుడూ తన వంతుగా ప్రోత్సాహం అందిస్తున్నందుకు, మండలంలోని యువకులు సూర్య పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు,ఏటూరు గ్రామం నుండి కంతనపల్లి వరకు రోడ్డు కు రెండు వైపుల పిచ్చిచెట్లు మొలచి



వాహనదారులకు ఎన్నో ప్రమాదారులు జరిగి ఇబ్బందులు పడుతున్నందున మంచి మనసుతో డోజర్ బండి పెట్టి రోడ్డు ఇరువైపులా మూసుకొస్తున్నటువంటి చెట్లను తొలగించే కార్యక్రమం చేయడం జరిగింది వాహనదారులు ఇట్టి కార్యక్రమం పై సంతోషం వ్యక్తం చేస్తూ యువ నాయకులు సూర్య కి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి అప్సర్ పాషా మాజీ వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్ ఏటూరు మాజీ ఎంపిటిసి చిట్యాల శైలజ అరుణ్ కుమార్ సింగారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ గద్దం నాగేష్ ఏటూరు మాజీ సర్పంచ్ సిద్దబోయిన సాగర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గద్దం లచ్చ బాబు బ్లాక్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సునార్కని సురేందర్ జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ సునార్కని సాంబశివ జిల్లా యూత్ జనరల్ సెక్రెటరీ దుర్గం బైర, మండల యూత్ నాయకులు కుమ్మరి కుమార్ గుంటి రాజు సూట్ నాయకులు సునార్కని. జలంధర్, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# బంజారా సంఘాల జేఏసీ జిల్లా నూతన కమిటీ నియామకం

-త్వరలో నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి కమిటీల ఏర్పాటు

-తుల్జా భవాని జాతర ఘనంగా నిర్వహించేందుకు కృషి

-బంజారా సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలి

-జేఏసీ బాధ్యులు బంజారా జాతి మనుగడ కోసం పాటుపడాలి

-జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్, వైస్ చైర్మన్ బానోతు వీరునాయక్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 8 తెలంగాణ పత్రిక

భద్రాద్రి కొత్తగూడెం : బంజారా సంఘాల జేఏసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీని జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్, వైస్ చైర్మన్ బానోతు వీరు నాయక్‌ల ఆధ్వర్యంలో నియమించారు. జిల్లా బంజారా సంఘాల జేఏసీ సమావేశం శుక్రవారం రాత్రి చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్ అధ్యక్షతన విద్యానగర్ కాలనీలో జరిగింది. ఈ సమావేశంలో వివిధ కుల, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ శంకర్ నాయక్ మాట్లాడుతూ బంజారా కులంలోని వివిధ సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలలో జిల్లా బాధ్యులుగా వ్యవహరిస్తున్న వారిని జిల్లా జేఏసీ కార్యవర్గ బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. రాష్ట్రస్థాయి పదవుల్లో ఉన్న నాయకులను జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే పలు కార్యక్రమాలలో ముఖ్య అతిధులుగా ఆహ్వానించడం జరుగుతుందన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో త్వరలోనే నియోజవర్గ, మండల, గ్రామ పంచాయతీల స్థాయిలో బంజారా సంఘాల జేఏసీ కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. బంజారాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని జాతరను ఘనంగా నిర్వహించేందుకు బంజారా సోదరులందరూ ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బంజారాల ఆరైధ్య దైవం తుల్జా భవాని జాతరను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు రాష్ట్ర నలుమూలల నుండి బంజారాలు భారీగా తరలివచ్చే విధంగా ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్టు చెప్పారు. భవిష్యత్ తరాలకు బంజారా సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడం కోసం ప్రతి బంజారా బిడ్డలు తమ వంతు కృషి చేయాలని, భవిష్యత్ తరాలకు బంజారా సాంప్రదాయాలను అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జేఏసీ నూతన జిల్లా కమిటీని ప్రకటించడం సంతోషకరమని, ఇంకా ఎవరైనా జిల్లా కమిటీలో తమ సంఘం పేరుతో, వ్యక్తిగతంగా పని చేసేందుకు ఆసక్తి ఉంటే జేఏసీని సంప్రదించాలని కోరారు.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజార సంఘాల జేఏసీ నూతన కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజారా సంఘాల జేఏసీ నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా భూక్య రమేష్ రాథోడ్, బానోతు రాములు, ధరావత్ లక్ష్మణ, అజ్మీర శంకర్‌లు నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా బానోత్ బాలు నాయక్, భూక్య చందు నాయక్, ధరావత్ కాన్షిరాం, గుగులోత్ కేశవ, మూడ్ జయరాం చౌహాన్, ధారావత్ బాలాజీ, ధరమ్‌సోత్ ఉపేందర్, లీగల్ అడ్వైజర్‌లుగా గుగులోత్ అనిల్, తేజావత్ యోగి, ధరావత్ రాధాకృష్ణ, మాలోత్ ప్రసాద్, ట్రెజరర్‌లుగా భానోత్ రమేష్, బానోత్ రవికుమార్ ఎంపికయ్యారు.

**వైద్యులు (కో కన్వీనర్లు):**డాక్టర్ అజ్మీరా వెంకన్న, డాక్టర్ జాటోత్ వెంకన్న

**బంజారా సంఘాలు (కో కన్వీనర్లు):**

సేవలాల్ సేన జిల్లా అధ్యక్షులు మాలోత్ శివనాయక్, గుగులోత్ బద్రునాయక్ (సేవాలాల్ సేన), గుగులోత్ మోహన్ (ఎల్‌హెచ్‌పిఎస్), తేజావత్ రాములు, నూనావత్ శంకర్, మంగ్తు, బానోత్ గణేష్ (సాధు సంఘం), మాలోత్ అశోక్ (ఏజెన్సీ పరిరక్షణ సమితి), నునావత్ రాంబాబు (సేవాలాల్ బంజారా సంఘం), వాంకుడోత్ అమర్ సింగ్ (టిజిఎస్), భానోత్ దుర్గాప్రసాద్ (భారతీయ గోర్ బంజారా సంఘం), లావుడియా కిషన్ లాల్ (రైతు సంఘం)

**ఉపాధ్యాయ సంఘాలు (కో కన్వీనర్లు):**

భూక్య మోహన్ (టీఎస్‌టిటిఎఫ్), భూక్య శంకర్ (టీజీటీటీఎఫ్), హరిలాల్ (టిపిటిఎఫ్), భాస్కర్ నాయక్ (పిఆర్‌టియు), జాటోత్ భాస్కర్ (ఎస్‌ఈడబ్ల్యూఏ), మాళోత్ రాజా (యుటిఎఫ్), ఇస్లావత్ వీరన్న (టిడబ్ల్యూటియు), బాదావత్ మోతిలాల్ (టిఎస్‌టిటిఏ), సురేష్ (టిపియుఎస్), బాలు (ఎస్‌టియు), మాళోత్ బాలు (ఏటీఈసీ), రామ్ సింగ్ (ఆర్‌యుపిపిటిఎస్), బానోత్ సేవియా (సిఆర్‌పి).

**ఇతర సంఘాలు (కో కన్వీనర్లు):**

లావుడియా రత్నాకర్ (ఐక్య తల్లిదండ్రుల సంఘం), ధరావత్ కబీర్ , జాటోత్ భరత్, లావుద్య హన్మంతు (యూత్ సంఘం), భూక్య సురేష్ (ప్రైవేట్ ఉద్యోగ సంఘం)

**జర్నలిస్టులు (కో కన్వీనర్లు):**

అజ్మీర వెంకన్న, బానోత్ నాగేశ్వరరావు, బానోత్ రాందాస్, ధరావత్ వెంకట్, బానోత్ రమేష్, తేజావత్ వినోద్, అశోక్, గుగులోత్ వినోద్ కుమార్ (సోషల్ మీడియా ఆర్గనైజర్)

**రాజకీయ పార్టీలు (కో కన్వీనర్లు):**

లావుడియా సత్యనారాయణ (బిఆర్ఎస్), బానోతు లాల్ సింగ్, ధరమ్‌సోత్ ఉపేందర్ (కాంగ్రెస్), మాలోతు గాంధీ (బిజెపి), గణేష్, లావుద్యా వినాయక్(సిపిఐ)

**ప్రభుత్వ శాఖలు (కో కన్వీనర్లు):**

బానోత్ రామకృష్ణ (అటవీ శాఖ), బానోత్ రామ్ నాయక్, గుగులోత్ మోహన్ రంగ (పోలీస్ శాఖ), లకావత్ హరిలాల్ (సింగరేణి), గుగులోత్ లాల్‌చంద్ (వ్యవసాయ శాఖ), బాదావత్ రాంప్రసాద్ (ఆరోగ్యశాఖ), దారావత్ బాలాజీ (పంచాయతీ సెక్రెటరీ), బానోత్ లలిత (అంగన్వాడి), బాదావత్ బద్రు (రెవెన్యూ శాఖ), మూడ్ అశోక్ చౌహాన్ (మున్సిపాలిటీ), కేశవ్ (హెవీ వాటర్ ప్లాంట్), బానోత్ భరత్ (యువజన సంఘం కేటీపీఎస్), గుగులోత్ చందర్, మాలోత్ శంకర్ గూగులోత్ శంకర్ (విద్యుత్ శాఖ).

**జేఏసీ సభ్యులు (కో కన్వీనర్లు):**

గుగులోత్ శంకర్, భూక్య బాబులాల్, సపావట్ బాలకృష్ణ, జర్పుల బిక్కులాల్ (బాలు)

**మహిళా జేఏసీ (కో కన్వీనర్లు):**

ఆంగోతు జానకి, ఎస్.ఆమని, భూక్య రుక్మిణి, బట్టు మంజుల

పై వారందరినీ కో కన్వీనర్లుగా నియమించి, త్వరలోనే నియామక పత్రాలు అందచేసి, జేఏసీలో పూర్తి బాధ్యతలు అప్పగించనున్నట్లు జేఏసీ చైర్మన్ శంకర్‌నాయక్ తెలిపారు.

# కల్లుగీత కార్మికుల రణభేరికి వేలాదిగా తరలిరండి

బెల్లంకొండ వెంకటేశ్వర్లుకె జి కె యస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

మోతె నవంబర్ 8 తెలంగాణ పత్రిక

శనివారం మండల పరిధిలోని రాఘవ పురం ఎక్స్ రోడ్ లో నిర్వహించిన మండల కమిటీ సమావేశం లో ముఖ్యఅతిథి గా హాజరైన కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లం కొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కల్లు గీత కార్మిక సంఘం 4 వ మహాసభలు పోరాటాల పురిటి గడ్డ సూర్యాపేట పట్టణంలో నవంబర్ 28, 29, 30 తేదీలలో నిర్వహిస్తున్నాము. ఈ సందర్భంగా 28వ తేదీన జరిగే భారీ ప్రదర్శన , గొప్ప బహిరంగ సభ కు రాష్ట్ర వ్యాప్తంగా గీత కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. 1957లో రాష్ట్రంలో మొట్ట మొదట ఏర్పడ్డ సంఘం కల్లుగీత కార్మిక సంఘం అన్నారు. 68 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో అనేక పోరాటాలు , ఉద్యమాలు నిర్వహించాం. సొసైటీలు , టిఎఫ్ టి లు , పెన్షన్ , ఎక్స్‌గ్రేషియా లాంటి హక్కులు సాధించుకున్నామన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్న కల్లు గీత వృత్తి గురించి రాష్ట్ర ప్రభుత్వానికి పట్టింపే లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని అధికారులకు , మంత్రులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేదని ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు , ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు పెంచాలని , ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ జాప్యం లేకుండా కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని , ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేయాలని , నీరా తాటి , ఈత ఉత్పత్తుల పరిశ్రమలను ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని. అందుకు తగిన ప్రణాళిక రూపొందించడం కోసం 3 రోజులపాటు జరిగే ఈ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు మాట్లాడుతూ... సూర్యాపేట జిల్లాలో ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న ఎక్స్లేషియా 62 మందికి 2 కోట్ల 46 లక్షల 40 వేలు ఇవ్వాలని భర్త చనిపోయిన వెంటనే భార్యకి పెన్షన్ మంజూరు చేయాలని సూర్యాపేట జిల్లా కేంద్రంలో నీరా ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని గీత కార్మికులకు బైకులు , సేఫ్టిమోకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఉయ్యాల నగేష్ జేరిపోతుల కృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు బోడపట్ల జయమ్మ నోముల వెంకన్న సోమగాని మల్లయ్య నూతన మండల కమిటీ అధ్యక్షులుగా గుణగంటి రంగయ్య , ప్రధాన కార్యదర్శిగా బట్టిపల్లి నాగ మల్లయ్య , ఉపాధ్యక్షులుగా గుణగంటి వెంకన్న , మామిడి వెంకన్న , కాంపాటి శ్రీను సహాయ కార్యదర్శిగా కొప్పు రామచంద్రు , బోడపట్ల వీరభద్రం , గౌరవ అధ్యక్షులు దశర్ల ప్రకాశం , గౌరవ సలహాదారులు కారింగుల జానయ్య , తొట్ల నగేష్ , బోడపట్ల రామ్మూర్తి , మండల కమిటీ సభ్యులుగా కొంపెల్లి వెంకన్న , అంబాల వీరస్వామి , మొక్క అంజయ్య , గోదాల ఉపేంద్ర , ఆల్దాస్ వెంకన్న , కేసగాని శంకర్ , గుణగంటి ఉప్పయ్య , సోషల్ మీడియా మండల కన్వీనర్ కోల రవీందర్ , సొసైటీ అధ్యక్షులు గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు




(తెలంగాణ పత్రిక నవంబర్ 8 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

రాష్ట్ర రథసారథి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆరాధ్య దైవం ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు క్యాంపు కార్యాలయంలో యువ నాయకులు తుమ్మల యుగంధర్ అన్న ముఖ్యాతిధి గా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు తదనంతరం intuc ఆధ్వర్యంలో సత్యసాయి వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు , బ్రేడ్ ,కూరగాయలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తుమ్మల యుగంధర్ తో పాటు amc ఛైర్మెన్ హనుమంతరావు , intuc జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు ,నాగండ్ల దీపక్ చౌదరి , మిక్కిలినేని నరేంద్ర చౌదరి , నారాల నరేష్ మోహన్ నాయుడు , దీప్ల నాయక్ , దేవ్ సింగ్ , బాణాల లక్ష్మణ్ , కార్పొరేటర్లు రాపర్థి శరత్ , మందడపు మనోహర్ , అష్రీఫ్ మహమ్మద్ ,కోటి ,బోజెడ్ల సత్యనారాయణ , పుల్లారావు నాళం సతీష్ , ధనాల రమణ ,బొమ్మ ఉదయ్ , కుక్కల మహేష్ , rk నాయుడు , intuc నగర ఉపాధ్యక్షులు , వర్కింగ్ ప్రెసిడెంట్ ఫజల్ , కేంబసార్థి నాగేశ్వరరావు, intuc జిల్లా కార్యదర్శి రమణ పోతగాని మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## హెూంగార్డ్ మాతృమూర్తి జయమ్మ కు అశ్రునివాళి

-తెలంగాణ ప్రభుత్వ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ నెంబర్( బెంచ్ ఆఫ్ మెజిస్ట్రేట్ ) పజ్జూరి బిక్షం



మోతె నవంబర్ 8 శనివారం

మండల కేంద్రానికి చెందిన హెూంగార్డు పగడాల మాసిరెడ్డి మాతృమూర్తి ఇటీవల అకాల మరణం చెందడంతో మండల కేంద్రంలో జరిగిన దశదినకర్మలో తెలంగాణ ప్రభుత్వం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ ( బెంజ్ ఆఫ్ మెజిస్ట్రేట్ ) పజ్జూరి బిక్షం ప్రత్యేకంగా పాల్గొని జయమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం నింపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు సామ చిన్న వెంకట్ రెడ్డి , హెూంగార్డు మాసిరెడ్డి స్నేహితులు ఇండ్ల పరశురాములు , గులాం హుస్సేన్ , బైరోజు వీరయ్య , బ్రహ్మచారి , డి.వెంకట్ నారాయణ , కొమ్ము లింగరాజు , రెబ్బ కృష్ణమూర్తి బంధువులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి కేతకి సంగమేశ్వర మందిరంలో ఆరుద్ర నక్షత్ర వేడుకలు

సంగారెడ్డి నవంబర్08 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి.....



సంగారెడ్డి పరిధిలోని పోతిరెడ్డిపల్లి గీతకి సంగమేశ్వరం స్వామి దేవాలయంలో ఆదివారంఆరుద్ర నక్షత్ర వేడుకలు నిర్వహించ నున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటల నుంచి శివలింగానికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు జరుగుతాయి. రాత్రి 7 గంటలకు బ్రహ్మాభిషేకం నిర్వహిస్తారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. ఆరుద్ర నక్షత్రంలో సంగమేశ్వర స్వామిని దర్శించుకుంటే ఉన్న దోషాలు పోతాయని ప్రజల నమ్మకం కాబట్టి ఆలయ కమిటీ వారు చేసినటువంటి మంచి పనులతో ఆలయం దినం దినం అభివృద్ధి చెందుతుందని సంగారెడ్డి కేంద్రంలో ఇలాంటి ఆలయం ఉండడం అందరికీ అభినందనీయమని తెలిపారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

-ఏనుకూరు మండలంలో తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

నవంబర్08 తెలంగాణ పత్రిక



పుట్టినరోజు సందర్భంగా ఏనుకూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల యూత్ ప్రెసిడెంట్ నిమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, మాజీ సర్పంచ్ లాలూ నాయక్, గాలిబ్, స్వర్ణ ప్రహ్లోద రావు గారు, పటాన్ మజీద్ , శోభనాయక్, మైసరావు, చందమామ నరసింహారావు, కట్ట సత్యనారాయణ, అజ్మీర సురేష్, సామేలు, సాయి రోహిత్, ఆది నరసింహారావు, ఈవూరి సైదులు.. తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఇబ్రహీంపట్నం నవంబర్ 08 (తెలంగాణ పత్రిక):-

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ముందు యూనివర్సిటీ జేఏసీ ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక 57 కిలోల కేక్ కట్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన ప్రజా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు.అన్నివర్గాల ప్రజల ఆశీస్సులు ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి భగవంతుడు మంచి ఆయూర్ ఆరోగ్యాలను ఇవ్వాలని,గట్టి బలం,సంకల్పం అందించి తెలంగాణ రాష్ట్రానికి ప్రజలకు మరో 20 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా సేవ చేసే అవకాశం ఇవ్వాలని ఆ బగవంతుడిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్,ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ ఓరుగంటి కృష్ణ,రెడ్డి శ్రీనివాస్,గద్వల అంజి,రమేష్,శేఖర్ యాదవ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు




నల్లబెల్లి నవంబర్ 8 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించగా నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి విచ్చేసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్, మండల ఉపాధ్యక్షులు పెంతల కొమురారెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులు బేతి భరత్ , ఎస్ టి సెల్ అధ్యక్షులు భుక్య భావుసింగ్ ,మాజీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మలోత్ చరణ్ సింగ్,మండల కార్యదర్శి మామిండ్ల కొమురయ్యా ,మాజీ సర్పంచ్ ఎరుకల రవి , నాయకులు గద్దల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి పట్టణంలో 11న నిరాహార దీక్షను జయప్రదం చేయాలి



సంగారెడ్డి నవంబర్ 08(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఈనెల 11వ తేదీన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ ప్రభు గౌడ్ తెలిపారు. శనివారం సంఘం భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. ఉదయం 10 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ నిరాశన కొనసాగుతుందని ఈ కార్యక్రమంలో నాయకులు బిసి వర్గం సభ్యులు మొత్తము పాల్గొనాలని ఆయన తెలిపారు. జిల్లా మొత్తంలో జయప్రదం చేసే ఈ కార్యక్రమానికి అందరూ రావాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్ మహేంద్ర, మల్లికార్జున్ పటేల్, కృష్ణ పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం రుణాలు వెంటనే మంజూరు చేయాలి -నిరుద్యోగుల డిమాండ్

వాంకిడి, నవంబర్ 8 (తెలంగాణ పత్రిక):-

రాజీవ్ యువ వికాసం పథకం కింద మంజూరైన రాయితీ రుణాలను ప్రభుత్వం ఇంకా విడుదల చేయకపోవడంపై నిరుద్యోగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తులు సమర్పించి ఎనిమిది నెలలు గడిచినా పథకం అమలు లేకపోవడం విచారకరమని గోడిసెల కార్తీక్ పేర్కొన్నారు. నిరుద్యోగుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. రుణాలు మంజూరు చేయకపోవడం వల్ల యువత ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని అన్నారు. వెంటనే మంజూరైన రుణాలను విడుదల చేసి, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నేతలు

-జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల కేక్ కటింగ్ లు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన పార్టీ శ్రేణులు..

-కెసిఆర్ నియంత పాలనను అంతం చేసి ప్రజాపాలనను తెచ్చిన ఘనత రేవంత్ రెడ్డి దే..- డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి

ముఖ్యమంత్రిగా విద్యా, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రాష్ట్రం.. అన్ని వర్గాల ప్రజల సంతృప్తి - కాంగ్రెస్ పార్టీ -ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ తెలంగాణ పత్రిక నవంబర్ 8:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంతో పాటు నగరంలోని పలుచోట్ల జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి హాజరై డిసిసి బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు శ్రావణ్ నాయక్ తో పాటు పార్టీ శ్రేణుల సమక్షంలో కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి గుండాటి శ్రీనివాస్ రెడ్డి హాజరై డిసిసి ఎస్.సి.సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ తో పాటు పలువురు నేతలతో కలిసి కేక్ కట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చర్ల పద్మ, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెన్నం రజిత రెడ్డి తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ విభాగాలకు చెందిన నాయకులు కార్యకర్తలతో కలిసి ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటుచేసిన భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి ఆనందాన్ని పంచుకున్నారు. నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెన్నం రజిత రెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్ రోడ్డు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగర కాంగ్రెస్ నాయకులు దీకొండ శేఖర్ ఆధ్వర్యంలో మైత్రి కన్వెన్షన్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి డిసిసి ఎస్.సి.సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, నగర కాంగ్రెస్ ఎస్.సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు హాజరై స్థానికులతో కలిసి వేడుకలు జరుపుకున్నారు. కరీంనగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖలీం ఆధ్వర్యంలో హైమద్ పుర చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి నగర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శరణ్య గౌడ్ హాజరై, మాజీ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ తో పాటు పలువురు నేతలతో కలిసి కేక్ కట్ చేశారు. రెండవ డివిజన్ తీగల గుట్ట పల్లె కు చెందిన కాంగ్రెస్ నేత కొలగాని అనీల్ ఆధ్వర్యంలో వారి నివాసం వద్ద సి.యం.రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చిన్నారులతో కలిసి కేకు కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కాంగ్రెస్ నేత అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే వరకు రేవంత్ రెడ్డి అహర్నిశలు ఎంతో కష్టపడ్డారని వారి సారధ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడం ద్వారా పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు ఊపిరి అందించడంతోపాటు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి నియంత పరిపాలన చేస్తున్న వారి నుండి రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలను కాపాడి నేనున్నా అంటూ అందరికీ అండగా నిలిచిన వ్యక్తి ఎనుముల రేవంత్ రెడ్డి , జాతీయ కాంగ్రెస్ నాయకులు సోనియాగాంధీ రాహుల్ గాంధీ నాయకత్వంలో ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, ప్రజలు మెచ్చిన సుపరిపాలన చేస్తూ విద్య వైద్య వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్నారు, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గతంలో రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా వైస్ ఛాన్సర్ ల నియామకం చేపట్టక్క పోగా, విద్యా వ్యవస్థ బలోపేతం కోసం రేవంత్ రెడ్డి నిన్న ఫీజు రియంబర్స్మెంట్ పథకంలో భాగంగా పెండిగ్ లో ఉన్న బిల్లులకు సంబంధించి 900 కోట్ల రూపాయలను చెల్లించడానికి హామీ ఇవ్వడం హర్షించదగ్గ విషయమని, అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఈ రాష్ట్రంలో కొంత ఆలస్యమైనప్పటికీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని అభిమానాన్ని సంపాదించుకున్న రేవంత్ రెడ్డి మునుముందు మరెన్నో అత్యున్నత పదవులు చేపట్టాలని వారి నాయకత్వంలో రేపు జరగబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని సంపూర్ణ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాలలో నాయకులు శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, మూల జైపాల్, తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదాలు జరగకుండా ప్రజలను కాపాడండి

-ఈరోడ్డు గుంతల మయం పొంచి ఉన్న ప్రమాదం

మోతె నవంబర్ 8 తెలంగాణ పత్రిక





శనివారం మండల కేంద్రం లో రోడ్డు గుంతల మయం గా ఉండడంతో మండల కేంద్రం నుంచి నడిగూడెం వెళ్ళే మార్గం లో చెన్న కేశవాపురం వెళ్లే దారిలో తిరుపతమ్మ గుడి సమీపంలో రహదారిపై లోతైన గుంతలు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలో నీరు చేరి గుంత కనపడకపోవడంతో వాహనదారులు అందులో పడి గాయాలపాలైన సంఘటనలు నిత్యం జరుగుతున్నాయి అయిన నేషనల్ హైహే అథారిటీ అధికారులు స్పందించకుండా ఉన్న తీరుతో ఈ రహదారిపై ఎక్కువ సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి సర్వీస్ రోడ్డు నుంచి మండల కేంద్రానికి ఈ రహదారిపై బస్సులు వాహనాలు వస్తూ ఉంటాయి పగలువేళ సైతం దగ్గరకు వచ్చేవరకు గుంత కనిపించట్లేదని ప్రయాణికులు వాపోతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతను పూడ్చివేయాలని రహదారిని మరమ్మతు చేయాలని ప్రమాదాలు జరగకుండా ప్రజలను కపాడాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు లేకుంటే ప్రాణాలకే ముప్పు అని తెలియజేస్తున్నారు స్థానికుడు ఇంటికాల ఆంజనేయులు గుంత ప్రమాదకరంగా ఉన్నది నడిరోడ్డు పైన మోకాలు లోతు లో గుంత ఏర్పడి వర్షపు నీరు నిల్వ ఉండటంతో గుంట ఉన్నట్లు కనిపించకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నామని వెంటనే అధికారులు స్పందించి నడిరోడ్డుపై ఉన్న గుంతను పూడ్చివేయాలని నిత్యం వచ్చి పోయే వాహనదారులకు రోడ్డు ప్రమాదాల బారి నుంచి తప్పించాలని వేడుకుంటున్నారు.

# విద్యార్థి వికాస్ 2025 - విద్యా అభివృద్ధి మరియు కెరీర్ మార్గదర్శక కార్యక్రమం

భీమారం తెలంగాణ పత్రిక నవంబర్ 8



విద్యార్థి వికాస్ 2025 – అకాడమిక్ సక్సెస్ ప్రోగ్రామ్ జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్, భీమరం లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జైనుద్దిన్ మొహమ్మద్ మార్గదర్శకత్వంలో నిర్వహించారు. విద్యార్థులలో పరీక్షా సిద్ధత, లక్ష్య నిర్ధారణ, సమయపాలన, మరియు కెరీర్ అవగాహన వంటి అంశాలపై అవగాహన కలిగించడమే లక్ష్యంగా సాగింది. విద్యార్థులు ప్రేరణాత్మక ప్రసంగాలు, చర్చలు, మరియు కార్యకలాపాల ద్వారా బోర్డు పరీక్షలకు తగిన సన్నద్ధత సాధించే మార్గాలను నేర్చుకున్నారు. జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్ భీమరం హెడ్ మాస్టర్ జవ్వాజి అశోక్ , పాఠశాల శ్రేయోభిలాషి చెక్కపెల్లి రఘు మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ, “ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సానుకూల దృక్పథాన్ని పెంపొందించి, వారి భవిష్యత్తు పట్ల నమ్మకం పెంచుతాయి,” అని అభిప్రాయపడ్డారు. జైనుద్దిన్ మొహమ్మద్ విద్యార్థులకు తమ ఆసక్తులు మరియు సామర్థ్యాలను గుర్తించి, సమర్థవంతమైన అధ్యయన పద్ధతులను అనుసరించడం ద్వారా పరీక్షల్లో విజయాన్ని సాధించడమే కాకుండా, సరైన కెరీర్ దిశను ఎంచుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ కార్యక్రమం అడ్వాన్స్డ్ సైకలాజికల్ సర్వీసెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మరియు సంస్థ దేశవ్యాప్తంగా విద్యార్థులకు కెరీర్ కౌన్సిలింగ్, మోటివేషన్ మరియు ఫ్యూచర్ ప్లానింగ్ రంగాలలో ప్రముఖ వేదికగా గుర్తింపు పొందిన, సంస్థ అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# ఘనంగా నారాయణా ప్రీమియర్ లీగ్ - జోనల్ స్పోర్ట్స్ మీట్

(తెలంగాణ పత్రిక నవంబర్ 8 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)




ఖమ్మం : నారాయణా విద్యాసంస్థల ఆధ్వర్యంలో “నారాయణా ప్రీమియర్ లీగ్ – జోనల్ స్పోర్ట్స్ మీట్” ఎంతో ఉత్సాహభరితంగా మరియు క్రీడాస్ఫూర్తితో నిర్వహించబడింది . ఈ క్రీడా వేడుకకు వేదికగా ఎస్ఆర్ అండ్ బిజీ ఎన్ఆర్ (SR&BGNR) గ్రౌండ్స్ లో జరిగాయి . ఈ క్రీడా పోటీలలో పాల్వంచ, సత్తుపల్లి , ఖమ్మం ఓఎన్ సి ఎస్ మరియు ఖమ్మం ఇఎన్ సిఎస్ బ్రాంచుల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు . ఈ కార్యక్రమానికి ఏజీఎం ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు . ఆయన మాట్లాడుతూ – “నారాయణ విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా ముందుండాలి . క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ , ఆత్మవిశ్వాసం , జట్టు భావన , నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి” అని అన్నారు . అలాగే హైస్కూల్ కోఆర్డినేటర్ ప్రవీణ్ మరియు ప్రిన్సిపాళ్లు రేఖ , రామమూర్తి , నరసింహారావు , అమల విద్యార్థులను ప్రోత్సహిస్తూ క్రీడా ప్రాముఖ్యతను వివరించారు . వారు ప్రతి పాల్గొనే విద్యార్థిని ఆత్మవిశ్వాసంతో ముందుకు నడిపారు . ఈ జోనల్ స్పోర్ట్స్ మీట్ విజయవంతం కావడంలో పిఇటి లు చందు , వీరు , గోపి , రాజు , వినయ్ కీలకపాత్ర పోషించారు . జోన్ల మధ్య ఉత్సాహపూర్వక పోటీలు జరిగి , విద్యార్థుల క్రీడాస్ఫూర్తి అందరినీ ఆకట్టుకుంది . విజేతలకు పతకాలు , ప్రశంసాపత్రాలు , ప్రత్యేక బహుమతులు అందజేయబడ్డాయి . ఈ క్రీడా వేడుక విద్యార్థుల్లో క్రీడాప్రేమను పెంపొందించి, “ఆరోగ్యమే మహాభాగ్యం – క్రీడలే జీవితానికి శక్తి” అనే సందేశాన్ని అందించింది .

# కవ్వంపల్లి ఆధ్వర్యంలో ఘనంగా సీఎం రేవంత్ జన్మదిన వేడుకలు

కరీంనగర్ తెలంగాణ పత్రిక నవంబర్ 8

జూబ్లీహిల్స్ నియోజవర్గం పరిధిలోని షేక్ పేటలో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి డైనమిక్ లీడర్ అని, లక్ష్యాన్ని సాధించే వరకూ ఆయన అవిశ్రాంత పోరు సాగిస్తారన్నారు. రేవంత్ రెడ్డి సాధారణ జడ్పీటీసీ స్థాయి నుంచి ముఖ్యమంత్రి వరకు ఎదిగిన తీరు అమోఘమని ఆయన కొనియాడారు. రేవంత్ లోని నాయకత్వ లక్షణాలను యువత పుణికి పుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్




పార్టీలో చేరికతో రగిలిన అసంతృప్తిని రేవంతర్ రెడ్డి చల్లార్చడమే కాకుండా పార్టీ నాయకులందరిని ఏకం చేసి ప్రతిపక్షాల చేత ఔరా అనిపించుకున్నారన్నారు. అంతేకాకుండా ఎవరూ ఊహించని విధంగా బీఆర్ఎస్ ను మట్టికరిపించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి పార్టీ జాతీయ నేతలతోనే కాకుండా దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నారని ఆయన గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి కార్యశూరుడే కాకుండా మంచి పాలన దక్షుడని కూడా నిరూపించుకున్నారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా తన పదవీకాలంలో రేవంత్ రెడ్డి మంచి పాలన అందించాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని భగవంతుడిని కోరుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు ఉట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య, పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎల్లందుల ప్రసాద్, ఆకుల సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ రైస్‌లో ప్లాట్ ఓనర్ల ధర్నా

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 7 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీలోని అర్బన్ రైస్ గేటెడ్ కమ్యూనిటీలో ప్లాట్ ఓనర్లు శనివారం ధర్నా చేపట్టారు. ఇటీవల ఈ కమ్యూనిటీలోని స్విమ్మింగ్‌పూల్‌లో ఇద్దరు చిన్నారులు మృతి చెందడం యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని వారు ఆరోపించారు.దనవంబర్ 2న జరిగిన ఘటన అనంతరం యాజమాన్యం స్పందించకపోవడంపై నివాసితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం 972 ప్లాట్లు ఉన్న ఈ ప్రాజెక్టులో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, 3.5 ఎకరాల పార్క్ స్థలం ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పటి వరకు అమలు చేయలేదని వారు వాపోయారు. ఆట స్థలాలు లేకపోవడంతో పిల్లలు స్విమ్మింగ్‌పూల్ వైపు వెళ్లాల్సి వస్తోందని,



అయితే అక్కడ రేలింగ్, లైఫ్‌గార్డు, సెక్యూరిటీ, ట్రైనర్ వంటి కనీస భద్రతా ఏర్పాట్లు లేకపోవడం వల్లే చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ప్లాట్లు విక్రయించే సమయంలో మాయమాటలు చెప్పి అమెనిటీస్ పేరుతో రూ.5 కోట్లు వసూలు చేశారని, కానీ ఇప్పటికీ ఎలాంటి సదుపాయాలు అందలేదని ప్లాట్ ఓనర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్కనే మరో 2,500 ప్లాట్లతో భారీ నిర్మాణాలు జరుగుతున్నాయని, వాటి నుంచి పెద్ద పెద్ద రాళ్లు కింద పడుతూ భయాందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. "స్వంత ఇల్లు కొన్నామనే ఆనందం మాయమైపోయింది... అద్దె ఇంట్లోకంటే దారుణంగా జీవిస్తున్నాం" అని వాపోయిన వారు, తమ పిల్లల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవలే ఏర్పడిన అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, యాజమాన్యమే మెయింటెనెన్స్, సెక్యూరిటీ వంటి అంశాలను పర్యవేక్షిస్తున్నా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది అన్నారు. తక్షణమే సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఘనంగా ఆద్వాని జన్మదిన వేడుకలు

హుజురాబాద్ నవంబర్ 08 (తెలంగాణ పత్రిక)

బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వాని జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద బిజెపి పట్టణ శాక ఆధ్వర్యంలో కేక్ కోసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు,మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ మాట్లాడుతూ లాల్ కృష్ణ అద్వాని భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ రూపకర్తల్లో ఒకరిని,బిజెపి ఆవిర్భవించిన తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బిజెపి 2 పార్లమెంటు స్థానాలు గెలవడం జరిగిందని, ఆనాడు దేశంలోని అనేక రాజకీయ పార్టీలు బిజెపికి ఈ దేశంలో స్థానం లేదని వ్యంగ్యంగా మాట్లాడినప్పటికీ మొక్కవోని ఆత్మవిశ్వాసంతో బిజెపి పార్టీ బలోపేతం కోసం అటల్ బిహారీ వాజ్ పాయ్ తో కలిసి అద్వాని అనేక కార్యక్రమాలు చేశారని బీజేపీ నాయకులు గుర్తు చేశారు. ముఖ్యంగా రామ మందిరం నిర్మాణం కోసం దేశవ్యాప్తంగా లాల్ కృష్ణ అద్వాని చేపట్టిన రథయాత్ర భారతీయ జనతా పార్టీ దేశంలో ఎదుగుదలకు ఎంతో దోహదపడిందని, దేశ రాజకీయాల్లో ఒక చెరగని ముద్ర వేసుకుందని వారు



కొనియాడారు. అటల్ బిహారీ వాజ్ పాయ్ నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వంలో ఉప ప్రధానిగా, హోంశాఖ మంత్రిగా అద్వాని కీలక బాధ్యతల్లో పనిచేసి దేశానికి ఎనలేని కీర్తి తెచ్చే విధంగా పనిచేశారని, వాజ్ పాయ్, అద్వాని ముందు చూపుతో ప్రోక్రాన్ లో విజయవంతంగా అను పరీక్షలు నిర్వహించి భారతదేశ శక్తి, సామర్థ్యాలను ప్రపంచానికి తెలియజేశారని కొనియాడారు. 1983 బీజేపీ పార్టీ అనే మొక్కను వాజ్ పాయ్, అద్వాని నాయకత్వంలో నాటితే అది వృక్షమై దేశానికి మంచి ఫలాలు అందిస్తుందని సంపత్ రావు కితాబిచ్చారు. వాజ్ పాయ్, అద్వాని ఆశయాలకు అనుగుణంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం వికసిత భారత లక్ష్యంగా పనిచేస్తుందని, రాబోయే రోజుల్లో భారతదేశం ప్రపంచానికి విశ్వగురు కాబోతుందని బీజేపీ నాయకులు జోష్యం చెప్పారు. రాబోయే రోజుల్లో ఆద్వాని ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్,బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్,బీజేపీ నాయకులు పల్లపు రవి, కొమ్ము అశోక్, కైలాసకోటి గణేష్, బచ్చు శివకుమార్, ఇటుకాల స్వరూప తూడి రవిచందర్ రెడ్డి, రావుల శ్రీనివాస్, గండికోట సమ్మయ్య, మోడం రాజు, ఠాగూర్ రాకేష్ గర్రెపల్లి నిరుపా రాణి, బూరుగుపల్లి రామ్, శనిరపు రవి, కొండ్లె నాగేష్, పొనగంటి రవికుమార్, యాంసాని సమ్మయ్య, వీణవంక శివ దేవులపల్లి నవీన్, అప్పల రవీందర్, ముకుంద సుధాకర్, గట్టు రాకేష్ మైస భాగ్య, ఆకుల పోచయ్య,ఎర్ర వెంకటేష్, మిల్కూరి రాజు, ఆకుల తిరుపతి, బొంతల అమరేందర్ సిరియాల విజయ్, సుర రమేష్,మహ్మద్ లల్లు, చిలువేరు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర దొంగల ముఠా పట్టివే

-కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, నవంబర్ 8, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో పలు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ రాజేష్ చంద్ర వివరాలు వెల్లడించారు. గతనెల 31న చిన్నమల్లారెడ్డి గ్రామ శివారులో పాత జాతీయ రహదారి పక్కన ఉన్న ఆటో ఎలక్ట్రికల్ రేకుల షెడ్డులోకి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి షెడ్డులో ఉన్న కారు, ఇతర వస్తువులు చోరీ చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. అలాగే ఇటీవల కామారెడ్డి పట్టణ పరిధిలో జరిగిన చోరీలపై నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ద్వారా వివరాలు సేకరించారు. అయితే శనివారం నర్సన్నపల్లి కమాన్ వద్ద మరోసారి చోరీకి ప్లాన్ చేసి అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. వీరిని విచారించగా దేవునిపల్లి, కామారెడ్డి, సదాశివనగర్ , భిక్కనూరు పరిధిలో చేసిన 15 చోరీలకు పాల్పడినట్లు వారు ఒప్పుకున్నారు. అలాగే నిజామాబాద్, నిర్మల్ జిల్లాల్లో చోరీలకు పాల్పడినట్టు తేలింది. నిర్మల్, మహబూబాబాద్కు చెందిన 8 మంది ముఠాగా ఏర్పడి ఈ చోరీలకు పాల్పడుతున్నారని ఎస్పీ వివరించారు. వివిధ జిల్లాల్లో సుమారుగా కిలోన్నర బంగారం, ఇతర ఆభరణాలు చోరీ చేసినట్టు ఆయన తెలిపారు. నిర్మల్ జిల్లా బాంని గ్రామానికి చెందిన షేక్ ట్రాఫిక్, షేక్ ఖాదర్, షేక్ ఖయ్యూమ్, షేక్ అజ్జు, మహబూబాబాద్ పట్టణానికి చెందిన బండారి అశోక్‌ను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలిస్తున్నట్టు తెలిపారు.




# ప్రేమగా మొదలైన సంబంధం...హత్యతో ముగిసింది!

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 8:



కుటుంబ కలహాలు, అక్రమ సంబంధం... చివరికి ఒక మహిళ ప్రాణం బలిగొంది. ఈ దారుణ ఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. దుండిగల్ సీఐ పి. సతీష్ తెలిపిన వివరాల ప్రకారం – మెదక్ జిల్లా తిమ్మాపూర్‌కు చెందిన స్వాతి (30), 2015లో రమేష్ అనే వ్యక్తితో వివాహం జరిగింది. అయితే గత కొంతకాలంగా భర్తతో విబేధాల కారణంగా వేరుగా నివసిస్తోందని తెలిపారు. ఇదే సమయంలో స్వాతి ఓ వ్యక్తితో సన్నిహితంగా ఉంటోందని, ఆ వ్యక్తితో కూడా ఇటీవల గొడవలు జరుగుతున్నట్లు దర్యాప్తులో తేలింది. ఈ క్రమంలోనే ఆ వ్యక్తి లేదా అతని పరిచయస్తులే హత్యకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించగా, సమీప సీసీ కెమెరాల్లో ఇద్దరు వ్యక్తులు వచ్చి వెళ్ళిన దృశ్యాలు నమోదైనట్లు గుర్తించారు. ఇదిలా ఉండగా, రాజేష్ అనే వ్యక్తి స్వయంగా పోలీస్ స్టేషన్లో హాజరై "ఆమెను నేనే హత్య చేశాను" అంటూ లొంగిపోయాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, మరో వ్యక్తి కోసం గాలింపు కొనసాగిస్తున్నట్లు సీఐ తెలిపారు.

# మామూళ్లవసూళ్లకు పాల్పడిన కానిస్టేబుల్ సస్పెన్షన్

-కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



కామారెడ్డి , నవంబర్8, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

బాధితుల నుంచి అదనపు వసూళ్లకు పాల్పడుతున్న కానిస్టేబుల్పై సస్పెన్షన్ పై కామారెడ్డి జిల్లాలో వేటు పడింది. ఈ మేరకు కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బాన్సువాడ పరిధిలో పేకాట కేసులో 9 మందిని అరెస్ట్ చేసి ఈనెల 6న కోర్టులో హాజరుపరిచారు. కోర్టు వారికి జరిమానా విధించగా కోర్టులో పనిచేస్తున్న కానిస్టేబుల్ బుక్యా శ్రీను జరిమానా కాకుండా అదనంగా వసూలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో శాఖాపరంగా అంతర్గతంగా విచారణ చేపట్టారు. విచారణలో అదనపు డబ్బులు వసూలు చేసినట్టు తేలడంతో కానిస్టేబుల్ శ్రీనును సస్పెండ్ చేస్తూ ఎస్పీ రాజేష్ చంద్ర ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ సిబ్బంది అనైతిక చర్యలకు పాల్పడితే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# బిర్లా ఓపెన్ మైండ్స్ లో "షోకేస్ డే"



కరీంనగర్ తెలంగాణ పత్రిక నవంబర్ 8:



కరీంనగర్ లో ని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు జార?ండ్ రాష్ట్రంపై ఒక అద్భుతమైన "షోకేస్ డే"ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు జార?ండ్ రాష్ట్రపు సంస్కృతి, గిరిజన జీవనం, ప్రసిద్ధ వ్యక్తులు, ఆహార పదార్థాలు, మిఠాయిలు, దేవాలయాలు, కోటలు, జలపాతాలు, అరణ్యాలు, అరణ్య సంపద వంటి అంశాలను సృజనాత్మకంగా ప్రదర్శించారు. విద్యార్థులు తల్లిదండ్రులతో చురుకైన సంభాషణ జరిపి, తమ పరిజ్ఞానం మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఇది విద్యార్థులకు తల్లిదండ్రులకు ఒక పాఠ్యానుభవాత్మక నేర్చుకోవు వేదిక గా నిలిచింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, ప్రిన్సిపల్ బబితా విశ్వనాథ పాల్గొని విద్యార్థులతో తల్లిదండ్రులతో ఆత్మీయంగా సంభాషించి, విద్యార్థుల కృషిని ప్రశంసించారు. వారు ఇటువంటి ప్రాజెక్టులు విద్యార్థుల కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధికి, సృజనాత్మక ఆలోచనల పెంపుకు దోహదపడతాయని పేర్కొని, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను ప్రోత్సహించాలని సూచించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్


## దోమకొండలోఉల్లాస్ పై శిక్షణా కార్యక్రమం



కామారెడ్డి, నవంబర్ 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండలంలో, మండల సమాఖ్య కార్యాలయంలోలో అధ్యక్షురాలు భూలక్ష్మి అధ్యక్షతన ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓవిజయ్ కుమార్ సార్ మాట్లాడుతూ ప్రతి మహిళ సభ్యురాలు రాయడం, చదవడం నేర్చుకోవాలి. వాలంటరీ టీచర్స్, నిరక్షరాస్యులకు చదువు చెప్పడం వలన విద్యా దానం మహా దానం అర్థానికి సార్ధకత ఉంటుంది. దోమకొండ మండలం అక్షరాస్యత లో 100% ముందు ఉండాలని సూచించడం జరిగింది. లు సంగీత - దుర్గా శిక్షణా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలోసెక్రటరీ, సిబ్బంది, సీఆర్పీ లు, గ్రామ సంఘం పదాదికారులు బి ఓలు పాల్గొన్నారు.

## 50వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ అప్సర్ పాషా సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 8



సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా 50వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ అప్సర్ పాషా ప్రజలతో కలిసి ప్రత్యేకగా నమాజ్ చేశారు. రేవంత్ రెడ్డి కుటుంబం మరియు ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.

## రోడ్డు నిర్మాణానికి 50 లక్షలు

## టి సి సి పి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మంజూరు

సంగారెడ్డి నవంబర్ 08 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి..



సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని రాజంపేట నుంచి ఆశలుగడ్డ వరకు సిసి రోడ్డు నిర్మాణానికి 50 లక్షల రూపాయలు మంజూరైనట్లు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల విజ్ఞప్తి మేరకు హెచ్ఎండిఏ నిధుల నుంచి ఈ నిధులు కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణ పనుల త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రతినిత్యం తిరిగే ఈ రోడ్డు వెంబడి గుంతలు మట్టి ఉండడం వలన ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది కాబట్టి ఆ రోడ్డు యొక్క సిసి పనులు తొందరగా చేయాలని ప్రారంభించాలని ఆయన తెలుపడం జరిగినది.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.

కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 8.



కోటగిరి మండల కేంద్రంలోని కిసాన్ కేత్ మండల అధ్యక్షుడు బోధన్ ఆనంద్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల సందర్భంగా బోధన్ ఆనంద్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజల అభివృద్ధి ధ్యేయంగా రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు.ఆయన ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషలతో జీవిస్తూ రాష్ట్ర ప్రజలకు వినలేని సేవలను అందిస్తున్నారు అన్నారు మండలంలోని వివిధ గ్రామాల తరపున మండలం తరపున ప్రత్యేక కృతజ్ఞత తెలుపుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఒకరిని ఒకరి కేక్ తినిపించుకుంటూ స్వీట్స్ లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కోటగిరి సహకార సంఘం చైర్మన్ కూచి సిద్దు కోటగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అఫ్జల్ హుస్సేన్ కప్ప గణేష్ అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ దళితుల ఆత్మ గౌరవ ప్రదర్శన సభను విజయవంతం చేయాలి.

-ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పోచిరాం.

కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 8.



కోటగిరి మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పోచీరమ్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి పై దాడి చేసిన నిందితులపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. ఈ ఘటన పట్ల చట్టపరమైన వ్యవస్థలు చూపుతున్న నిర్లక్ష్యం వ్యవస్థను నిరసిస్తూ చలో ఢిల్లీ అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలంలోని దళితులందరూ ఆత్మ గౌరవ ప్రదర్శనను సభను విజయవంతం చేయాలని ఎంఆర్పిఎస్ నాయకులకు కార్యకర్తలు ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అస్కుల శ్రీకాంత్ ఉపాధ్యక్షులు కన్నం శ్రీనివాస్ డప్పులాలయ్య కర్రేవార్ శ్రీకాంత్ రాంపూర్ సాయిలు ఎంఆర్పిఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,08 (తెలంగాణ పత్రిక):

ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండల కేంద్రాల్లో కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు శనివారం కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేస్తున్న మంచి పనులకు ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలుపరచినందుకు ప్రజలు చాలా సంతోషంగా



ఉన్నారని ప్రజల ఆశీర్వాదంతో మరిన్ని కార్యక్రమాలు విజయవంతం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి రాష్ట్ర మత్స్య శాఖ కార్యదర్శి తలారి మల్లేష్,సింగల్ విండో మాజీ చైర్మన్ శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నంబూద్రి గుప్తా, జగ్గ శంకరయ్య గౌడ్, సొసైటీ డైరెక్టర్ కృష్ణ గౌడ్, వెల్దుర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మల్లేష్ చారి, దండు రాములు మాసాయిపేట్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ నాగిరెడ్డి మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములు గౌడ్ తాజా మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి పిఏసిఎస్ డైరెక్టర్ నర్సింలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించకుంటే సమ్మె చేస్తాం

-సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్

కామారెడ్డి ,నవంబర్ 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మధ్యాహ్న భోజన కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా మహాసభ ఈరోజు పట్టణంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగింది నీ మహాసభకు ముఖ్యఅతిథిగా సిఐటియు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ లో ఉన్న రెండు కోట్ల 28 లక్షల బిల్లులు వెంటనే చెల్లించాలని గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల 5వ తేదీ లోపు వంట బిల్లులు వేతనాలు చెల్లించాలని కార్మికులందరికీ ఇన్సూరెన్స్ పిఎఫ్ ఈఎస్ఐ యూనిఫారం గుర్తింపు కార్డులో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఆరు నెలలుగా పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంటే వాటిని చెల్లించకుండా ఎమ్మెల్యే గారు హెడ్మాస్టర్లు టీచర్లు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టమని ఒత్తిడి చేయడం



సరికాదన్నారు ఇప్పటికే అప్పుల పాలైనటువంటి కార్మికులకు మెనూ అమలు చేయడం సాధ్యం కాదని తెలియజేశారు. మధ్యాహ్న భోజన వంట కార్మికుల్లో మెజార్టీ కార్మికులు ఎస్సీ ఎస్టీ బీసీలకు సంబంధించిన పేద కిందిస్థాయి తరగతి ప్రజలు వాళ్ళు ఈరోజు ఈ అప్పుల బాధలు భరించలేక ఇంట్లో ఉన్న సామాన్లు తాళిబొట్లు తాకట్టు పెట్టి బతుకుతెరువు కోసం ఈరోజు వంట కార్మికులుగా కొనసాగుతున్నారు కాబట్టి అధికారులైనా ఎమ్మెల్యే గారైన మానవత దృక్పథంతోని వాళ్ళ బిల్లులు ఇచ్చేందుకు కృషి చేయాలని అప్పటివరకు ఒత్తిడి చేసి వాళ్లను మానసిక వేదన గురిచేసి ఇబ్బందులకు నెట్టకూడదని కోరారు ఈ కార్యక్రమంలో



ముదాం అరుణ్ రాజనర్సు మోహన్ దశరథ్ కృష్ణ మరియు వంట కార్మికులు పాల్గొన్నారు మధ్యాహ్న భోజన కార్మిక సంఘం సిఐటియు అనుబంధంజిల్లా నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా సరస్వతి కార్యదర్శిగా వెంకటేష్ కోశాధికారిగా వాణి ఉపాధ్యక్షులుగా దుర్గయ్య రాజమణి ప్రమీల సహాయ కార్యదర్శులుగా పరశురాములు సత్తయ్య లావణ్య రజిత ప్రచార కార్యదర్శిగా ఆంజనేయులు మొత్తం 23 మందితో నూతన జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగిందని ఆయన వివరించారు.

## పటాన్ చెరు-దౌల్తాబాద్ రహదారి మరమ్మతులు చేపట్టాలి

-గుంతల రోడ్లపై ప్రయాణం నరకప్రాయం

-ఇంద్రేశం దర్గా వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 8 తెలంగాణ పత్రిక

పటాన్ చెరు నుండి ఇంద్రేశం మీదుగా దౌల్తాబాద్‌కు వెళ్లే ఆర్అండ్‌బీ రహదారి దారుణ స్థితిలో ఉందని, వెంటనే విస్తరణ పనులు ప్రారంభించి గుంతల రోడ్లకు మరమ్మతులు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. శనివారం ఇంద్రేశం దర్గా వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష నిర్వహించారు. పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి బి. నాగేశ్వరరావు, సభ్యులు పాండురంగారెడ్డి, వాజిద్ అలీ తదితరులు పాల్గొన్నారు. దీక్షను పార్టీ సీనియర్ నాయకులు పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇంద్రేశం మున్సిపల్ ప్రాంతం వేగంగా అభివృద్ధి



చెందుతున్నప్పటికీ మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భారీ వర్షాల కారణంగా రహదారిపై ఏర్పడ్డ గుంతల వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన ప్రమాదాల్లో పలువురు గాయపడ్డారని, కానీ అధికారులు స్పందించలేదని విమర్శించారు. రహదారి మరమ్మత్తుల కోసం రూ.80 లక్షలు మంజూరు అయినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడం విచారకరమని తెలిపారు. ఇంద్రేశం ప్రాంతం కాలనీలు, అపార్ట్మెంట్లు, విల్లాలతో వేగంగా అభివృద్ధి చెందుతుండగా, అధికారులు చేతులు ఎత్తేసారని మండిపడ్డారు. భారీ లోడ్లు మోయే వాహనాలు రహదారిని ధ్వంసం చేస్తున్నా అధికారులు కళ్లుమూసుకుని చూస్తున్నారని ఆరోపించారు. ఈ రహదారిపై ప్రయాణం ప్రజలకు నరకప్రాయంగా మారిందని వాపోయారు. సమస్య పరిష్కారానికి ఇప్పటి వరకు చేసిన వినతిపత్రాలు, పాదయాత్రలు, ఆందోళనలకు ఫలితం లేకపోవడంతో నిరాహార దీక్ష చేపట్టామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే రహదారి మరమ్మత్తులు, విస్తరణ పనులు ప్రారంభించి, డివైడర్ ఏర్పాటు చేసి సెంటర్ లైటింగ్ వ్యవస్థను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అర్జున్, వీరస్వామి, సదాశివరెడ్డి, సురేష్, మూర్తి, సతీష్, మురళి, శ్రీనివాస్, రాములు మరియు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

-నియోజకవర్గం లో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ నాయకులు

అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 8, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నియోజకవర్గ అంతట కేక్ కటింగ్ తో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ దగ్గర కేక్ కట్ చేసి రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ దమ్మపేట వైయస్సార్ విగ్రహం దగ్గర, మొలకలపల్లి మరియు అనపరెడ్డిపల్లి నాయకులు ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ రేవంత్ రెడ్డి ఎన్నోసవాళ్ళను దాటి జనం హృదయాన్ని మీటి.... ఒక్కడిగా మొదలుపెట్టి... మహా జ్వాల ఉద్యమాన్ని



మొదలుపెట్టి... బిఆర్ఎస్ గడీలు కంచుకోటలను బద్దలు కొట్టి... ఎన్నికల హామీలకు పవిత్ర బంధం స్థాయిని ఇచ్చి ఫ్రీ బస్సు మొదలుపెట్టి పేదవాడు తినే కంచంలో సన్నమెతుకై ఆకలి తీర్చి ఇలా ఎన్నెన్నో సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందిన"తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి"బడుగు బలహీన వారధి నవరత్న సంక్షేమ రాజ్యసారధి మన అందరి ప్రియతమ నాయకులు తంగేడు నేల మీద బంగారు బతుకులకు బాట వేసిన మహారధి ....పరిచయం అక్కరలేని పేరు కార్యకర్తల హృదయాలే అయిన ఊరు రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మరియు మండల నాయకత్వం ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసిన మండల నాయకులు ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి గారి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలులి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చిన్నంశెట్టి చిట్టిబాబు, కక్కిరాల రమేష్, చిన్నంశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, వనమా శ్రీను, చల్లా పుల్లయ్య, కంచర్ల రాఘవ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

లక్షెట్టిపేట,నవంబర్ 8, తెలంగాణ పత్రిక :

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం స్థానిక విశ్రాంత భవన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి,సీఎం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజానాయకుడు, ప్రజాసేవకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడారు. తెలంగాణ అభివృద్ధి దిశగా తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు మేలు కలిగిస్తున్నాయని తెలిపారు.రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో



తెలంగాణ మరింత ముందుకు సాగుతుందని నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టియే మెంబెర్ అంకతి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్,మండల అధ్యక్షులు పింగళి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమేల రాజు,పట్టణ యూత్ అధ్యక్షులు రాందేని చిన్న వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నలిమేల సత్తన్న, మాజీ కౌన్సిలర్ రాందేని వెంకటేష్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గణవేణి పొచకుమార్,అరిగేల చందు, మోత్కూరి వెంకటస్వామి గౌడ్, దేవేందర్ రెడ్డి,గుత్తికొండ శ్రీధర్, అమీర్, బుద్దెదేవా,గోపతి రమేష్, రాజు, మల్యాల శివ,ఉతుర్రి రవీందర్, పెట్టాం శ్రీనివాస్, రంజిత్ సింగ్,స్థానిక కాంగ్రెస్ నేతలు, మహిళా నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న మామిడి కలప

-అనుమతి లేకుండా భారీ వాహనాల్లో కలప తరలింపు

-ఫారెస్ట్ సిబ్బంది ప్రత్యేక నిఘా

అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 8, తెలంగాణ పత్రిక.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల లో ఫారెస్ట్ అధికారులు ప్రత్యేక నిఘా విధించి, ఎలాంటి అనుమతులు లేకుండా నాచారం పరిధిలో సీతారాంపురం సమీపంలో, భారీ వాహనాలలో(లారీల్లో) అక్రమంగా తరలిస్తున్న మామిడి కలప లోడుతో వెళ్తున్న లారీని, దమ్మపేట ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావు తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు, దమ్మపేట అటవి శాఖ కార్యాలయానికి తరలించి కేసు నమోదు చేశారు, దమ్మపేట రేంజ్ పరిధిలో ప్రతిరోజు అక్రమాలు జరుగుతున్న తీరుపై ఉపేక్షించే పరిణామంలో దాడులు నిర్వహించారు ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజర్ మీడియాతో మాట్లాడుతూ... దమ్మపేట రేంజ్ పరిధిలో అక్రమాలకు పాల్పడితే ఎలాంటి వారికైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, పతి కార్యచరణకు ప్రభుత్వ నిర్ణీత పూర్వితంగా నియమ నిబంధనలు ప్రకారం అనుమతులు తీసుకొని కార్యచరణలు చేయాలని తెలిపారు, అటవీ ప్రాంతంలో అక్రమాలకు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు,

# నోబెల్ శాస్త్రవేత్త జేమ్స్ డి వాట్సన్ కన్నుమూత

-వృద్ధాప్య సమస్యలతో మరణించినట్లు ప్రకటన

నవంబర్ 8, తెలంగాణ పత్రిక.

జీవం ఉనికికి కారణమైన జన్యు పదార్థం డీఎన్ఏ నిర్మాణాన్ని కనుగొన్న అమెరికన్ శాస్త్రవేత్త జేమ్స్ డీ వాట్సన్ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. వృద్ధాప్య సంబంధిత సమస్యలతో 97 వయసులో కన్నుమూశారు. న్యూయార్క్‌లోని కోల్డ్ స్ప్రింగ్ హార్బర్ లేబొరేటరీ ఈ విషయాన్ని ధ్రువీకరించింది మెలికలు తిరిగిన నిచ్చెన ఆకారంలో ఉన్న డీఎన్ఏ నిర్మాణాన్ని డబుల్ హెలికల్ స్ట్రక్చర్ అని పిలుస్తారు. ఈ అమరికను కనుగొన్నందుకు బ్రిటన్ శాస్త్రవేత్త ఫ్రాన్సిస్ క్రిక్, మారిస్ విల్కిన్స్‌లతో కలిసి జేమ్స్ డీ వాట్సాన్ 1962లో వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందారు. డీఎన్ఏకు సంబంధించి రొసాలిండ్ ఫ్రాంక్లిన్, మారిస్ విల్కిన్స్ రూపొందించిన ఎక్స్ రే చిత్రాల ఆధారంగా వాట్సాన్, క్రిక్‌లు 1953లో డబుల్ హెలికల్ స్ట్రక్చర్‌ను వివరించారు. అయితే, 1958లోనే రోసాలిండ్ ఫ్రాంక్లిన్ కన్నుమూయడంతో ఆమెకు నోబెల్ బహుమతి దక్కలేదు. జేమ్స్ డీ వాట్సన్ 1928లో చికాగోలో జన్మించారు. యూనివర్సిటీ ఆఫ్ చికాగోలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఆయన ఆ తరువాత ఇండియానా యూనివర్సిటీలో జన్యుశాస్త్రంలో పీహెచ్‌డీ చేశారు. 1951లో కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన కావెండిష్ లేబొరేటరీలో చేరారు. అక్కడే ఆయనకు క్రిక్ పరిచయమయ్యారు. ఆ తరువాత ఇద్దరూ కలిసి డీఎన్ఏ అమరిక గురించి తెలుసుకునేందుకు విస్తృత పరిశోధనలు చేశారు. చివరకు జీవం గురించి కీలక రహస్యాన్ని ఛేదించారు. మానవ జన్యుక్రమాన్ని తెలుసుకునేందుకు ప్రారంభించిన హ్యూమన్ జీనోమ్ ప్రాజెక్టుకు జేమ్స్ 1990లో నేతృత్వం వహించారు. అయితే ప్రభుత్వ విధానాలతో విభేదించి కొంత కాలానికే తప్పుకున్నారు. జేమ్స్ తీరు కొన్ని సార్లు వివాదాలకూ దారి తీసింది. 2007లో ఓ పత్రికా ఇంటర్వ్యూలో ఆయన కామెంట్స్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఆఫ్రికా జాతీయులతో పోలిస్తే శ్వేతజాతీయుల మేధోసామర్థ్యం ఎక్కువని కామెంట్ చేయడంపై కలకలం రేగింది. ఇక వాట్సన్, క్రిక్‌ల ఆవిష్కరణ జీవశాస్త్రంలో అనేక మార్పులను తెచ్చింది. జెనెటిక్ ఇంజినీరింగ్, జీన్ థెరపీ, బయోటెక్నాలజీ వంటి ఆధునిక శాస్త్రాలకు పురుడు పోసింది. డీఎన్ఏ ఆవిష్కరణకు సంబంధించి తన అనుభవాలను వివరిస్తూ వాట్సన్ 1968లో ది డబుల్ హెలిక్స్ అనే పుస్తకాన్ని కూడా రాశారు.

# రియాజ్ ఎన్‌కౌంటర్ ఫేక్

రియాజ్‌ది ఎన్‌కౌంటర్ కాదు లాకప్‌డెత్

పోలీసులే రియాజ్ కొట్టి చంపేశారు

ఎన్‌కౌంటర్‌గా కట్టుకథలు అల్లుతున్నారు

ఘటనపై సమగ్ర విచారణ జరిపించండి

పోలీసులపై రియాజ్ ఫ్యామిలీ ఆరోపణలు

నవంబర్ 8, తెలంగాణ పత్రిక.

తెలంగాణలో సంచలనం సృష్టించిన రియాజ్ ఎన్‌కౌంటర్ కేసు మరో మలుపు తిరిగింది. ఇది కచ్చితంగా ఫేక్ ఎన్‌కౌంటర్ అని రియాజ్ ఫ్యామిలీ ఆరోపిస్తోంది. ఆయన్ని కాల్చేసి తర్వాత ఎన్‌కౌంటర్‌గా కట్టుకథలు అల్లుతున్నారని విమర్శిస్తున్నారు. ప్రమోద్‌ను కూడా హత్య చేసింది రియాజ్ కాదని అనుమానం వ్యక్తం చేశారు. కానిస్టేబుల్ ప్రమోద్ హత్యపై లోతుగా విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. కానిస్టేబుల్ ప్రమోద్‌ను నిజంగా హత్య చేసిన వాడిని అరెస్ట్ చేసి.. ప్రమోద్ కుటుంబానికి న్యాయం చేయాలని అంటున్నారు. రియాజ్ కుటుంబంపై ఇప్పటికి వేధింపులు జరుగుతున్నాయని... ఆ కుటుంబంలోని చిన్న పిల్లలను రోడ్ల మీద వేధిస్తున్నారని... దీనిపై వాళ్ళకు న్యాయం జరగాలి అభ్యర్థిస్తున్నారు. మొత్తం కేసులో ఆసిఫ్ పాత్ర ఉందని రియాజ్ కుటుంబ సభ్యులు అనుమాన పడుతున్నారు. అతనిపై లోతుగా విచారణ చేయాలన్నారు. ఈ బూటకపు ఎన్‌కౌంటర్‌లో భాగమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులకు తాము వ్యతిరేకం కాదని ఈ ఎన్‌కౌంటర్‌ను కొందరు పోలీసులు కుట్రపూరితంగా చేశారని మండిపడుతున్నారు. సీబీఐతో విచారణ జరిపించాలని తెలంగాణ ప్రభుత్వానికి అభ్యర్థించామని వారు వినకపోయే సరికి జాతీయ స్థాయిలో పోరాడుతున్నామని అన్నారు. మీడియాతో మాట్లాడిన సందర్భంగా రియాజ్ తల్లి భావోద్వేగానికి గురయ్యారు. "నా కొడుకు మెడ విరిచేశారు. పొట్టలో నుంచి పేగులు బయటకు వచ్చాయి. దారుణంగా చంపేశారు. నా కొడుకు నిజంగా హంతకుడు అయితే ఆ ఆధారాలు చూపించండి. నాకు మనశ్శాంతిగా ఉంటుంది. ఏ తల్లికైన కొడుకు కొడుకేగా.. నా కొడుకుకు జరిగినట్లు ఎవరికి జరగకూడదు. నా కొడుకు చనిపోయినప్పుడు, అంతిమ యాత్రలో తీసుకెళ్తుంటే పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. నా కొడుకు అంతిమ యాత్రలో పోలీసులు వచ్చి ఎక్కడా ఆగనివ్వకుండా పంపించేశారు. శ్మశాన వాటికలో అంత్యక్రియలు చేస్తుంటే, ఇక్కడ చేయకూడదు అని వెళ్లగొట్టారు. ఎవరి కొడుకుకైనా ఇలాంటి పరిస్థితి రాకూడదు." అని కంటతడి పెట్టుకున్నారు. రియాజ్ ఎన్‌కౌంటర్ ఘటనపై సోషల్ యాక్టివిస్ట్ మాట్లాడుతూ... రియాజ్ ఒక పోలీస్ అధికారిని నిజంగా చంపితే అతను నిజామాబాద్‌లో ఉంటాడా.. వాళ్ళ ఫ్యామిలీని తీసుకొని పారిపోడా? పోలీసులు తన కుటుంబాన్ని హింసిస్తున్నారని రియాజ్ తానే స్వయంగా లొంగిపోయాడు. లొంగిపోయిన తరువాత పోలీసులు అతనిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి, చిత్రహింసలు పెట్టారు. అతను కస్టడీలోనే చనిపోయాడు. రియాజ్ చనిపోయాక అతన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి, 407 ఖైదీల రూంలో పెట్టారు, 4వ ఫ్లోర్‌లో ఉన్న రోగులు అందరిని ఖాళీ చేయించారు. చేతులు కట్టేసి ఉంటాయి.. రియాజ్ మెడ విరిగిపోయింది, శరీరం మీద తీవ్ర గాయాలు ఉన్నాయి. అలాంటి మనిషి పోలీసులను ఎదిరించి గన్ లాక్కుంటాడా?. అలా చెప్పి, పోలీసుల ఉన్నతాధికారుల సమక్షంలో మృతదేహానికి మూడు బుల్లెట్లను కాల్చారు. రియాజ్ కస్టడీలో బతికే ఉంటే ఆసుపత్రికి తీసుకెళ్లినప్పుడు నడుచుకుంటునో, వీల్ చైర్‌లోనో తీసుకెళ్తారు కదా.. ఆ సీసీటీవీ ఫుటేజ్ చూపించడం లేదు. మృతదేహం చూశాక అతని మెడ ఊగిపోతోంది, ముక్కు విరిగిపోయింది, పెదాలు పగిలిపోయాయి. దీనిపై సీబీఐ ఎంక్వేరీ వేసి నిజానిజాలు బయటకు చెప్పాలి. అని అన్నారు.

# గవర్నర్ ఎన్నికల్లో వివేక్ రామస్వామి

-సంపూర్ణ మద్దతు ప్రకటించిన ట్రంప్

నవంబర్ 8, తెలంగాణ పత్రిక.

ఇటీవల మూడు అమెరికా రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో భారత సంతతి వ్యక్తులు గెలుపొందిన నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అప్రమత్తమయ్యారు. ఒహాయో గవర్నర్ ఎన్నికల్లో పోటీ పడుతున్న రిపబ్లికన్ నేత, భారత సంతతికి చెందిన వివేక్ రామస్వామికి తన పూర్తి మద్దతు ప్రకటించారు. ఆయన సమ్‌థింగ్ స్పెషల్ అంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. వివేక్‌కు అండగా ఉండాలని తన మద్దతుదారులకు పిలుపునిచ్చారు. ఒహాయాలో ఇప్పటికే వివేక్ తన సత్తా చాటారని గుర్తు చేశారు. వివేక్‌పై ట్రంప్ మద్దతుదారులు కొందరు జాత్యాహకారం ప్రదర్శిస్తున్న తరుణంలో ఈ పోస్టు ఆసక్తికరంగా మారింది వివేక్‌పై ప్రశంసలు కురిపిస్తూ డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ఈ పోస్టు పెట్టారు. 'నాకు వివేక్ బాగా తెలుసు. అధ్యక్ష ఎన్నికల్లో నాతో పోటీ పడ్డారు. అతడు యువకుడు.. చాలా స్మార్ట్. మన దేశమంటే ఆయనకు నిజంగా ఎంతో ఇష్టం' అని ప్రశంసలు కురిపించారు. ఒహాయో గవర్నర్ పదవికి పోటీ పడుతున్న వివేక్‌కు పూర్తిస్థాయిలో మద్దతు తెలిపారు. 'మా రాష్ట్ర గవర్నర్‌గా వివేక్.. ఆర్థికాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారు. పన్నులు తగ్గించేందుకు, నిబంధనలను సరళతరం చేసేందుకు, మేడ్ ఇన్ యూఎస్ఏ విధానాన్ని ప్రోత్సహించేందుకు శ్రమిస్తారు' అంటూ స్పష్టంగా తన మద్దతు తెలిపారు.ఇంధన రంగంలో అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు, సరిహద్దు భద్రతను మరింత పటిష్టం చేసేందుకు వివేక్ కృషి చేస్తారని హామీ ఇచ్చారు. నేరాల నిర్మూలన, మిలిటరీ సిబ్బంది కోసం సంక్షేమ చర్యలు, లా అండ్ ఆర్డర్, ఎన్నికల వ్యవస్థ సమగ్రతను వివేక్ కాపాడతారని తెలిపారు. అమెరికా రాజ్యాంగంలోని రెండో అమెండ్‌మెంట్‌కు (తుపాకీని కలిగి ఉండే హక్కు) రక్షణగా నిలుస్తారని కూడా ట్రంప్ చెప్పారు. అమెరికన్లను వివేక్ ఎప్పుడూ నిరాశ పరచరని హామీ ఇచ్చారు. ఒహాయోకు అద్భుత గవర్నర్‌గా వివేక్ నిలుస్తారని తాను స్వయంగా హామీ ఇస్తున్నానని అన్నారు.

## ముగిసిన 11 వ జోనల్ మీట్

-ముఖ్య అతిథి గామెదక్ DSP ప్రసన్న కుమార్



మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక , 08 నవంబర్

గత మూడు రోజులుగా మెదక్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు కళాశాలలో జరుగుతున్న రాజన్న సిరిసిల్ల జోనల్ స్థాయి గేమ్స్ ముగింపు కార్యక్రమానికి మెదక్ DSP ప్రసన్న కుమార్ గారు ముఖ్య అతిథి గా హాజరయ్యారు,గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను అందచేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ప్రిన్సిపాల్ లు పద్మావతి,సత్యవతి,అనురాధ,సంధ్యారాణి,వర్గల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్,ఉపాధ్యాయులు,వివిధ స్కూల్ ల వ్యాయమ ఉపాద్యయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో ద్విచక్రవాహానం డీ ఒకరు మృతి

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 08)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక గ్రామ సమీపంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద శనివారం సాయంత్రం ఆటో అలాగే ద్విచక్రవాహానం డీ కొనడంతో ఆటో లోని ఒక వ్యక్తి కుడి కాలు మోకాలు వరకు తెగిపోవడంతో వ్యక్తి చనిపోయాడు అలాగే మరో వ్యక్తికి రెండు కాల్లు విరిగిపోయాయని, అలాగే ఆటో డ్రైవర్ కు ప్రయాణికులకు రక్తగాయలు అయినట్టు స్థానికులు తెలిపారు. మిగతా వివరాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 08)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు అలవాల ధర్మయ్య, ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పుట్టినరోజు వేడుకలు శనివారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, చేస్తున్న మంచి పనులకు ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి రుణపడి ఉంటామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలుపరచినందుకు ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని ప్రజల ఆశీర్వాదంతో మరిన్ని కార్యక్రమాలు విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల కార్యదర్శి అలువాల ధర్మయ్య, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్,వేముల రమేష్, అల్వాల వెంకటేష్, రమేష్, నేరెళ్ల మునీందర్,గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## ప్రాణాలు కాపాడాల్సిన నర్స్

-నర్స్ పాపానికి పదిమంది పేషెంట్లు ఔట్

నవంబర్ 8, తెలంగాణ పత్రిక.

రోగులకు సేవ చేసి వారి ప్రాణాలు కాపాడాల్సిన ఓ నర్స్ దారుణానికి ఒడిగట్టింది. ఏకంగా 10 మంది పేషెంట్లను చంపేసింది. మరో 27 మందిని చంపడానికి ప్రయత్నించింది. చివరకు పాపం పండి జైలు పాలైంది. తాజాగా, నర్సు కేసుపై విచారణ జరిపిన కోర్టు ఆమెను దోషిగా తేల్చింది. జీవిత ఖైదు విధించింది. ఈ సంఘటన జర్మనీలో చోటుచేసుకుంది. ఆ పూర్తి వివరాల్లోకి వెళితే.. జర్మనీలోని ఆచెన్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ స్థానికంగా ఉండే ఆస్పత్రిలో నర్సుగా పని చేసేది. ఆమెకు తరచుగా నైట్ డ్యూటీలు పడుతూ ఉండేవి. ఆస్పత్రిలో పేషెంట్లు ఎక్కువగా ఉండటంతో పని చేయటం ఆమెకు ఇబ్బందిగా అనిపించింది. దీంతో ఓ దారుణమైన నిర్ణయం తీసుకుంది. వృద్ధ పేషెంట్లకు ఇంజెక్షన్లు ఇచ్చి చంపేసింది. 2023 డిసెంబర్ నుంచి మే 2024 మధ్య కాలంలో 10 మంది పేషెంట్లను చంపేసింది. మరో 27 మందిని చంపటానికి ప్రయత్నించి విఫలమైంది. ఆమె నైట్ డ్యూటీలో ఉన్నప్పుడే ఎక్కువ మంది చనిపోతుండటంతో ఆస్పత్రి ఉన్నతాధికారులకు అనుమానం వచ్చి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తులో అసలు విషయం బయటపడింది. ఆమెను అరెస్ట్ చేశారు. అప్పటినుంచి కోర్టు ప్రొసీడింగ్స్ జరుగుతున్నాయి. బుధవారం ఆచెన్ కోర్టు ఈ కేసుపై విచారణ జరిపి తుది తీర్పు వెలువరించింది. ఆమెను దోషిగా తేల్చి, జీవిత ఖైదు విధించింది. దీనిపై కోర్టుకు సంబంధించిన అధికార ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ.. ఆమె 15 సంవత్సరాలకే విడుదల అయ్యే అవకాశం ఉంది. ఈ తీర్పుపై పైకోర్టును ఆశ్రయించవచ్చని తెలిపారు.